WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, డిసెంబర్ 27, 2024 | సంపుటి - 21 | సంచిక 100 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ముగ్గురు పోలీస్ సిబ్బంది అనుమానాస్పద మృతి

- చెరువులో మృతదేహాల గుర్తింపు.. ముమ్మర దర్యాప్తు
- కామారెడ్డి జిల్లాలో కలకలం



**కామారెడ్డి, నినాదం:** పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ముగ్గురు సిబ్బంది అదృశ్యం కాగా ఇద్దరు చెరువులో విగతజీవులుగా కనిపించారు. ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న

02



# మనమంతా కలిసి పనిచేద్దాం

## డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి

## తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములవండి

- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్26(నినాదం):** కలిసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని..

▸▸తరువాయి 2లో


## నో బెన్‌ఫిట్ షోస్

## నో.. టిక్కెట్ రేట్స్ హైక్

### తేల్చేసిన సిఎం రేవంత్

### ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు

అసెంబ్లీలో సిఎం రేవంత్ చేసిన ప్రకటన మేరకు ఇకపై రిలీజయ్యే సినిమాలకు బెన్ఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు కూడా ఉండబోదని స్పష్టం చేశారు. తాను అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నానని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. దీంతో ఇకముందు తెలంగాణ సినిమాల విడుదల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా షోలు వేసి, అధిక డబ్బులు వసూలు చేసే ఆగత్యం ఉండదు. చిన్న థియేటర్లు ఇది లబ్ది చేకూర్చనుంది. సామాన్యుడికి కూడా సినిమా చూసే భాగ్యం కలుగనుంది. సంక్రాంతి సినిమాల నుంచే ఇది ప్రారంభం కానుంది.



### మాజీ ప్రధాని

## మన్మోహన్ కన్నుమూత

**న్యూఢిల్లీ, నినాదం:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. ఆయన మరణాన్ని ఎయిమ్స్ వైద్యులు ధృవీకరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రా ట్వీట్ చేశారు. గురువారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన్ను ఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు చికిత్స చేశారు. అయితే కొద్దిసేపటికే తీవ్ర అస్వస్థతకు గురై దిల్లీ ఎయిమ్స్‌లో చేరిన ఆయన చికిత్స పొందుతూ గురువారం రాత్రి 9గంటల 51 నిమిషాలకు మన్మోహన్ సింగ్ మరణించారని ఎయిమ్స్ మీడియా సెల్ ప్రొఫెసర్ ఇన్‌చార్జ్ డాక్టర్ రిమా దాదా ఒక ప్రకటనలో చెప్పారు.



### గ్రూప్ -1అభ్యర్థులకు

## హైకోర్టు షాక్

**హైదరాబాద్, నినాదం:** గ్రూప్ –1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్–1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్–1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్–1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్–1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు



**హైదరాబాద్, నినాదం:** బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి

02

## సినిమా వాళ్లని బెదిరిస్తున్నరు

### సిఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు




2

**గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో ఓ సర్పంచి ఆత్మహత్య చేసుకుంటే.. అందుకు కారణమైన సీఎం తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు? చట్టం అందరికీ సమానమన్న సీఎం.. వాళ్ల తమ్ముడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు.**

**హైదరాబాద్,డిసెంబర్26( నినాదం):** సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

4



### మహాకుంభమేళాకు

## భారీగా ఏర్పాట్లు

- ముఖ్య అతిథుల కోసం ప్రత్యేకంగా విభాగాలు
- అండర్ టన్నెట్ డ్రోన్లతో ప్రమాదాల నివారణ చర్యలు

### డిఎంకెను గద్దె దించే వరకు

## చెప్పులు ధరించను

### తమిళనాడులో అదుపుతప్పిన శాంతిభద్రతలు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై భీష్మ ప్రతిజ్ఞ



2

**కోయంబత్తూర్:** తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నాయూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై అత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పిపోయాయని, దీనికి అధికార డీఎంకే ప్రభుత్వమే కారణమని భాజపా విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై భీష్మ ప్రతిజ్ఞ చేశారు.


### ఇండియా కూటమిలో

## భగ్గుమన్న విభేదాలు

### ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

2

AAM AADMI PARTY



**న్యూఢిల్లీ, నినాదం:** ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది.




## ప్రమాదంలో మహాత్మాగాంధీ వారసత్వం

- పరోక్షంగా బిజెపి, ఆర్ఎస్‌లపై సోనియా ధ్వజం
- రాజ్యాంగ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారన్న ఖర్గే
- బెళగావిలో సిడబ్ల్యూసి సమావేశాలు ప్రారంభం

2

**మహాత్మాగాంధీ వారసత్వం ముప్పులో ఉందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఈ రోజు అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న వారు, వారికి మద్దతు ఇచ్చే సంస్థల నుంచి మహాత్మా గాంధీ వారసత్వం ముప్పును ఎదుర్కొంటోందని అన్నారు.**



## ముగ్గురు పోలీస్ సిబ్బంది అనుమానాస్పద మృతి

కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత ఎస్సై మృతదేహం లభ్యమైంది. గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిరదని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి.? అసలేం జరిగింది.? అనే దానిపై ఆరా తీస్తున్నారు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్చాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు. అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్చాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

## సినిమా వాళ్ళు బెదరించే ప్రయత్నం

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు. మృతిచెందిన రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం.

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు

తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

## ఇండియాలో కూటమి భగ్గుమన్న విభేదాలు

తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

## డిఎంకెను గద్దె దించే వరకు చెప్పులు ధరించను

డీఎంకే అధికారం కోల్పోయేంత వరకు తాను పాదరక్షలు ధరించబోనని ప్రతినబూనారు. గురువారం కోయంబత్తూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ డీఎంకే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. డీఎంకే ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు నేను పాదరక్షలు ధరించను. చెప్పులు లేకుండానే నడుస్తా. ఎన్నికల్లో విజయం సాధించడానికి ఎప్పటిలాగే డబ్బులు ఎరగా చూపం. రూపాయి కూడా పంచకుండా ఎన్నికలకు వెళ్తాం. ఎన్నికల్లో విజయం సాధించేంత వరకు చెప్పులు ధరించను' అని అన్నామలై అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో చెడు అంతమైపోవాలని కోరుతూ కోయంబత్తూరులోని తన నివాసంలో ఆరు కొరడా దెబ్బలు భరించి... మురుగన్‌కు మొక్కు చెల్లించుకుంటానని అన్నారు. రాష్ట్రంలోని ఆరు మురుగన్ క్షేత్రాలను దర్శించుకునేందుకు 48 గంటలపాటు ఉపవాస దీక్ష చేపడతానన్నారు. మరోవైపు అన్నా యూనివర్సిటీకి చెందిన బాధిత విద్యార్థిని ఫిర్యాదుకు సంబంధించిన 'ఎఫ్ఐఆర్'ను లీక్ చేయడంపై అన్నామలై మండిపడ్డారు. ఆమె వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లేలా పోలీసు అధికారుల తీరు ఉందని విమర్శించారు. లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడు జ్ఞానశేఖరన్‌పై రౌడీషీట్ తెరవలేదని, డీఎంకేతో అతడికున్న సంబంధాలే అందుకు కారణమని ఆరోపించారు. పక్కా ప్రణాళిక ప్రకారం కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

## మణిపూర్‌లో మరోసారి కాల్పుల ఘటనలు

ఇంఫాల్ : మణిపూర్‌లో మరోసారి కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని పలు చోట్ల కాల్పులు జరిగాయి. యోంగాంగ్‌పోక్పి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇంఫాల్ ఈస్ట్ మరియు కాంగ్‌పోక్పీ జిల్లాలోని తమ్నాపోక్పి గ్రామం, ఉయోక్ చింగ్‌లో వరుసగా ఘటనలు జరిగాయి. మంగళవారం రాత్రి నుండి సాయుధ గ్రూపుల మధ్య బాంబుదాడులతో పాటు భారీ ఎదురుకాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. క్రిస్మస్ పండుగ రోజైన బుధవారం కూడా సగోల్‌మాంగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సినం గ్రామంలో కాల్పులు జరిగాయని అన్నారు.

# మనమంతా కలసి పనిచేద్దాం..

**సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు.**

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్సిబిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు. 'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి.

### ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం

తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం



హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్నీ ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది.

### సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే

ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమేజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశర చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిరదనే ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా' అని దిల్ రాజు తెలిపారు.

### ముఖ్యమంత్రితో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో

నిర్వహించిన భేటీకి 50 మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. నిర్మాతల్లో అల్లు అరవింద్, సురేశ్ బాబు, కె ఎల్ నారాయణ, దామోదర్, బీవీఎస్ఎన్ ప్రసాద్, చినబాబు, దానయ్య, కిరణ్, రవి, స్రవంతి రవి కిషోర్, నాగబాబు, టీజీ విశ్వప్రసాద్, ప్రసన్న, యూవీ వంశీ, సుధాకర్ రెడ్డి, నాగవంశీ, సునీల్ – అనుపమ, గోపీ ఆచంట, సి.కల్యాణ్, రమేశ్ ప్రసాద్, భరత్ భూషణ్ ఉన్నారు. దర్శకుల్లో రాఘవేంద్రరావు, కొరటాల శివ, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్దండి, విజయేంద్రప్రసాద్‌తో పాటు నటులు నాగార్జున, వెంకటేశ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడివి శేష్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ పోతినేని ఈ సమాశానికి హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ నుంచి ముఖ్యులెవరూ ఈ చర్చలకు రాకపోవడం గమనార్హం. చిరంజీవి గానీ, నాగేంద్రబాబు హాజరు కాలేదు. అయితే నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్, చిరంజీవి మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మాత్రమే హాజరయ్యారు.

## కండిషన్ బెయిల్‌పై ఉంటూ ప్రెస్‌మీట్లా

### పట్నం బెయిల్ రద్దును కోరుతాం

### ఐజీ సత్యనారాయణ అభ్యంతరం

వికారాబాద్ :

కండిషనల్ బెయిల్‌పై ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, భారాస నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టడంపై ఐజీ సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి సీఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఐజీ సత్యనారాయణ మాట్లాడారు. విచారణను ప్రభావితం చేసే విధంగా నరేందర్ రెడ్డి మీడియా సమావేశం పెట్టడం సరైంది కాదన్నారు. అ విషయంలో బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరతామని ఐజీ చెప్పారు. 'లగచర్లలో 230 మంది పోలీసులతో బందోబస్తుగా ఏర్పాటు చేశాం. సురేష్ పథకం ప్రకారమే కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లాడు. పోలీస్ నిఘా వైఫల్యం అనడం సరికాదు. ఫార్మా భూసేకరణ విషయంలో నరేందర్ రెడ్డిని అరెస్టు చేయలేదు. కలెక్టర్‌పై దాడి కేసులోనే అరెస్టు చేశాం. ఈ కేసులో ఎవరినీ కొట్టలేదు. అనుమానితులను మూడు విడతల్లో అదుపులోకి తీసుకున్నాం.. పట్నం నరేందర్ రెడ్డి ఫోన్ పాస్‌వర్డ్ చెప్పడం లేదు. నరేందర్ రెడ్డి, సురేష్.. విచారణకు సహకరించడం లేదు' అని ఐజీ తెలిపారు.

## ఎర్రోళ్లను వెంటనే విడుదల చేయాలి

### ఇంట్లోకి చొరబడి ఎందుకు అరెస్ట్ చేశారు

### బిఆర్ఎస్ నేతలు పల్లె, కేతిరెడ్డిల విమర్శ

హైదరాబాద్ :

విద్యార్థి ఉద్యమ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్‌ను బీఆర్ఎస్ నేత పల్లె రవికుమార్ గౌడ్ తీవ్రంగా ఖండిరచారు. ఇందిరమ్మ రాజ్యమంటే ప్రజల కోసం పనిచేసే వారి ఇళ్లల్లోకి పోలీసులే దొంగల్లా చొరబడి అరెస్టులు చేయడమా? అని ఆయన ప్రశ్నించారు. సమయం, సందర్భం లేకుండా.. ఎప్పుడంటే ఎప్పుడు అరెస్టులు చేయడం ఏంటని నిలదీశారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ విద్యార్థి నాయకుడిగా తెలంగాణ కోసం నిజాయితీ, నిబద్ధతతో కొట్లాడినవాడు. బహుజనుల అభ్యున్నతి కోసం ఆరాటపడే యోధుడు అని రవికుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సబ్బండ వర్గాలకు చేసిన వంచనను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం ఏంటని, అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు రవి కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో అర్ధరాత్రి, అపరాత్రి, తెల్లవారకముందే అరెస్టులు చేయడం ఏందీ? అని ప్రశ్నించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ ఏమైనా బందిపోటా? ఉగ్రవాదా? గజదొంగనా? అని నిలదీశారు. ప్రశ్నించే గొంతులను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించడం ఈ ప్రభుత్వంలో లేనట్టు కనిపిస్తుంది? నిజంగా నేరం చేసి ఉంటే ముందుగా నోటీసులు ఇవ్వండి? అరెస్టు చేయాలంటే అరెస్ట్ వారెంట్ చూయించండి? ఇవేమి లేకుండా ఉగ్రవాది లెక్క తెల్లవారకముందే ఇంటికి వచ్చి పట్టుకెళ్ళడం ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ప్రజాస్వామ్యక వాదులందరూ ఖండిరచాల్సిన అరెస్ట్ ఇది కేతిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇచ్చిన హామీలు అమలు చేస్తేలేవని ప్రజల పక్షాన నిలబడితే అరెస్టులు చేయడము ప్రజా పాలనలో కామన్ అయిపోయింది. అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాసులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాని కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు.



# ప్రమాదంలో మహాత్మాగాంధీ వారసత్వం

**బెంగళూరు, నినాదం:**

మహాత్మాగాంధీ వారసత్వం ముప్పులో ఉందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఈ రోజు అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న వారు, వారికి మద్దతు ఇచ్చే సంస్థల నుంచి మహాత్మా గాంధీ వారసత్వం ముప్పును ఎదుర్కొంటోందని అన్నారు. పరోక్షంగా బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌పై సోనియా గాంధీ దాడి చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో గాంధీ సిద్ధాంతాలు, సంస్థలు దాడులకు గురవుతున్నాయని అన్నారు. ఈ శక్తుల్ని ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని పునరుద్ధరించడం తమ పార్టీ పవిత్ర కర్తవ్యమని ఆమె చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు కర్ణాటక బెలగావిలో జరుగుతోంది. శతాబ్దం క్రితం ఇదే వేదికగా మహాత్మాగాంధీ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల సోనియా గాంధీ హాజరుకాలేదు. ఈ సందర్భంగా లిఖితపూర్వక ప్రకటనలో రాజ్యాంగ విలువలు, గాంధీ ఆశయాలను పరిరక్షించడం పార్టీ కర్తవ్యమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బెలగావిలో కాంగ్రెస్ అధ్యక్షుడవ్వడం పార్టీకి, స్వాతంత్య ఉద్యమానికి మలుపు అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్యం్ర కోసం ఎలాంటి పోరాటం చేయని సంస్థలు మహాత్మా గాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని, ఒక విషతుల్యమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశాయని, వీటి వల్లే ఆయన హత్య జరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న వారి వల్ల గాంధీ ఘటన ప్రమాదంలో పడిరదని అన్నారు.

న్యూఢిల్లీలో అధికారంలో ఉన్నవారు, వారి సిద్ధాంతాలు, సంస్థల నుంచి మహాత్ముడి వారసత్వానికి ముప్పు ఉందని చెప్పారు. ఇదే వేదిక నుంచి భాజపాపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగపరమైన సంస్థలను తమ గుప్పిట్లో ఉంచుకునేందుకు ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. 'జవహర్‌లాల్ నెహ్రూ, గాంధీ సిద్ధాంతాలు, బీఆర్ అంబేడ్కర్ గౌరవం కోసం చివరి శ్వాస వరకు మేమంతా పోరాడుతాం. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగపరమైన సంస్థలను భాజపా తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా సన్నగిల్లుతోంది. ఈసీ నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నియమావళిలో మార్పుల ద్వారా కేంద్రం ఏం చేయాలను కుంటోంది..?' అని ఖర్గే ప్రశ్నించారు. వచ్చే ఏడాదిలో పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేస్తామని మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఎన్నికల్లో నెగ్గేందుకు అవసరమైన నైపుణ్యాలతో పార్టీని మరింత బలంగా సన్నద్ధం చేస్తాం. కేవలం శ్రమిస్తే మాత్రమే సరిపోదు. సమయానుకూలంగా వ్యూహాలు ఉండాలి. ఒక నిర్దిష్ట మార్గం అవసరం. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు. కాగా.. బెళగావిలో 'నవ సత్యాగ్రప్◌ా బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ఖర్గే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, జైరాం రమేశ్, సిద్ధరామయ్య, డీకే శివకుమార్, భూపిందర్ హుడా, రాజీవ్ శుక్లా తదితరులు హాజరయ్యారు.



# మారుమ్రోగిన శరణు ఘోష...

- భూపాలపల్లిలో ఘనంగా సామూహిక మండల పడిపూజ
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర దంపతులు
- భారీగా తరలివచ్చిన అయ్యప్ప భక్తులు
- అలరించిన చిన్నారుల నృత్యాలు





**భూపాలపల్లి, డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** భూపాలపల్లి కోల్ బెల్ట్ ప్రాంతం అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో మారుమొగిపోయింది. భక్తుల చప్పట్లు నిన్నటి పోయాయి. అత్యంత వైభవంగా జరిగిన సామూహిక మండల మహా పడిపూజకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ చతుర్రూప అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణం వేదికగా మారింది. పట్టణంలోని దాతల సహకారంతో గురువారం అయ్యప్ప ఆలయంలో జరిగిన మహా మండల పడిపూజ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజకు వేలాది సంఖ్యలో భక్తులు హాజరు కాగా, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యుల వేద మంత్రోచ్ఛరణతో పూజ జరగగా... ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ- పద్మ దంపతులు పూజలో పాల్గొని తమ అమృతాస్తాలతో పదునెట్టాంబడిని వెలిగించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ వాహిక సమాఖ్య ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన శాస్త్రీయ నృత్యాలు అయ్యప్ప స్వాములను,భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూజ అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నిధులు తెప్పించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పడిపూజ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కన్నుల పండుగ జరిగిన ఈ మహా పడిపూజ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బ్రహ్మశ్రీ చంద్రమౌళి శర్మ గురు స్వామి హాజరై తమ దివ్య ఆశీస్సులను అయ్యప్ప స్వాములకు అందించారు.


బैंक ऑफ़ इंडिया Bank of India BOI

**కొంపల్లి బ్రాంచ్**, ప్లాట్ నెం. 1 & 2, సర్వే నెం. 94/బి, సన్న మల్లేష్ యాదవ్ కాంప్లెక్స్, కొంపల్లి, కుత్బుల్లాపూర్ మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, పిన్-500100. ఫోన్: 08418-232221/232220

**తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములు/ఆర్టికల్స్ బహిరంగ వేలము ప్రకటన**

క్రింద తెలిపిన బంగారం రుణగ్రహీతలు, వారి చట్టబద్ధ వారసులు, బంగారు ఆభరణముల/ఆర్టికల్స్ వ్యాపారవేత్తలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు వారు బ్యాంకు నుండి పొందిన రుణ బకాయి మొత్తమును చెల్లించమని బ్యాంక్ ద్వారా పలుమార్లు రిమైండర్లు/నోటీసులు పంపినను చెల్లించుటలో విఫలమైనారు.

కావున వారు బంగారు రుణఖాతాలలో (నేటి వరకు వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలు/వ్యయములతో) గల బకాయిలను వెంటనే చెల్లించుటలో విఫలమైనచో వారు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములు/ఆర్టికల్స్ బ్రాంచ్ ఆవరణములో బహిరంగ వేలం వేయబడునని ఈ నోటీసు ద్వారా ప్రచురించడమైనది. ఇందుకు సంబంధించి రుణగ్రహీతలకు ఏదైన అసౌకర్యము లేదా ఇబ్బంది ఏర్పడినచో బ్యాంకు వారు బాధ్యత వహించరు మరియు ఎవరేని రుణగ్రహీతల నుండి ఎటువంటి ఆరోపణలను లేదా వినతులను అనుమతించబడవు.

ఆసక్తి గల వ్యక్తులు బిడ్డింగ్‌లో పాల్గొనుటకు ధరావత్తు సొమ్ముగా తేది: **15.01.2025** న సా. **04.00** గం॥ల వరకు లేదా అలోగా దిగువ తెలిపిన బ్రాంచ్‌కు **రూ. 5000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే)** డిపాజిట్ చేయవలెను. తుది బిడ్డింగ్‌లో గెలుపొందిన వ్యక్తులు వెంటనే బ్యాంకుకు పూర్తి మొత్తం చెల్లించవలెను. విఫలమైనచో అంతకుముందు చెల్లించిన ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును. ఒక వేళ బిడ్డంగ్ ధరకు తక్కువైనచో లేదా సరిపోనట్లు గమనించినచో ఎటువంటి ముందస్తు కారణం తెలపకుండా వేలమును రద్దు చేయుటకు బ్యాంక్ వారికి పూర్తి హక్కులు కలవు. తదుపరి అవసరమైనచో ఎటువంటి ముందస్తు కారణం తెలపకుండా పైన తెలిపిన షెడ్యూళ్ళను వేలం తేది, సమయ లేదా ప్రదేశం మార్చుటకు లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి హక్కులు కలవు.

| ఖాతా నెం. | రుణగ్రహీత పేరు | బంగారు ఆభరణాల గరిష్ట బరువు | బంగారు ఆభరణాల నికర బరువు | రుణము మొత్తం రూ. లలో | బంగారు ఆభరణముల రిజర్వు ధర |
|---|---|---|---|---|---|
| 562677610001122 | మంతెన సుబ్బరాజ వర్మ తండ్రి మంతెన మార్కేండేయ రాజు, ఫ్లాట్ నెం. 404, బ్లాక్-బి, ఎన్‌సిఎల్ నార్త్, ఎమెరాల్డ్ రెసిడెన్సీ, కొంపల్లి, హైదరాబాద్-500055, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా | 136.900 గ్రాములు | 109.000 గ్రాములు | రూ. 5,51,866 + 30.06.2024 నుండి UCI | రూ. 6,44,626 + 3% జిఎస్‌టి |

వేలము తేది, సమయం & ప్రదేశం: **16.01.2025**న మ. **12.00** గం॥ల నుండి సా. **04.00** గం॥ల వరకు, బిఓఐ, కొంపల్లి బ్రాంచ్.

తేది: **26.12.2024**, ప్రదేశం: కొంపల్లి, సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా


# ఇఫ్లూ యూనివర్సిటీలో
# వికసించిన వికాస్

- లంబాడి తండా నుంచి ఇఫ్లూ యూనివర్సిటీకి సారధ్యం
- అవమానపడ్డ చోటే అభిమానం సాధించి
- నాయకత్వ లక్షణాలతో యువతకు ఆదర్శం
- ప్రతిపల్లెకు నాణ్యమైన విద్య ఆయన లక్ష్యం






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** అతను ఒక మారుమూల గ్రామంలో జన్మించాడు.. ఇక్కడే ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఉన్నత విద్యాభ్యాసం కోసం పట్టణంలో అడుగుపెట్టాడు. కానీ పల్లెటూరి వాతావరణం పట్టణ వాతావరణంలో ఎంతో వ్యత్యాసం కన్పించింది. అక్కడి పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డాడు. ప్రతి విషయాన్ని తనదైన శైలిలో ఆలోచన చేసి అధిగమించే ప్రయత్నం చేశాడు. అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఆసియా ఖండంలోనే పేరొందిన ఇఫ్లూ విశ్వ విద్యాలయంలో ప్రవేశం సాధించాడు. అంతటితోనే ఆగకుండా విద్యార్థి నాయకుడిగా ఎదిగి తనలాంటి యువతకు ఉన్నత విద్యలో ఎలాంటి కష్టాలు రావద్దంటూ ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. అతడే పోరిక వికాస్.. లంబాడి తండా నుంచి యూనివర్సిటీ స్థాయికి ఎదిగిన పోరిక వికాస్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్శిటీలో విద్యార్థి సంఘానికి సారథ్యం వహిస్తూ యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

**సుబ్బక్కపల్లి తండాలో...**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సుబ్బక్కపల్లి తండాకు చెందిన ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన పోరిక వికాస్ మొదటి తరం విద్యార్థి. తల్లిదండ్రులు పోరిక బాలునాయక్- కాంత కూలి నాలి చేసి చదివించారు. పోడు భూములను నమ్ముకుని జీవించేవారు. అయితే పోరిక వికాస్‌తో పాటు అతని ఇద్దరు చెల్లెలు ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారు. లంబాడి తండాలో వ్యవసాయం, కూలీ పనులు చేసుకుంటూనే వీరి ముగ్గురిని చదివిస్తున్నారు.

**తండా నుంచి యూనివర్సిటీకి...**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సుబ్బక్కపల్లి లంబాడి తండాలో ప్రాథమిక, ములుగు భూపాలపల్లి జిల్లాల్లో ఉన్నత విద్యను పూర్తి చేశాడు వికాస్. పై చదువుల కోసం పట్నం బాట పట్టారు. 2019లో బీఎస్ ప్యానిస్ కోర్సు కోసం హైదరాబాద్‌లో అడుగుపెట్టారు. ఆనాడు కరోనా విపత్కర పరిస్థితుల్లో అనేక కష్టాలను ఎదుర్కొంటూ కోర్సును పూర్తి చేసి యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు.

**కొత్త ప్రపంచాన్ని చూసిన...**

గిరిజన తండా పల్లె ప్రాంతం నుంచి ఉన్నత విద్యకోసం పట్టణంలో అడుగుపెట్టిన వికాస్‌కు హైదరాబాద్ కొత్త ప్రపంచాన్ని చూపించింది. 2019లో ఇఫ్లూ యూనివర్సిటీలో చేరినప్పుడే పట్టణ జీవితం కన్పించింది. అయితే మొదట్లో హైదరాబాద్ వాతావరణ పరిస్థితులు అర్థం కాలేదు. ఇంట్లో లంబాడీ మాట్లాడే వికాస్‌కు బాషాపరమైన కొత్త అనుభవాలు ఎదురయ్యాయి. హైదరాబాద్‌లాంటి మహనగరంలో ఆంగ్లం, హిందీకి పరిమితం కాకూడదని బావించాడు. తాను ఇంగ్లీషు కారణంగా వెనుకబడిపోతున్నానని భావించిన వికాస్ ఆ బాషపై పట్టు సాధించేలా కృషి చేశారు. అతని సంకల్పం సంగీతాన్ని ఉపయోగించడంతో సహా భాషను నేర్చుకోవడానికి వినూత్న మార్గాలను కనుగొనేలా చేసింది.

**మెరిట్ వచ్చినా అడ్మిషన్ లేదని...**

ఉన్నత విద్యలో మెరిట్ సాధించిన వికాస్‌కు యూనీవర్సిటీలో చుక్కెదురైంది. యూనీవర్సిటీలో అడ్మిషన్ లేదంటూ బ్యాన్ లిస్ట్‌లో తన పేరును పెట్టారు. కనీసం యూనీవర్సిటీ లోపలికి రావడానికి కూడా పర్మిషన్ ఇవ్వలేదు. నిబంధనల పేరుతో వికాస్‌ను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టినా వాటిని అధిగమించారు. ఏడాది తర్వాత అదే యూనివర్సిటీలో స్టూడెంట్ యూనియన్ లీడర్‌గా ఎన్నికై విద్యార్థి లోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

**అవమానపడ్డ చోటే...**

అవమాపడ్డ చోటే అభిమానం చాటుకున్న మొదటి తరం విద్యార్థి పోరిక వికాస్...2023లో ఇఫ్లూ యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం ప్రయత్నాలు చేసిన వికాస్‌కు అనేక అడ్డంకులే ఎదురయ్యాయి. యూనివర్సిటీలో అడ్మిషన్ ఇవ్వమంటూ యాజమాన్యం తిరస్కరించింది. ఈ క్రమంలో అడ్మిషన్ కోసం పోరాటం ప్రారంభించాడు. అంబేద్కర్ విగ్రహం వద్దే తనకు అడ్మిషన్ ఇవ్వాలంటూ నిరసన వ్యక్తం చేశాడు. అయితే ఎట్టకేలకు యాజమాన్యం అడ్మిషన్ ఇవ్వడంతో అదే యూనివర్సిటీలో అంచెలం చెలుగా ఎదిగి ఈనాడు యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్‌గా సారథ్యం వహిస్తున్నాడు.

**యూనీవర్సిటీ ఫ్లోర్‌పై....**

యూనివర్సిటీకి సెలవులు ప్రకటించిన సమయంలో వికాస్ తన గ్రామానికి వెళ్లకుండా హాస్టల్‌లో ఉండేందుకు అవకాశం కల్పించాలని కోరినా అందుకు యూనివర్సిటీ నిరాకరించింది. దీంతో ఆర్థిక స్థోమత, సరైన సదుపాయాలు లేని వికాస్ యూనివర్సిటీ భవనంలోని ఫ్లోర్‌లపైనే ఉంటూ చదువును కొనసాగించాడు. చలికాలంలో చలిని తట్టుకుంటూ ఫ్లోర్‌పై పడుకునేవాడు. కనీసం కాలకృత్యాలు తీర్చుకునేందుకు కూడా హాస్టల్‌లో అనుమతి ఇవ్వలేదు. కానీ అనేక అవమానాలు, కష్టాలను ఎదుర్కొన్న వికాస్ ఈనాడు గొప్ప స్థానంలో నిలిచాడు.

**విద్య నగరాలకు మాత్రమే పరిమితం అవుతుంది**

**పోరిక వికాస్, స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు, ఇఫ్లూ యూనివర్సిటీ హైదరాబాద్**



నాణ్యమైన విద్య ప్రతి తండ, పల్లే, గూడెం, బస్తిలో ఉండే అమాయక ఆదివాసీ, బడుగు బలహీన వర్గాల పిల్లలకు అందుబాటులో ఉండాలి. అప్పుడే మన మహనీయులు రామబాయి, డా. బాబాసాహెబ్ అంబేద్కర్, సావిత్రిబాయి, జ్యోతీరావ్ పూలే కలలు, ఆశయాలు సాధ్యం అవుతాయి, మన బతుకులు కూడా విద్యతో మాత్రమే బాగుపడుతాయి.


# ఆశా వర్కర్ల సమస్యల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలి

## ఆశా వర్కర్ల బస్సు జాతకు ఖమ్మంలో తమ్మినేని సంఘీభావం

**ఖమ్మం, డిసెంబర్26( నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయిస్తారని ఇతర సౌకర్య కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది హామీను అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాతాన్ని నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు ఖమ్మం నగరానికి బస్సు జాత చేరుకోవడం జరిగింది ఈ బస్సు జాతకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంఘీభావాన్ని ప్రకటించి మద్దతుగా పాల్గొనడం జరిగింది. పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రదర్శనగా మంచి కంటి భవనంకి చేరుకొని అక్కడ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్య శాఖా మంత్రి గారికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నది. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం 2024 డిసెంబర్ 15-31 వరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్ జాతా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ బస్సు జాతకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతును తెలియజేస్తుందని సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు

**ఆశాల హక్కులను కాలరాస్తున్న బిజెపి : పాలడుగు భాస్కర్**

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, యాత్ర రథసారథి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యల పైన సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా 2013లో జరిగిన 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీం వర్కర్లలో భాగమైన ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పిఎఫ్, ఎఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనైచ్యాం స్కీంను ప్రైవేటీకరణ చేయకూడదని తీర్మానం



చేసింది. ఆ తర్వాత 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 10 సంవత్సరాలు దాటింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు యాత్రకు మద్దతు ప్రకటిస్తూ పాల్గొనడం జరిగింది.సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.మంగమ్మ, కార్యదర్శి బి.అమల, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు పి.రమ్య, సిఐటియు జిల్లా నాయకులు వై విక్రమ్ తిరుమల చారి, సిహెచ్ విటల్, పెరుమాళ్ల పల్లి మోహన్ రావు,జిల్లా ఉపేందర్, మూదాం శ్రీను, శీలం నరసింహారావు, చంద్రశేఖరు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రమణ, కమల, రాణి, రాధ, విజయ తదితరులు పాల్గొన్నారు.


SMFG Grihashakti Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమర్‌జోన్ ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నం.111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్ చెన్నై-600116. టి.ఎన్.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) (రూల్-8(1)]**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**, ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు **"SMHFC"**గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడమైనది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు, రుణ ఖాతా నం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | LAN :- 605639511323761 1) తిపట్ల లచ్చవ్వ అలియాస్ లక్ష్మి భర్త చంద్రయ్య, 2) తిప్పట్ల వెంకటేష్ తండ్రి చంద్రయ్య, 3) శ్రీ రాజరాజేశ్వరి కిరణం & జనరల్ స్టోర్స్. | సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ పట్టణం మరియు మున్సిపాలిటి, మరియు మండలం, వద్ద 454 చ.అ.ల. ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగి 105 చ.గ.లు. లేదా 87.78 చ.మీ.ల. విస్తీర్ణం, ఎమ్ఎంటి నం. 1174003987 నం. 16-14/1గల నివాసిత ఇంటి యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** బాషా వేణి మురళీ, ఇం.నం. 16-14/ఎ, **దక్షిణం:** బాషా వేణి రాజయ్య, ఇం.నం. 16-14/2, **తూర్పు:** ఉప్పుల రాజేశ్వరి ఇం.నం. 16-14/బి, **పడమర:** 30' రోడ్డు. | తేది: 09.10.2024 రూ. 10,42,147/- (రూపాయలు పదిలక్షల నలభై రెండు వేల నూట నలభై ఏడు మాత్రమే) | 20.12.2024 |

ప్రదేశం: సిద్దిపేట, తెలంగాణ
తేది: **20.12.2024.**

సం/-
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)



UNITY Small Finance Bank

**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**స్వాధీనతా ప్రకటన**
**(స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి (ల) వివరణ | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|---|
| 1. బాలాజీ కిరణ జనరల్ స్టోర్ అండ్ డైరీ ఫామ్ 2. కట్ట లావణ్య 3. కట్ట లింగం రుణ ఖాతా సంబర్లు: USFBHYDLOAN000005012531 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనం తేదీ: 24-12-2024 | మేడ్చల్ మల్కాజ్గిరి, ఎస్ ఆర్ ఓ నారపల్లి క్రింద మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, వెంకటాపురం గ్రామపంచాయతీ, కొర్రెముల రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న ఆర్ సి సి రూఫ్ తో 1070 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా కలిగి ఉండి 230 చదరపు గజాలు లేదా 192.3 చదరపు మీటర్ల విస్తీర్ణము, గ్రామకంఠం, అసెస్మెంట్ నెంబర్ 234, ఇంటి నెంబర్ 3-12 గలస్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) సరిహద్దులు : ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: నీరుడి జంగయ్య ఇల్లు, తూర్పు: కే బలరాజ్ ఇల్లు, పడమర: నర్సింగ్ రావు ఇల్లు. | డిమాండ్ నోటీసు తేది: 08.10.2024 మొత్తం 08.10.2024 నాటికి రూ.37,11,784.36/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల పదకొండు వేల ఏడు వందల ఎనభై నాలుగు మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| 1. పరమేశ్వరి కిరణ జనరల్ స్టోర్స్ అండ్ ఫ్లోర్ మిల్లు 2. నాగార్జున సుష్మ 3. ఇ రాములు లోన్ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005010856 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనం తేదీ: 24-12-2024 | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఎల్బీనగర్, జిహెచ్ఎంసి ఎల్బీనగర్ సర్కిల్ క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్నగర్ రెవెన్యూ మండలం, కర్మన్ఘాట్ గ్రామం, డి ఆర్ డి ఎల్ కాలనీ, బ్లాక్ నెంబర్ 7, వార్డు నెంబర్ 8 వద్ద ఉన్న సర్వేనెంబర్ 60 భాగములోని 83.61 చదరపు మీటర్లకు సమానమైన లేదా 100 చదరపు గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెంబర్ 85 ఉత్తర భాగంలోని నిర్మించబడి ఉండి మొత్తం 1624 చదరపు అడుగుల ఆర్ సి సి రూఫ్ లో గ్రౌండ్ ఫ్లోర్ లో 812 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తులు 812 చదరపు అడుగులు కలిగిన రెసిడెన్షియల్ ఇంటి నెంబర్ 8-7-98/85/1 ( పి టి ఐ ఎన్ నెంబర్ 1030805067) యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం సరిహద్దులు): ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: ప్లాట్ నెంబర్ 85 దక్షిణ భాగము, తూర్పు: ప్లాట్ నెంబర్ 86, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు. | డిమాండ్ నోటీసు తేది: 08.10.2024 మొత్తం 08.10.2024 నాటికి రూ.26,24,342.66/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల నలభై రెండు మరియు పైసలు అరవై ఆరు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| 1. ప్రొఫెషనల్ మెన్స్ పార్లర్ 2. మాలగారి పవన్ 3. మాలగారి ఇందిర లోన్ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005010002 స్వాధీనం రకం : లాంఛనప్రాయముగా స్వాధీనం తేదీ: 24-12-2024 | ఆదిభట్ల మున్సిపాలిటీ క్రింద రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం రెవెన్యూ మండలం, కొంగరకలాన్ గ్రామం వద్ద ఉన్న 83.613 చదరపు మీటర్లకు సమానమైన లేదా 100 చదరపు గజాలు విస్తీర్ణం గల (అసెస్మెంట్ నెంబర్ 734) శిథిలావస్థమైన ఇంటి నెంబర్ 6-57 (పాతది) 5-66 (కొత్తది) యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) సరిహద్దులు: ఉత్తరం: మాంకాల్ అశోక్ ఇల్లు, దక్షిణం : శ్రీమతి మల్గారి సాయి లక్ష్మి యొక్క ఇంటి నం. 6-57 (పాతది), 5-66 (కొత్తది), 100 చదరపు గజాల విస్తీర్ణం గల ఏరియా, తూర్పు: రోడ్డు, పడమర: మాంఖాల అశోక్ ఇల్లు. | డిమాండ్ నోటీసు తేది: 08.10.2024 మొత్తం 08.10.2024 నాటికి రూ.18,70,153.20/- (రూపాయలు పద్దెనిమిది లక్షల డెబ్బై వేల నూట యాభై మూడు మరియు పైసలు ఇరవై మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| 1. మహమ్మద్ హ్యాండ్లూమ్ సెంటర్ 2. నేహా ఫాతిమా 3. షేక్ సయీద్ బిన్ అబూద్ ఆర్ 4. షేక్ జునియాద్ బిన్ అబూద్ రంజాన్ 5. అలీ బిన్ అబ్దుల్ రహమా రంజాన్ 6. జమెల్ బిన్ అబ్దుల్ రెహమాన్ 7. షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ 8. సులేమాన్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ రుణ ఖాతా సంబర్లు: USFBHYDLOAN000005006888 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనం తేదీ: 24-12-2024 | ఆస్తి షెడ్యూల్-1: శ్రీ షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రెహమాన్ తండ్రి అబ్దుల్ రెహమాన్ బిన్ అలీ రామ్, శ్రీ జమీన్ బిన్ అబ్దుల్ రహమాన్ రంజాన్ తండ్రి అబ్దుల్ రెహమాన్ బిన్ అలీ రామ్, శ్రీ సులేమాన్ బిన్ అబ్దుల్ రహమాన్ రంజాన్ తండ్రి అబ్దుల్ రెహమాన్ బిన్ అలీ రామ్ మరియు శ్రీ అలీ బిన్ అబ్దుల్ రహమాన్ రంజాన్ తండ్రి అబ్దుల్ రహమాన్ బిన్ అలీ రామ్ కి చెంది ఉండి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, న్యూ కబుతార్ ఖానా, షేర్ గల్, లాల్ బజార్ వద్ద ఉన్న 200.00 చదరపు గజాలు లేదా 167.22 చదరపు మీటర్ల (మొత్తం 496 చదరపు గజాల విస్తీర్ణంలోనిది) ఇంటి నెం. 21-2-321 ( పి టి ఐ ఎన్ నెంబర్. 1052106975) యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) సరిహద్దులు: ఉత్తరం: లేదు మరియు పొరుగు వారి ఇల్లు, దక్షిణం: డోర్ నెంబర్ 21-2-339 మరియు పొరుగు వారి ఆస్తి, తూర్పు: అమ్మకం దారు యొక్క ఇంటి నెంబర్ 21-2-321 లోని తూర్పు వైపు భాగము, పడమర: పొరుగు వారి ఇంటి నెంబర్ 21-2-351. షెడ్యూల్ ఆస్తి -2: శ్రీ షేక్ జునైద్ బిన్ అబూద్ రంజాన్ తండ్రి షేక్ అబూద్ బిన్ అలీ మరియు శ్రీ షేక్ సాయిద్ బిన్ అబూద్ రంజాన్ తండ్రి షేక్ అబూద్ బిన్ అలీ కి చెంది ఉండి హైదరాబాద్, న్యూ కబుతార్ ఖానా, షేర్ గల్, లాల్ బజార్ వద్ద ఉన్న 296.00 చదరపు గజాలు లేదా 247.48 చదరపు మీటర్ల (మొత్తం 496 చదరపు గజాల విస్తీర్ణం లోనిది) విస్తీర్ణం గల ఇంటి నెంబర్ 21-2-321 లోని భాగం యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) సరిహద్దులు: ఉత్తరం: లేన్, దక్షిణం : డోర్ నంబర్లు 21-2-334, 21-2-335 మరియు 21-2-339, తూర్పు: ఇంటి నెంబర్ 21-2-325 మరియు 21-2-324, పడమర : షేక్ మహమ్మద్ మరియు ఇతరులు యొక్క ఇంటి నెంబర్ 21-2-321 లోని పడమర భాగము. | డిమాండ్ నోటీసు తేది: 26.12.2024 మొత్తం 16.10.2024 నాటికి రూ.60,18,697.80/- (రూపాయలు అరవై లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల తొంభై ఏడు మరియు పైసలు ఎనభై మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| 1. ఆదిత్య సెంటరింగ్ వర్క్స్ 2. బొడసు ఈదయ్య 3. బొడసు సబిత లోన్ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005007617 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనం తేదీ: 24-12-2024 | ఎంపీపీ పోచంపల్లి మరియు జెడ్ పి పి యాదాద్రి భువనగిరి, జిపి దంతూర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా బీబీనగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, దంతూర్ గ్రామం వద్ద ఉన్న 197.2 చదరపు మీటర్లకు సమానమైన లేదా 236 చదరపు గజాల విస్తీర్ణం గల ఒక హాలు, రెండు పడక గదులు, కిచెన్ మరియు ఓపెన్ యార్డ్ (ఆర్ సి సి రూఫ్ తో 400 చదరపు అడుగులు కలిగి ఉండి) కలిగిన ఇంటి నెంబర్ 2-2/47 (అసెస్మెంట్ నెంబర్ 176) గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) సరిహద్దులు: ఉత్తరం: సీసీ రోడ్డు, దక్షిణం: బొడసు రమేష్ ఇల్లు మరియు చంద్రయ్య యొక్క ఖాళీ ప్రదేశం, తూర్పు: సంపంగి నరసింహ యొక్క ఖాళీ ప్రదేశం, పడమర: బొడసు రమేష్ యొక్క ఖాళీ ప్రదేశం. | డిమాండ్ నోటీసు తేది: 12.09.2024 మొత్తం 12.09.2024 నాటికి రూ.25,67,405/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై ఏడు వేల నాలుగు వందల ఐదు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| 1. దివా బ్యూటీ కాస్మెటిక్స్ 2. సయ్యద్ అబ్దుల్ రహీమ్ 3. సయ్యద్ మహమ్మద్ హయత్ 4. రాజంపేట కళ్యాణ్ లోన్ ఖాతా నంబర్లు: - USFBHYDLOAN000005005920 & CFSLHYD-LOAN000005001665 స్వాధీనం రకం : లాంఛనప్రాయముగా స్వాధీనం తేదీ: 23-12-2024 | రంగారెడ్డి జిల్లా, కాప్రా మున్సిపాలిటీ, ఉప్పల్ మండలం, నాచారం గ్రామం, రాఘవేంద్ర నగర్ వద్ద ఉన్న 179 చదరపు గజాలు (198 చదరపు గజాలలోనిది) విస్తీర్ణం గల సర్వేనెంబర్ 143 లోని ప్లాట్ నెంబర్ 6 ఉత్తర భాగంలో ఇంటి నెంబర్ 4-7-11/6 యావత్తు. సరిహద్దులు: తనఖా డాక్యుమెంట్ ప్రకారం ప్లాట్ నెంబర్ 6 లోని ఇంటి నెంబర్ 4-7-11/6 ఉత్తర భాగము యొక్క సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెంబర్ 6 దక్షిణ భాగము, తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పొరుగు వారి భూమి. | డిమాండ్ నోటీసు తేది: 08.10.2024 మొత్తం 08.10.2024 నాటికి రూ.57,40,019.07/- (రూపాయలు యాభై ఏడు లక్షల నలభై వేల పంతొమ్మిది మరియు పైసలు ఏడు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |

తేది: **27.12.2024** సం/- (అధీకృత అధికారి)
ప్రదేశం: తెలంగాణ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్




సంపాదకీయం

# దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి!

కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడిలను బలోపేతం చేయడంతో పాటు నిజాయితీగా పనిచేసే సంస్థలుగా తీర్చిదిద్దాల్సి ఉంది. మెరికలైన అధికారులను వీటికి కేటాయించాలి. ఎలాంటి కేసునైనా ఛేదించి ఫలితం చూపేలా తయారు చేయాలి. దేశంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిం చాల్సి అవసరం ఉంది. కానీ ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఇడి, సిబిఐలు అంటే భయం లేకుండా పోయాయి. వీటి సమర్థతపై ఉన్న అనుమానాలే దీనికి కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాల్సి ఉంది. కేవలం రాజకీయ కక్ష తీర్చుకునేందుకు వీటిని ఉపయోగి స్తున్నారన్న ఆరోపణల నుంచి బయటపడాలి. ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిగ్గు తేల్చిన దాఖలాలు లేవు. మద్యం కేసు కావచ్చు..ఇతర అవినీతి కేసులు కావచ్చా..ఏవీ ముందకు సాగడం లేదు. అంతెందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆరేళ్లయినా నిగ్గు తేల్చలేదు. అందుకే దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఇకపోతే ఢల్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విమర్శలకు పదను పెడుతున్నారు. బిజెపికి కేజ్రీవాల్ సవాళ్లు విసురుతున్నారు. ఇదే క్రమంలో ఢల్లీ సిఎం అతిషిపైనా కేసులు తప్పకపోవచ్చన్న ప్రకటన చేశారు. బిజెపి కేసులతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. నిజానికి బిజెపి ముందు ఇప్పుడు ఢల్లీ ఎన్నికలు తప్ప మరో ఎన్నిక లేదని చెప్పాలి. ఢల్లీలో మరోమారు అధికారం కోసం కేజ్రీవాల్ చెమటోడుస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే అంత సులభంగా విజయం దక్కక పోవచ్చు. ఆప్‌కు చెందిన అనేకులు పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్, కెసిఆర్ విషయంలో మాత్రం బిజెపి ఎందుకనో వెనకడుగు వేసింది. ఈ ఇద్దరిపైనా అవినీతి ఆరోపణలు చేసినా, పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటికీ బిఆర్ఎస్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో పాటు, తెలంగాణలో ఓ ప్రాంతీయ పార్టీ అవసరం ఉందని బిజెపి గుర్తించివుంటుంది. అందుకే బిఆర్ఎస్ అవినీతిపై మాట్లాడినా పెద్దగా పట్టించుకోవడం లేదు. కవిత విసయంలో కూడా కేసు పెద్దగా బలంగా లేదన్న వాదనలు ఉన్నాయి. ఈ కేసులో కేజ్రీవాల్, కవితలు ఇద్దరూ బెయిల్‌పై బయలకు వచ్చారు. అందుకే గత కెస్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయడంలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలో విపక్షాలపై అదేపనిగా కేసులు పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోందని ఇండియా కూటమి బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేసుల్లో ఇరికించినా ఆయన మళ్లీ అధికారం చేపట్టగలిగారు. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడిని ఉపయోగించి కేసులు పెడుతున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించే వారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దర్యాప్తు సంస్థలకు స్వయం ప్రతిపత్తి మాత్రమే దీనికి పరిష్కారం. ఇలా చేయడం వల్ల నిజంగానే తప్పులు చేసిన వారి భరతం పట్టవచ్చు.

# చలితో ఉత్తరాది గజగజ



**దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**
**రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం**
**మంచు కారణంగా జాతీయ రహదారుల మూసివేత**
**పెరిగిన చలిగాలులు**

న్యూఢిల్లీ, నినాదం:

జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడిరది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది. హిమాచల్‌ప్రదేశ్‌లో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ విభాగం (ఐఎండి) 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. దట్టమైన పొగమంచు ఉండే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వారాంతంలో వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో భారీ హిమపాతం కురిసింది. త్యుని-చక్రతా-ముస్సోరి జాతీయ రహదారిపై 30 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రాష్ట్రంలోని ధరణాధర్-కోటి కనసర్ రహదారిపై భారీ మంచుతో ఢల్లీనుండి వచ్చిన ఇద్దరు పర్యాటకులు చిక్కుకుపోయారని స్థానిక మీడియా తెలిపింది. ఉత్తర భారత దేశంలోని అనేక ప్రాంతాల్లోనూ దట్టమైన మంచు కమ్మేసింది. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇకపోతే చలి తీవ్రతతో ఉత్తర భారతం గజగజలాడుతోంది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. జలాశయాలు గడ్డకట్టుకుపోయాయి. నీటి సరఫరా గొట్టాల్లో నీరు గడ్డకట్టేస్తోంది. శ్రీనగర్‌లో మైనస్ 7.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రెండ్రోజుల్లో ఇది మరో 2-3 డిగ్రీల వరకు తగ్గిపోతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. కశ్మీర్‌లో అత్యంత చల్లగా ఉండే 40 రోజుల కాలం ఈ నెల 21న ప్రారంభమైంది. అప్పటి నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉంటున్నాయి. అమర్‌నాథ్ యాత్రకు బేస్‌క్యాంపు అయిన పహల్గామ్‌లో మైనస్ 8.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంది. రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. పశ్చిమ రాజస్థాన్‌లోని పలు ప్రాంతాలకు అత్యంత చల్లని రోజుగా బుధవారం నిలిచిపోయింది. పంజాబ్, హరియాణాల్లోనూ శీతల గాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దిల్లీని పొగమంచు కప్పేసింది. దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున 9.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచు దట్టంగా కురుస్తూ.. 100 మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడా కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. వాయు నాణ్యతా సూచీ (ఏక్యూఐ) 334గా నమోదైంది.

# టీకాల అవిష్కరణకు ఆద్యుడు పాశ్చర్

**డిసెంబర్ 27...**
**లూయీ పాశ్చర్ జయంతి**



**ఆంత్రాక్స్, రబీస్ తదితర వ్యాధులకు మందులను కనిపెట్టడంలో మూలపురుషుడై అవిరళ కృషి సల్పిన సూక్ష్మజీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్. 19 వ శతాబ్దంలో గాలి సోకడం వల్ల అంటువ్యాధులు వస్తాయని నమ్మేవారు. గాలిలో రోగకారక క్రిములని మోసుకొచ్చే వస్తువుల వల్ల అంటు వ్యాధులు కలుగు తాయని అప్పుడు ఎవరికీ తెలీదు. సొంత కుంటుంబంలో జరిగిన విషాద సంఘటనలు, పాశ్చర్ తన పరిశోధనలను కలరా, మశూచి వ్యాధులకు మూలమైన వ్యాధి కారకాలను కనుగొనే దిశలో కొనసాగేట్లు చేశాయి.**

నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా "వ్యాక్సి నేషన్" ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు.

పాశ్చర్ తన ప్రయోగాలను ఉపయోగించి సూక్ష్మజీవులు వాస్తవానికి ఇతర సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి అవుతాయని, ఊరికే గాలిలోంచి ఊడిపడవని నిరూపించారు. నేడు లక్షలాది అంటు రోగాలను తగ్గించేందుకు మన ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో మందులున్నాయి. దానికి ఎంతో కృషి సల్పిన, నేటికీ నిత్యం శ్రమిస్తున్న ఎంతో మంది సూక్ష్మ జీవశాస్త్రవేత్తలకు లూయీ పాశ్చర్ వంటి వారు ఏర్పరిచిన శాస్త్రీయ విధానమే మూలాధారం.

లూయీ పాశ్చర్ (డిసెంబరు 27, 1822 – సెప్టెంబరు 28, 1895) ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల అవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారుచేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు "పాశ్చరైజేషన్" అంటారు. కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. పాశ్చర్ కొన్ని అద్భుత ప్రయోగాలు చేసి సూక్ష్మ జీవులు ఒకదాన్నుండి ఒకటి పుడతాయని, గాల్లోంచి ఊడి పడవని నిరూపించాడు. ఆయన ప్రతిపాదించిన రోగకారక క్రిమి సిద్ధాంతం (Germ theory of disease) వైద్య శాస్త్రంలో ఒక విప్లవాత్మకమైన భావనగా చెప్పుకోవచ్చు. అంతేకాక ఆయన వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టేందుకు ఆస్పత్రులలో చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రతా పరమైన పద్ధతులు ప్రవేశ పెట్టాడు. పాశ్చర్ అత్యంత సునిశితమైన, క్రమబద్ధమైన ప్రయోగాలు చేసి ఎన్నో ప్రమాద కరమైన సూక్ష్మజీవులను కనుగొన్నారు. ఆ సూక్ష్మజీవులని అరికట్టే వాక్సీన్ లు రూపొందించి మనుషులనే కాక, జంతువులను కూడా ఎన్నో భయంకరమైన వ్యాధుల నుంచి కాపాడారు.

పాశ్చర్ 1822 సంవత్సరం డిసెంబరు 27న ఫ్రాన్స్ లోని డోల్ గ్రామంలో జన్మించాడు. పాశ్చర్ పాఠశాలకు వెళ్ళకుండా కొంతవరకు విద్యావంతుడయ్యాడు. చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచేవాడు. తల్లిదండ్రులతో పాటు ఇరుగుపొరుగు వారివి, స్నేహితులవి బొమ్మలు పెయింట్ చేశాడు. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలంటే ఇష్టమున్న పాశ్చర్ ఉపాధ్యాయ జీవితాన్ని గడపాలనుకొనేవాడు. పదహారేళ్ల వయసులో కాలేజీ చదువు కోసం పారిస్ లో అడుగుపెట్టాడు. డాక్టరేట్ పూర్తిచేసి 1848లో స్ట్రాస్ బర్గ్ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూతురు మేరీ లారెంట్ ను పెళ్ళిచేసుకోగా, అయిదుగురు పిల్లలు పుట్టినా, టైఫాయిడ్ వల్ల ఇద్దరు, మశూచి వల్ల ఒకరు, ముగ్గురు మరణించారు.

పాశ్చర్ అంగారక పదార్థాలు ధ్రువిత కాంతిని ఏ విధంగా విచలనం చెందిస్తాయో అధ్యయనం చేసి "స్టీరియో కెమిస్ట్రీ" అనే కొత్త రసాయన శాస్త్రాన్ని రూపొందించారు. తరువాత తన పరిశోధనలను పులియడం (ఫెర్మెంటేషన్ ) వంటి అంశాలపై కొనసాగించి సూక్ష్మక్రిములపై అనాదిగా ఉన్న భావాలను ఖండించి కొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. ద్రక్షసారా (వైన్) వల్ల వచ్చే వ్యాధులు, నిల్వచేసే పద్ధతులు, వెనిగర్ తయారీ మొదలైన అనేక అంశాలపై కొత్త విషయాలు కనుగొన్నాడు.

రేబీస్ అనేది వైరస్ ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించలేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం యొక్క రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు.

కోళ్లకు వచ్చే కలరా వంటి పారుదు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు.

ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు.

పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. పాశ్చర్ సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హాక్ బహుమతిని 1895లో పొందాడు. రెండు సార్లు గుండె పోటు, తరువాత పక్షవాతం వచ్చినా జీవితాంతం పరిశోధన చేసి మానవాళికి వెలకట్టలేని సేవ చేసిన పాశ్చర్ 1895 సెప్టెంబరు 28న పరమపదించారు. లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన సెప్టెంబరు 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుపు కుంటారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల...**

# మహాకుంభమేళాకు భారీగా ఏర్పాట్లు

**ముఖ్య అతిథుల కోసం ప్రత్యేకంగా విభాగాలు**
**అడర్ టన్నెట్ డ్రోన్లతో ప్రమాదాల నివారణ చర్యలు**

అలహాబాద్ :



మహాకుంభమేళ.. 12 ఏళ్లకు నిర్వహించే వేడుక. సాధువులు, భక్తులు, పర్యాటకులు భారీగా కుంభమేళాకు తరలివస్తారు. ఈసారి 45 కోట్ల మంది రావచ్చనే అంచనాల మేరకు యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. .అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ఈ వేడుకను విజయవంతం చేసేందుకు ఈసారి విరివిగా ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు ఉత్తరప్రదేశ్ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేకంగా హైఎండ్ టెక్నాలజీని వాడుతున్నారు. అండర్ వాటర్ డ్రోన్లను అందుబాటులోకి తెస్తున్నారు. సీసీ కెమెరా నిఘా నేత్రాలు ఎటూ వుంటాయి. ఐతే ఈసారి సరికొత్తగా అండర్‌వాటర్ డ్రోన్లను వినియోగించబోతున్నారు. ట్రయిల్స్ కూడా నిర్వహించారు.ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే గుర్తించే వారిని కాపాడేలా అండర్ వాటర్ డ్రోన్లను వినియోగంలోకి తెస్తున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో పర్యాటకుల వసతి సహా భద్రత కోసం పకడ్బందీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తలెత్తకుండా .. మహాకుంభమేళ-2025ని విజయవంతం చేసేలా చర్యలు చేపడుతున్నారు అధికారులు.ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న మహా కుంభమేళా 2025 సందర్భంగా భారతదేశం నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అలాగే భారీ సంఖ్యలో సెలబ్రెటీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ మహా కుంభమేళాలో పాల్గొనే ప్రముఖులందరికీ ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడానికి, వారి బస, ఇతర ప్రోటోకాల్‌లకు సంబంధించిన సౌకర్యాలు కల్పించడానికి సన్నాహాలు చేయబడ్డాయి. మహాకుంభమేళా 2025 మొదటి ప్రధాన స్నానోత్సవం (పుష్య మాసం పౌర్ణమి) నుండి అంటే 13 జనవరి 2025న ప్రారంభమవుతుంది. చివరి ప్రధాన స్నానోత్సవం (మహాశివ రాత్రి) 26 ఫిబ్రవరి 2025న జరగనుంది. ఈ మహా కుంభమేళాను మొత్తం 45 రోజుల పాటు నిర్వహించనున్నారు.మహా కుంభమేళా జరిగే సమయంలో యాత్రికులు, పర్యాటకులు, భారతదేశం, విదేశాల నుంచి ప్రముఖులు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు వస్తారు. జాతర ప్రాంతంలో విశిష్ట/అతి విశిష్ట వ్యక్తుల రాక సమయంలో సౌలభ్యం కోసం, 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడిరది. ఇక్కడ అధికారులు, ఉద్యోగులు మొహరించనున్నారు. జాతరకు వచ్చే ప్రముఖుల ప్రోటోకాల్ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ స్థాయిలో ముగ్గురు అదనపు జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు డిప్యూటీ జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు నాయబ్ తహసీల్దార్లు, నలుగురు అకౌంటెంట్లను నియమించారు. దీనితో పాటు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను మొత్తం 25 సెక్టార్‌లలో సెక్టార్ మేజిస్ట్రేట్‌లుగా నియమించారు. వారు వారి సంబంధిత రంగాలలో ప్రోటోకాల్ ఏర్పాట్లను నిర్ధారిస్తారు. ప్రత్యేక ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారం మహా కుంభ మేళా -2025 సందర్భంగా 50 మంది టూరిస్ట్ గైడ్‌లను , ఇతర సహాయక సిబ్బందిని నియమించడం కూడా జరుగుతుంది. జాతరకు వచ్చే ప్రముఖులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు జాతర ప్రాంతంలో ఐదు చోట్ల 250 టెంట్ల సామర్థ్యంతో సర్క్యూట్ హౌస్ లను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే విశిష్ట, అతి విశిష్ట ప్రముఖుల సౌకర్యార్థం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 110 కాటేజీలతో కూడిన టెంట్ సిటీ, ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. 2200 కాటేజీలతో టెంట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. దీని బుకింగ్ ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ద్వారా చేయబడుతుంది. దీనిని వెబ్‌సైట్ ద్వారా నావిగేట్ చేయవచ్చు. నదిలో స్నానానికి ఘాట్ సిద్ధం చేయడమే కాదు.. జెట్టీ, మోటారు బోటు సౌకర్యం కల్పించనున్నారు. జాతర ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన మొత్తం 15 శాఖలు తమ సొంత శిబిరాలను నిర్మించుకున్నాయి, వీటిలో శాఖల అధికారులు రాక బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన మొత్తం 21 శాఖలు జాతర ప్రాంతంలో తమ సొంత శిబిరాలను ఏర్పాటు చేశాయి, అందులో డిపార్ట్‌మెంటల్ అధికారులు వచ్చే సమయంలో బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అంతేకాదు జిల్లా పరిపాలన అధికారులు ప్రయాగ్‌రాజ్‌లో అందుబాటులో ఉన్న 21 అతిథి గృహాలలో వీఐపీలు వసతి కోసం మొత్తం 314 గదులను ఏర్పాటు చేశారు.

## టిక్కెట్ల రేట్ల పెంపు సామాన్యులపై భారం కాదా?

### చిత్రపరిశ్రమ తీరుపై మండిపడ్డ సీపీఐ నారాయణ



**అమరావతి:**సాధారణంగా ప్రయోజనాత్మమైన సినిమాలు తీస్తే ప్రజలు ఆదరి స్తారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. మధ్యమధ్యలో మంచి సందేశాత్మక సినిమాల్కైనా ఒకోసారి ఆడకపోవడం కారణంగా నష్టాలు రావ డంతో నిర్మాతలు ముందుకు రావడంలేదని నారాయణ అన్నారు. వేలకోట్లు లాభా లు ఆర్జించే సినిమాలకు టిక్కెట్లు రేట్లు పెంచి సామాన్యులను గుల్ల చేయడాన్ని నారాయణ తప్పుపట్టారు. గురువారం విరిడియాతో మాట్లాడుతూ.. కొందరు నిర్మాతలు వందల కోట్లతో చిత్రాలు నిర్మించి, అధికంగా వసూలు చేసే నిమిత్తం ప్రేక్షకులపై భారం వేస్తున్నారని తెలిపారు. ఆ క్రమంలో బ్లాక్‌లో టికెట్లు అమ్మేం దుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అదే విధంగా ప్రభుత్వాల నుంచి ప్రోత్సా హాలు పొందుతూ కూడా ప్రభుత్వం అనుమతితోనే టికెట్ల ధరలు పెంచడానికి ప్రయత్నిస్తూ ఉంటారన్నారు. ఒకవైపు వేయి కోట్ల పెట్టుబడి పెట్టి రెండు వేల కోట్ల వసూళ్ళతో విజయం సాధించామని గర్వంతో ప్రకటించుకొనే ఈ భారీ చిత్ర నిర్మాతలకు అసలు ప్రాథమికంగా ప్రభుత్వాలు సహాయం చేయడమేమిటి అని ప్రశ్నించారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల: వేంకటేశ్వరస్వామిని మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, అమర్నాథ్ రెడ్డి దర్శించుకున్నారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఎటువంటి ఘర్షణలు లేకుండా శాంతియుతంగా, నిజాయితీగా జరగాలని శ్రీవారిని గతంలో కోరుకున్నట్లు గవర్నర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఆ దేవ దేవుడిని ప్రజలు ఎలా అయినా ప్రార్థించవచ్చని, ఆ స్వేచ్ఛ భగవంతుడు మనందరికీ ఇచ్చారని ఆయన అన్నారు. మహిళలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే నేరాలు చేయాలనుకునే వారి వెన్నులో వణుకు పుడుతుందని ఆయన చెప్పారు. తప్పు ఎవరు చేసినా కఠిన శిక్షలు విధిస్తేనే ఆడవారికి నిజమైన రక్షణ కల్పించిన వాళ్లమవుతామని గవర్నర్ చెప్పుకొచ్చారు. మరోవైపు జనవరి 10 నుంచి 19 వరకూ వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 6 నుంచి 10 గంటల వరకూ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించనున్నారు. ఆ తర్వాత భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. కోయిల్ ఆళ్వార్ నేపథ్యంలో 7వ తేదీన వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ ప్రకటించింది. దీంతో 6వ తేదీన ఎలాంటి సిఫారసు లేఖలను తీసుకోమని ఆలయ అధికారులు తెలిపారు.

# విశాఖ ఉక్కుపై మోడీ సవతితల్లి ప్రేమ

### తక్షణమే సెయిల్‌లో విలీనం చేయాలి - కర్నాటకపై ఉన్న ప్రేమ విశాఖపై లేదు - పిసిసి చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు




విజయవాడ, : విశాఖ ఉక్కును ఉద్ధరిస్తున్నామని కేంద్రం చెప్తున్నవన్నీ అసత్యాలేనని, స్టీల్ మీద కేంద్రానికి ఉండేది ఎన్నటికీ సవతి తల్లి ప్రేమనేనని పిసిసిచీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. మోడీకి కన్నడ ఉక్కు మీదున్న ప్రేమ ఆంధ్రుల హక్కు మీద లేదని తీవ్ర విమర్శలు చేశారు. విశాఖ స్టీల్ ను దివాలా తీయించే ఎత్తుగడలు సాగుతూనే ఉన్నాయని,- మోడీ సన్నిహితులకు పదో పరక కింద అమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రైవేటీకరణ లేదు అంటూనే రూపాయి సహాయం చేయకుండా ప్లాంట్ ను మూసేసే కుట్ర కేంద్రం చేస్తుందన్నారు. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ఊఆ కుమారస్వామి ప్రాతినిధ్యం వహించే రాష్ట్రంలో కర్ణాటక స్టీల్ ప్లాంట్ కి రూ.15వేల కోట్ల సహాయం అందించి ఆ స్టీల్ ప్లాంట్ ను బ్రతికించారని అన్నారు. కేవలం 243 మంది పనిచేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్రానికి.. 26 వేల మంది పనిచేసే విశాఖ స్టీల్ ను ఆదుకోవడానికి మనసు లేదని విమర్శించారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం ఉండే జెడిఎస్ రూ.15వేల కోట్లు నిధులు రాబట్టుకుంటే.. బిజెపికి ఊపిరి పోసిన టీడీపీ,- జనసేన పార్టీలు మోడీకి సలాం కొడుతున్నాయని.. 18 మంది ఎంపీలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ముడిసరుకు కొరతతో ఉత్పత్తి తగ్గిందని, - ప్లాంట్ దివాలా తీసే స్థాయిలో ఉందని, కేంద్రం తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. కార్మికులు 1400 రోజులుగా ఉద్యమాలు చేస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీతో మిట్టల్ స్టీల్ గురించి చర్చ చేస్తున్నారని మండిపడ్డారు. -వైజాగ్ స్టీల్ కు కేంద్రం నిధులు ఇవ్వాలని.. ప్లాంట్ ను సెయిల్‌లో వెంటనే విలీనం చేయాలని డిమాండ్ చేశారు. 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి ప్రారంభించి.. భవిష్యత్తులో 20 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెంచాలని సూచించారు. - ఇవి సాధించడం చేతకాకపోతే వెంటనే ఔఆం భాగస్వామ్యం నుంచి టీడీపీ, జనసేనలు తప్పుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ ఛార్జీల పాపం జగన్‌దే

### జెన్‌కోను సర్వనాశనం చేసారు - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి



**అమరావతి:** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ హయాంలోనే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఏపీ జెన్‌కో) సర్వనాశనం అయ్యిం దని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిప డ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై జగన్ ధర్నాకు పిలుపుని చ్చారని ఆయన విమర్శించారు. ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ రెడ్డిదే అని, సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయని ఆయన ఎద్దేవా చేశారు. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ ఈఆర్సీని కోరారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. 'తుగ్లక్ చర్యల్లో వైఎస్ జగన్ మరో మైలురాయి దాటారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారు. ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే. సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి. పీపీఏల రద్దు, సోలార్, విండ్ పెట్టుబడిదా రులను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం అయ్యారు. జగన్ హయాంలోనే ఏపీ జెన్కో సర్వనాశనం అయ్యింది. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ ఈఆర్సీని కోరారు. నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి ప్రభుత్వంపై ఆరోప ణలు చేస్తున్నారు. జగన్ హయాంలోనే వసూళ్లకు డిస్కంలు అనుమతి కోరాయి. వాయిదా వేస్తూ కమిషన్ ముగిసే మూడు రోజుల ముందు గా వసూళ్లకు ఆదేశాలు ఇచ్చారు' అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

## 10 నుండి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనం

### వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక కౌంటర్ల ద్వారా టిక్కెట్ల విక్రయం



**తిరుమల:** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుండి 1.20 లక్షల టోకెన్లు భక్తులకు జారీ చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు. తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, ఇందిరా మైదానం , శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎంఆర్ పల్లి స్కూల్‌లతో పాటు తిరుమలలో బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుమల స్థానికుల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ జేఈవో గౌతమి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, తదితర టీటీడీ అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

### పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సింధు దంపతులు

**తిరుమల:** భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతి లోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మ వారిని దర్శించుకు న్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరా బాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు-దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.

# మొరాయిస్తున్న సర్వర్...

## అధికారులకు తప్పని తిప్పలు

- ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సాంకేతిక సమస్యలు
- పట్టణాలలో సర్వర్ మోరాయింపులు... ఇక పల్లెల్లో అంతే సంగతి...
- యాప్‌లో కొందరివి అప్లోడ్ కానీ వైనం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులు



**కోదాడ, డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఇందులో భాగంగా సర్కారు చేపట్టిన ఇంటింటి సర్వేకు కొన్ని ఆటంకాలు ఎదురవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యతో సర్వే ఆగిపోతుంటే.. పట్టణాల్లో సర్వర్ మొరాయిస్తుండటంతో సర్వే సాఫీగా జరగడం లేదు. ఈ నేపథ్యంలో సర్వే యాప్ అప్‌డేట్ అయిన తర్వాత సర్వేయర్లు మరిన్ని ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రోజుకు ఒక్కో సర్వేయర్ సుమారు 40 కుటుంబాల వరకు సర్వే చేయగా.. ప్రస్తుతం సాంకేతిక సమస్యలతో 20 కుటుంబాల వివరాలు నమోదు చేయడమే పెద్ద సవాల్గా మారింది.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపునకు సర్వేయర్లు నేరుగా అర్హుల ఇంటికి వెళ్లి సర్వే చేస్తున్న నేపథ్యంలో యాప్లో సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో సర్వేయర్లు తలలు పట్టుకుని తిప్పలు పడుతున్నారు. ఈనెల 25లోపు సూర్యాపేట జిల్లాల్లో సర్వే పూర్తిచేస్తామని ప్రకటించిన అధికారులు, ప్రస్తుతం యాప్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులతో గడువు పెంచాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల కోసం చేపట్టిన సర్వే యాప్లో 14 కాలమ్స్ నింపాలి. మొదట అన్ని ప్రశ్నలకు సమాధానాలు పూరించాలి. సొంత ఇంట్లో ఉంటున్నారా ? అద్దె ఇంట్లో ఉంటున్నారా ? వంటి వివరాలను పొందుపరచాలి. ప్రస్తుతం అర్హులు ఉంటున్న ఇంటి ఫోటోలతోపాటు ఖాళీ స్థలం ఉంటే వాటికి సంబంధించి పత్రాలను యాప్లో అప్లోడ్ చేయాలి.ఒక్కో ఇంటి వద్ద గంటల కొద్దీ ఖాళీ స్థలం ఉందనే వివరాలు నమోదుచేశాక సంబంధిత వ్యక్తి పేరిట ఆ ఖాళీ జాగా ఉందా, ఇతర కుటుంబసభ్యుల పేరిట ఉందా అన్నది పూరించాలి. ఈ మేరకు డాక్యుమెంట్ వివరాలు నమోదు చేయడంతోపాటు కరెంట్ బిల్లు నిక్షిప్తపరచాలి. స్థలం ఫోటో దానికి సంబంధించి పత్రాలు పొందుపరచాలి. చివరిగా సర్వే రిమార్క్లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులా కాదా అన్నది నింపాలి. అయితే ఈ నేపథ్యంలో అనేకసార్లు యాప్లో సర్వర్ మొరాయిస్తుండటంతో సర్వే ముందుకు సాగటం లేదు. దీంతో సర్వేయర్లు ఒక్కో ఇంటి వద్ద గంటల కొద్దీ ఉండాల్సి వస్తోంది. కొన్నిచోట్ల అయితే అర్హులే అందుబాటులో ఉండటం లేదు.

**- ప్రజాపాలనలో 3,09,068 మంది దరఖాస్తులు.. తొలి విడతలో 14,000 ఇండ్లు**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తులను స్వీకరించింది. జిల్లాలో దాదాపు 3,09,068 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో గ్రామీణ ప్రాంతంలో 2,50,684 మంది, అర్బన్ ప్రాంతంలో 58,378 మంది ఉన్నారు. ఈ పథకం కింద పూర్తి రాయితీతో రూ.5 లక్షలు మంజూరు చేయనుంది. నిర్మాణ దశలనుబట్టి బిల్లు విడుదల చేస్తారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఏడాదికి 3,500 ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ లెక్కన జిల్లాలో ఉన్న సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజుర్నగర్ నియోజకవర్గాలకు 3,500 చొప్పున 14,000 ఇండ్లు మంజూరు కానున్నాయి. ఇదిలా వుండగా ఇటివలే ప్రత్యేక యాప్ ద్వారా ఇంటింటికి అధికారులు సర్వే చేస్తున్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి యాప్లోకి అప్లోడ్ చేస్తున్నారు. కాగా ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న కొందరివి యాప్లో కనిపించకపోవడంతో లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. తమ దరఖాస్తులను ప్రజాపాలనలో సరిగ్గా అప్లోడ్ చేయక పోవడంతో తాము అర్హులైనప్పటికి నష్ట పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో ఎక్కడా కూడా హెల్ప్ సెంటర్లు పెట్టక పోవడంతో పాటు తిరిగి దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయక పోవడంతో లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు.

**అప్లోడ్‌లో పాలతో లబ్దిదారుల అవస్థలు..**

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగాఅమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అప్లికేషన్ల అప్లోడ్ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. దరఖాస్తు చేసిన వారిలో కొందరి వివరాలు ఇంకా సిస్టమ్లో నమోదు కాకపోవడంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పథకానికి పెద్ద సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. అయితే, తగిన పత్రాల సక్రమ అప్లోడ్ లేకపోవడం, సాంకేతిక లోపాలు, స్థానిక అధికారుల నిర్లక్ష్యం వంటి కారణాల వల్ల కొన్ని దరఖాస్తులు ఇంకా డేటాబేస్లో నమోదు కాలేదని తెలుస్తోంది. ఒక లబ్ధిదారుడు మాట్లాడుతూ, "మేము అన్ని పత్రాలు సమర్పించాము. కానీ అప్లోడ్ కాలేదని అంటున్నారు. ఇప్పుడు మేము పథకం లబ్దిని పొందలేకపోతున్నాం. ఇది మా లాంటి పేదలకు నష్టం," అని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కుటుంబాలు పథకానికి అర్హత పొందినా, వారి వివరాలు సిస్టమ్లో లేకపోవడంతో పథకం ప్రయోజనాలను పొందలేక పోతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది.గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యతో సర్వే ఆగిపోతుంటే.. పట్టణాల్లో సర్వర్ మొరాయిస్తుండటంతో సర్వే సాఫీగా జరగడం లేదు. ప్రస్తుతం సాంకేతిక సమస్యలతో ఒక్క రోజులో మూడు, నాలుగు కుటుంబాల వివరాలు నమోదు చేయడమే పెద్ద సవాల్? గా మారింది. లబ్దిదారుల గుర్తింపునకు సర్వేయర్లు నేరుగా అర్హుల ఇంటికి వెళ్లి సర్వే చేస్తున్న నేపథ్యంలో యాప్ లో సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రధానంగా ప్రభుత్వం సర్వే కోసం ప్రత్యేకంగా ట్యాబ్ లు ఇవ్వకుండా సర్వేయర్ల మొబైల్ ఫోన్ లలోనే యాప్ లింక్ ను డౌన్లోడ్ చేయించారు. దీంతో సర్వేయర్లు తలలు పట్టుకుని తిప్పలు పడుతున్నారు. సర్వే చేస్తున్న సమయంలో ఫోన్ రింగ్ కాగానే ఒక్కక్కసారి సర్వర్ ప్రాబ్లమ్ తో ఆరోజు మొత్తం కూడా సర్వే కానీ పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో నెలకొంది. కాగా ఈనెల చివరి వరకు సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన విషయం తెల్సిందే. మరి ఈ క్రమంలో జిల్లాల్లో ఈనెల చివరి వరకు సర్వే పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్న అధికారులకు, ప్రస్తుతం యాప్‌తో ఎదుర్కొంటున్న ఇబ్బందులతో గడువు పెంచాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

**అధికారుల అత్యుత్సాహం....**

ఇదిలా ఉండగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ శాతం ఆ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు సర్వే చేపడుతున్నారు. ఇదే అదునుగా భావించి ఇంటి పన్ను చెల్లిస్తేనే సర్వే చేస్తామంటూ పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రానికి చెందిన పలువురు గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు.కొన్ని గ్రామాలలో అధికారులు సర్వే చేయకుండా సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందితో సర్వే చేయిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మరింత గడువు పెంచాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## జగన్ అవినీతితో లక్షా 29 వేల కోట్లు విద్యుత్ భారం

- విద్యుత్ ఛార్జీల పెంపు భారం జగన్‌దే
- ఐదేళ్ల పాపాలను మోస్తున్న సిఎం చంద్రబాబు
- జగన్ తీరుపై మండిపడ్డ వర్ల రామయ్య



అమరావతి : జగన్ రెడ్డి ఐదేళ్ల పాలన అంతా అవినీతిమయమని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మరోసారి మండిపడ్డారు. గురువారం అమరావతిలో వర్ల రామయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలన పాపాలను బాబు మోస్తున్నారని అభివర్ణించారు. ఆయన మాట్లాడే ప్రతి మాట అబద్దాల మూట అని పేర్కొన్నారు. వైఎస్ జగన్ అవినీతి వలన ప్రజలపై రూ. లక్షా 29 వేల కోట్లు విద్యుత్ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యుత్ ఛార్జీల పెంపు పాపం.. జగన్ రెడ్డిదేనని ఆయన స్పష్టం చేశారు. దీనిపై చర్చకు వచ్చే ధైర్యం ఉందా? అంటూ వైఎస్ జగన్‌కు వర్ల రామయ్య సవాల్ విసిరారు. వైఎస్ జగన్ ధర్నా చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై వర్ల రామయ్య మండిపడ్డారు. ఎవరి మీద ధర్నా చేస్తావు నువ్వు అంటూ జగన్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. మీరు చేసిన అవినీతి పరిపాలన మీద ధర్నా చేసుకుంటావా? అంటూ వైసీపీ అధినేతను ఈ సందర్భంగా నిలదీశారు. మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసారెడ్డికి చెందిన నాసిరకం బొగ్గు కొనుగోళ్ల వలనే జన్ కో ఎ÷-లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని గుర్తు చేశారు. మొత్తంగా 1,29,503 కోట్ల నష్టంతో.. నేడు ప్రజలపై ఈ విద్యుత్ భారం పడిందన్నారు. మీ పాలనలో ఏదైనా ఒక్క కొత్త విద్యుత్ ఎ÷-లాంట్ ప్రారంభించారా? అంటూ జగన్ రెడ్డిని బల్లగుద్ది మరి ప్రశ్నించారు. విద్యుత్ వెలుగులకు ఆద్యుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడని ఈ సందర్బంగా వర్ల రామయ్య గుర్తు చేశారు. 1995 ? 2024 చంద్రబాబు పాలనలో 5 మెగావాట్ల విద్యుత్ ఉత్తత్పిని పెంచారన్నారు. అలాగే రాష్ట్ర విభజన అనంతరం అంటే.. 2014 -2019లో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 9,463 మెగావాట్లు పెంచారని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో చంద్రబాబు పెంచిన విద్యుత్ ఉత్పత్తే 15 వేల మెగావాట్లని ఈ సందర్భంగా వర్ల రామయ్య వివరించారు. రాష్ట వ్యాప్తంగా 21 లక్షల వీధి దీపాలను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని తెలిపారు. మీ ఐదేళ్ల పాలనలో ఒక్క వీధి దీపమైన పెట్టారా? దీనిపై బహిరంగ చర్చకు వస్తారా? అంటూ మరోసారి జగన్ రెడ్డికి వర్ల రామయ్య సూటిగా సవాల్ విసిరారు. 1998లో ఏపీలో విద్యుత్ సంస్కరణల చట్టం తీసుకు వచ్చిందే చంద్రబాబు నాయుడన్నారు. అయితే మీ పాపాన్ని నాడు ఏసు ప్రభువు శిలువ మోసినట్లు నేడు చంద్రబాబు మోస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో.. మీరు తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. నాడు మీరు మార్కెట్‌లో విచ్చలవిడిగా విద్యుత్ కొనుగోళ్లు చేసి 2022-23లో రూ. 6,072 కోట్లు, 2023-24 లో రూ. 9,412 కోట్లు ప్రజలపై భారం మోపింది.. మీరు కాదా జగన్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మీ పాపం కాదని చెప్పే ధైర్యం మీకు ఉందా? అని వైసీపీ అధినేతను ఆయన ప్రశ్నించారు. ఇక మాజీ మంత్రి ఆర్కే రోజా సైతం.. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌రెడ్డిని బిజినెస్ మ్యాన్, ఫ్యామిలీ మ్యాన్‌గా సక్సెస్ అయ్యారంటూ చేసిన వ్యాఖ్యలపై వర్ల రామయ్య తనదైన శైలిలో స్పందించారు. అవునండి వైఎస్ జగన్ మంచి బిజినెస్ చేసి రూ. 43 వేల కోట్ల ప్రజాధనం కొట్టేశారని సీబీఐ సైతం చెప్పిందని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. తల్లిని, చెల్లిని, బాబాయి కూతుర్ని, బాబాయిని, బామ్మర్ధులను కాదన్న ఈయన ఏ విధంగా ఫ్యామిలీ మెన్ ? అంటూ ఆర్కే రోజా చేసిన వ్యాఖ్యలపై సందేహం వ్యక్తం చేశారు. ఫ్యామిలీ అంటే జగన్ రెడ్డి, ఆయన భార్య భారతీ రెడ్డిగారేనా? అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఫ్యామిలీ అంటే చంద్రబాబు ఫ్యామిలా ఉండాలని వర్ల రామయ్య ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు సూచించారు.

## బంగాళాఖాతంలో బలహీనపడ్డ అల్పపీడనం

### ఉపరితల ఆవర్తనంతో ఈదురుగాలుల ప్రభావం

**విశాఖపట్టణం:**బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. బలహీనపడి అల్పపీడనంగా మారిందని విశాఖ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో 1.5 కి.మీ. మేర ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు పేర్కొన్నారు. అల్పపీడన ప్రభావంతో తీరం వెంబడి గంటకు 65 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని పోర్టుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. వచ్చే 24 గంటలు నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొన్నారు. రానున్న రెండ్రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అల్పపీడనం బలహీనపడినట్టు వాతావరణ శాఖాధికారులు ప్రకటించారు. ఇది ప్రస్తుతానికి బలహీనపడి ఉపరితల ఆవర్తనంగా కొనసాగుతున్నట్టు పేర్కొన్నారు. 24 గంటల్లో ఇది మరింత బలహీనపడబోతోందని తెలిపారు. దీని ప్రభావం ఇంకా తెలుగు రాష్ట్రాలపై ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం కూడా వర్షాలు కురుస్తాయని చెప్పింది. వర్షాలతోపాటు ఈదురుగాలులు వీస్తాయని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచనలు చేసింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు వాతావరణం చాలా కూల్‌గా ఉంది. అక్కడక్కడ చిరుజల్లులు పడుతున్నాయి. వ్యవసాయ పనులకు ఆటంకం కలిగిస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో పరిస్థితి దారుణంగా ఉంది. ఇక్కడ మోస్తరు వర్షాలతోపాటు గంటలకు 65 కిలోమీటర్ల వేగంతో గాలులు కూడా వీస్తున్నాయి. ముందుజాగ్రత్తగా అన్ని పోర్టుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు అధికారులు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. డిసెంబర్ 27 శుక్రవారం నాడు ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్,అన్నమయ్య , చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాలలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణపై కూడా ఉపరితల ఆవర్తనం ప్రభావం గట్టిగానే ఉంది. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో చిరుజల్లులు పడుతున్నాయి. మరో నాలుగు రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖాధికారులు హెచ్చరిస్తున్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఉమ్మడి ఖమ్మం జిల్లా

శుక్రవారం । తెలంగాణ
27 డిసెంబర్ 2024
www.ninadam.co.in

### జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు

# పోలూరు రాముకు ఘన సత్కారం



**ఖమ్మం, డిసెంబర్26( నినాదం న్యూస్):** హైదరాబాద్ రవీంద్రభారతి లో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలూరు రామును రాష్ట్ర కమిటీ నుండి సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ వారి సౌజన్యంతో తెలంగాణ భాష సంస్కృతి శాఖ వారు సహకారంతో పెద్దల సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది . తాను జానపద కళాకారుల సంఘానికి చేస్తున్నటువంటి సేవలను గుర్తించి ఈ సత్కారం చేయడం జరిగింది అని పేర్కొన్నారు . ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కె.వి.రమణాచారి , సారేపల్లి ఫౌండేషన్ అధినేత పారిశ్రామిక వ్యక్తి కొండలరావు , తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల , సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు శ్రీమతి అలేఖ్య , తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి లింగయ్య , అదేవిధంగా 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరూ కార్యక్రమాలు పాల్గొని సత్కరించడం జరిగిందని తెలియపరిచారు.

# వైరా బస్టాండ్‌లో 60 వేలు నగదు చోరీ

- **నిరుపయోగంగా సీసీ కెమెరాలు**





**వైరా డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో జేబుదొంగల హల్చల్ చేసి ముగ్గురు ప్రయాణికుల వద్ద బ్యాగులు కట్ చేసి 60 వేల రూపాయలు నగదు చోరీ చేశారు వైరా ఆర్టీసీ బస్టాండ్ లో కొనిజర్ల మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన అడపా రంగనాయకులు ఖమ్మం వైపు వెళ్లే బస్సు ఎక్కుతుండగా అతను వద్ద ఉన్న 54 వేల రూపాయల నగదు వైరా మండలం గండగలపాడు గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు జగ్గయ్యపేట బస్సు ఎక్కుతుండగా జేబు దొంగలు చాకుతో బ్యాగులు కట్ చేసి ఎనిమిది వేల రూపాయల విలువైన బంగారం నగదును చోరీ చేశారు బస్సులో టికెట్లు కొట్టేందుకు బ్యాగులు చూసుకోగా ఆధార్ కార్డులతో సహా చోరీ కావడంతో వైరా పోలీసులకు ఫిర్యాదు చేశారు సంఘటన తెలుసుకున్న పోలీసులు వైరా ఆర్టీసీ బస్టాండ్ లో తనిఖీలు నిర్వహించారు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని కోరారు వైరా ఆర్టీసీ బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఉన్న అవి నిరుపయోగంగా మారాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు

### ఉమ్మనేని దుర్గారావుకు నివాళులర్పించిన

# చేసిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు



**ఖమ్మం, డిసెంబర్26 (నినాదం న్యూస్):** బొక్కల గడ్డ నివాసి ఉమ్మనేని దుర్గారావు మృతి పట్ల 48వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వారి పార్థివ దేహానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది. ఈ హృదయ విదారకమైన సంఘటనపై దిగ్భ్రాంతికి లోనై దిక్కుతోచని ఆ కుటుంబ సభ్యులకు అండగా దహన సంస్కరణ నిమిత్తం పదివేల రూపా యల ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మనోధైర్యాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘంటసాల గోపాల్, సీతారాములు, ఉమ్మనేని శంకరయ్య, నాగేశ్వరరావు, ఉమ్మనేని శీను, ఉమ్మనేని రామయ్య, ఉమ్మనేని కొండలు ఉమ్మనేని రామారావు నాగరాజు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం నేతలుగా బాలయ్యనగర్ వాసులకు ప్రాధాన్యం


- **రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా విడగొటి పార్వతి, కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శిగా ఈ నగేష్ ఎంపిక**
- **జాతీయ నేతల చేతుల మీదుగా నియామక పత్రాలు అందుజేత**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ కు చెందిన పలువురు వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులను వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ నేతలు రాష్ట్ర విభాగంలో ప్రాధాన్యమిచ్చి నియమించారు. వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘం అభ్యున్నతి కోసం పాటుపడే వారిని గుర్తించి పదవులకు ఎంపిక చేయడంతో పాటు నియామక పత్రాలను జాతీయ నేతలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఇడగోటి పార్వతిని నియమించారు. రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శిగా ఈ నగేష్ నియమించబడగా, సంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శిగా రేపాని శ్యాంసుందర్, గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంక్షేమ సంఘం యువత అధ్యక్షునిగా ఈ నాగరాజు (చిన్న) లను వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ముఖ్య నేతలు వేముల లక్ష్మణ్, గుంజ శ్రీనివాస్, వేముల తిరుమల దేవి, రాష్ట్ర ముఖ్య నేతలు కుంచపు రమా, శాతాల గోపాల్ లు సంయుక్తంగా కలిసి నియమిస్తూ వారికి నియామక పత్రాలను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ నేతలు మాట్లాడుతూ వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర నేతలుగా గుర్తింపబడిన సభ్యులందరూ నిరంతరము వడ్డెర సంఘం సభ్యుల అభ్యున్నతి కోసము కృషి చేయాలని సూచించారు. సంఘంలోని సభ్యులకి ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలిగిన సమన్వయంతో ఉండి జాతీయ నేతల సలహాలు సూచనలు పాటిస్తూ వారికి సహకరించాలన్నారు. అనంతరం రాష్ట్ర విభాగం నేతలుగా గుర్తించబడిన పార్వతీ, నగేష్, శ్యాంసుందర్, నాగరాజు (చిన్న) ల్లు మాట్లాడుతూ వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ నాయకులు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల అభ్యున్నతి కోసం నిరంతరము పాటుపడతామని, ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి వాటిని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ నేతల సూచనలు, సలహాలను తూచా తప్పకుండా పాటిస్తూ సంఘంలోని సభ్యుల అభ్యున్నతి కోసం హితోదికంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు వివరించారు.

### ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి జన్మదిన

# శుభాకాంక్షలు తెలిపిన కాలే యాదయ్య



**చేవెళ్ల డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా హైదారాబాద్ లోని తన నివాసంలో కలిసి, శాలువ వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.పాల్గొన్నారు. అనంతరం వారికి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డైట్‌కు మహార్దశ



- **మంత్రి తుమ్మల కృషితో విద్యార్థులకు ఉపయోగం**
- **8.62కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నేడు మంత్రి తుమ్మల శంకుస్థాపన**

**ఖమ్మం, డిసెంబర్26( నినాదం న్యూస్) :** జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని డైట్ కళాశాలకు మహార్దశ లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయి. రాష్ట్రంలోని రెండు కళాశాలలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హోదా లభించగా... అందులో ఖమ్మం నగరంలోని డైట్ కళాశాల ఒకటి. ఈ నేపథ్యంలో నిధులు తీసుకొచ్చి వాటిని అభివృద్ధి చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కంకణం కట్టుకున్నారనే చెప్పుకోవచ్చు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) ఖమ్మంలో 1990-91 సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. దీని ప్రధాన ఉద్దేశం జిల్లా స్థాయిలో విద్యా శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించటం కోసం నెలకొల్పారు. అప్పుడు టిటిసి కోర్సు ఒక సంవత్సరం గా ఉండేది 150 సీట్లు ఉండేవి. ఈ సంస్థ అప్పటి నుండి ఉపాధ్యాయ శిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చి, నాణ్యమైన విద్యావ్యవస్థను స్థాపించేందుకు దోహదపడింది.

1991లో, టేకులపల్లి గ్రామంలో కొత్త భవనాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ భవనాలు, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు, ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృఆద్ధి, విద్యా శిక్షణ, పరిశోధనలు మరియు ఆవిష్కరణలు అందించేందుకు ఉపయోగపడుతున్నాయి. 1990లో డైట్ గా నామకరణం జరిగింది. 2000 సంవత్సరంలో డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్సు అంటే డి. ఈ. డి కోర్సు మొదలైంది. ఇది రెండు సంవత్సరాల కోర్సు దీనిలో సీట్లు 100 అంటే మొదటి సంవత్సరం 100 రెండో సంవత్సరంలో 100 మంది విద్యార్థి ఉపాధ్యాయులతో 200 మంది విద్యార్థి ఉపాధ్యాయులు ఈ కళాశాల యందు విద్యార్థి ఉపాధ్యాయులుగా శిక్షణ పొందుతూ ఉన్నారు. తరువాత జరిగిన మార్పులలో 2014%-%15 విద్యా సంవత్సరంలో డీఎడ్ కోర్సు డి ఈ ఎల్ ఎడ్ కోర్సుగా మారింది అంటే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుగా రూపొందింది. ఈ కోర్సు నందు కూడా మొదటి సంవత్సరం 100 సీట్లు రెండవ సంవత్సరం 100 సీట్లు ఉన్నాయి. వీటిలో 50 సీట్లు తెలుగు మీడియం 50 సీట్లు ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కొరకు కేటాయించారు. ఈ కోర్సు అదే విధముగా కొనసాగుతూ ఉన్నది. ఈ భవనాలు విద్యా శిక్షణలో వృత్తి పూర్వ, వృత్యంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే ఒక ముఖ్య కేంద్రంగా మారాయి. కొత్త కోర్సులతో కొంత ఉప్యాధి ప్రస్తుతం డైట్‌లో డిఈడీ కోర్సు మాత్రమే నిర్వహిస్తుండగా... ఇక నుంచి సీఈఓతో డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సు కూడా రానున్నది. దీని ఆధారంగా అంగన్‌వాడి పిల్లలకు, ఎల్‌కెజీ పిల్లలకు బోధించేందుకు అవసరమైన టీచర్లు సన్నద్ధమవుతుంటారు. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు కూడా ఉపాధ్యాయులకు శిక్షణనివ్వనున్నారు.



**కల్పించనున్న సౌకర్యాలివే...**

డైట్ కళాశాల సీఈఓగా అభివృద్ధి చెందటంతో అదనపు తరగతి గదులు, లైబ్రరీ రూమ్ 1, కంప్యూటర్ రూమ్ 1, సెమినార్ హాల్, ల్యాబ్‌లు 2, స్పెషల్ ఎడ్యుకేషన్‌యూనిట్ 1, రీసెర్చ్ అండ్ ఎన్నివేషన్ సెంటర్ 1, ప్రహారీగోడ, ప్రస్తుతం ఉన్న డైట్ కళాశాలకు మరమ్మత్తులు చేపట్టనున్నారు. అదే విధంగా మరుగుదొడ్ల నిర్మాణం, ఉన్న వాటికి మరమ్మత్తులు చేపట్టనున్నారు. మంచినీరు సౌకర్యం, పార్కింగ్ సౌకర్యం, క్యాంటీన్ తదితర సౌకర్యాలు కల్పించనున్నారు.

**మంత్రి తుమ్మల కృషి..**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డైట్ కళాశాలకు నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ క్రమంలోనే 8.62కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా... వివిధ రకాల పనులు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సిద్ధం చేయగా.. నేడు ఆ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు శంకుస్థాపన చేయనున్నారు.

### సీపీఐ శత వసంతల

# వార్షికోత్సవ వేడుకలు

- **భారత గడ్డపై ఎర్రజెండాకు వందేళ్లు**
- **ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం**
- **త్యాగాలతోపునీతమైన చరిత్ర సీపీఐది**
- **జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య**



**ఆళ్లపల్లి డిసెంబర్ 26 నినాదం న్యూస్ :** ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూతు ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని, సిపిఐ శత వసంతల వార్షికోత్సవ వేడుకలను సిపిఐ మండల కార్యదర్శి గొగ్గెల కృష్ణయ్య అధ్యక్షతన మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో, మర్కోడులో ఘనంగా సిపిఐ గద్దెల వద్ద అరుణ పతాకాల జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించి తదనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మాట్లాడుతూ... కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉందన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మోకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐది అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100 ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మిక వర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు పగడయ్య, మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతరావు, మండల నాయకులు రేసు సురేందర్, కో ఆప్షన్ సభ్యులు రహీం, గుంతోజు శివ, మల్లేష్, నవీన్, నరేష్, తాటి ఎల్లయ్య, సూర్యనారాయణ, సమ్మయ్య, కాంతారావు, ఇమ్మానుయేలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల కారణంగా ఇద్దరు యువకులు బలి



**కొల్చారం డిసెంబర్ 26( నినాదం న్యూస్) :** బుధవారం సీఎం పర్యటన సందర్భంగా కిష్టాపూర్ నుండి మెదక్ వరకు ఏర్పాటు చేసిన భారీల ఫ్లెక్సీల కారణంగా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు నవీన్ ప్రసాద్ మృతి చెందారు సీఎం పర్యటన సందర్భంగా రోడ్డుకు ఇరువైపుల భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.. కిష్టాపూర్ వద్ద 11 కెవి విద్యుత్ వైర్ కిందనే ఓ ఫ్లెక్సీ పెట్టారు బుధవారం రాత్రి సుమారు 11:30 ప్రాంతంలో నవీన్ ప్రసాద్ మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఉన్న తమ పొలంలో వరి నారు లోకి అడవిపందులు రాకుండా నిప్పు పెట్టి రావడానికి వెళ్లి రోడ్డుపై ప్రమాదకరంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తగలడం తో షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గురువారం సాయంత్రం కిష్టాపూర్ గ్రామానికి సందర్శించి బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు గ్రామాలకు వెళ్లే దారిలో విద్యుత్ వైర్లకు దగ్గరగా ప్రమాదకరంగా ఫ్లెక్సీలు పెట్టడంతోనే యువకులు మరణించారని ఆరోపించారు ఇటీవల సంగతి హైదరాబాద్ ఘటనలో హీరో అల్లు అర్జున్ ను తప్పు పట్టిన సీఎం రేవంత్ రెడ్డి కిస్టాపూర్ ఘటనకు బాధ్యత వహించాలన్నారు. సంధ్యా థియేటర్ ఘటనలో బాధితులకు రెండు కోట్ల పరిహారం చెల్లించినట్లు కిష్టాపూర్ ఘటన బాధితులకు సైతం పరిహారం ఇవ్వాలన్నారు. మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ మెదక్ జిల్లా గ్రంథాలయాల చైర్మన్ చంద్ర గౌడ్, బిఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షుడు కోనాపురం సంతోష్ రావు, బిఆర్ఎస్ నాయకులు సంతోష్, కిష్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోదావరి, కాశీనాథ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అమల్లోకి రానున్న.. గ్రామ రెవెన్యూ వ్యవస్థ

- **జూనియర్ రెవెన్యూ అధికారుల నియమకానికి కసరత్తు**
- **28 నాటికి వివరాలు పంపేందుకు చర్యలు**
- **అర్హతల ఆధారముగా నియమకం**
- **వివరాల సేకరణలో అధికారులు**



**వైరా డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** గత టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీంతో గ్రామాలలో రైతులు..ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో పని చేసిన విలేజ్ రెవెన్యూ అధికారులను వివిధ శాఖలలో ప్రభుత్వం నియమించారు. ప్రస్తుతం వారు ఆయా శాఖలో కేటాయించిన విధులను నిర్వహిస్తున్నారు.గత టి ఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఓలను తొలగించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గ్రామ రెవెన్యూ వ్యవస్థను అమలు చేసేందుకు కసరత్తు చేస్తుంది.ప్రభుత్వానికి వీఆ ర్వోల సంఘాలు చేసిన విజ్ఞప్తుల మేరకు వెంటనే స్పందించిన ప్రభుత్వం తిరిగి గ్రామ రెవెన్యూ వ్యవస్థకు అంకురార్పణ చేయనుంది.ప్రస్తుతం వివిధ శాఖల పని చేస్తున్న వీఆర్వోలు అసంతృప్తిగా ఉన్నారు.తిరిగి తమను రెవెన్యూ వ్యవస్థలోనే కొనసాగిం చాలని కొంత కాలంగా చేస్తున్న విజ్ఞప్తులు ఆందోళనలకు ఫలితం దక్కుతుంది. ప్రభు త్వం నిర్ణయం మేరకు గతంలో వీఆర్వోలు..వీఆర్ఏలుగా పనిచేసిన వారి నుండి రె వెన్యూ శాఖ అధికారులు ఆప్షన్స్ కోరుతున్నారు.ఈనెల 28 నాటికి వివరాలన్నీ పం పాలని ఆదేశించడంతో జిల్లాస్థాయిలో అధికారులు వివరాలు సేకరణలో నిమగ్నమ య్యారు.గ్రామ రెవెన్యూ అధికారి..సర్వేయర్ గా పనిచేసేందుకు విల్లింగ్ చూపాలి.1 5 అంశాలతో కూడిన గూగుల్ ఫామ్ నింపాలని కలెక్టర్లకు సీసీఎల్ఏ ఆదేశాలు జారీ చేసింది.విద్యా అర్హతల ఆధారంగా రెవెన్యూ శాఖలోకి తీసుకునేలా సన్నాహాలు చే స్తున్నారు.ప్రధానంగా డిగ్రీ పూర్తి చేసిన వారిని ముందుగా తీసుకొని మిగిలిన వారిని ఏమి చేయాలని ఆలోచనలో ఉన్నారు.వివరాలను సేకరించి ఈనెల 28 నాటికి వివ రాలు పంపించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో 10,911 రెవె న్యూ గ్రామాలు ఉన్నాయి.సీసీఎల్ఏ ఆదేశాలు మేరకు పూర్తి వివరాలను వీఆర్వో.. వీఆర్ఏలు పంపాల్సి ఉంది. ప్రస్తుతం వారు ఎక్కడ పని చేస్తున్నారు..ఏ శాఖలో ప నిచేస్తున్నారు తదితర వివరాలను గూగుల్ ఫామ్ లో పేర్కొనాల్సి ఉంటుంది.విద్య అర్హతలను ప్రధానంగా పరిగణలోకి తీసుకొని అందుకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ముఖ్యంగా గణితం సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలు స్తుంది.డిగ్రీ పూర్తి చేసిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి..ఆ తర్వాత ఇంటర్ పూర్తి చేసిన వారు వివరాలను పరిశీలించనున్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ రెవె న్యూ వ్యవస్థను రద్దుచేసి బలహీనపరిచిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ రె వెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం 2024 ను శాసనసభలో ఆమోదం తెలిపిన నేపథ్యంలో అందుకు అ నుగుణంగా గ్రామాలలో రెవెన్యూ అధికారులను నియమిం చేందుకు నిర్ణయించింది. గతంలో వీఆర్ఏ.. వీఆర్వోలుగా పని చేసిన వారు విల్లింగ్ చూపుతూనే జూనియర్ రె వెన్యూ అధికారులుగా సర్వేయర్లుగా నియమించనున్నారు.గత ప్రభుత్వం రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిపోయిందని నియంత్రించాలని ఉద్దేశంతో వీఆర్వోల వ్యవస్థ ను రద్దు చేసిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో కొందరు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకు న్నారు.నేటికీ కోర్టుకు వెళ్లినవారు రెవిన్యూ శాఖలో కొనసాగుతున్నారు.మిగిలిన వా రు వివిధ శాఖల్లో జూనియర్ రికార్డ్ అసిస్టెంట్లు..సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న సంగతి తెలిసిందే.ప్రభుత్వం నిర్ణయాన్నిమెజార్టీ వీఆర్వోలు స్వాగతిస్తున్నారు. వీఆ ర్వోలు లేకపోవడంతో గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులపై భారం పడిన సంగతి చూస్తున్నాం.రెవెన్యూ కార్యక్రమాలను కొంతమేరకు పంచాయతీ కార్యదర్శులు ని ర్వహిస్తున్నారు.పంచాయతీ కార్యదర్శులకు రెవెన్యూ వ్యవహారాలపై అవగాహన లే కపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.రెవిన్యూ శాఖ నుండి జారీ చేయవల సిన పలు ధ్రువపత్రాలు పొందేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ క్రమంలో అర్హత కలిగిన వారు సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నారు.అన్ని కోణాలలో ప రిశీలించిన ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో తిరిగిగ్రామస్థాయిలో వీఆర్వోల వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించింది. కొద్దిరోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏమైనాప్పటికీ గ్రామాల్లో రెవిన్యూ వ్యవస్థ ఏళ్ల తరబడి కొనసాగుతుంది. గ్రామ స్థా యిలో రికార్డులకు సంబంధించిన వివరాలు తెలుసుకోవాలంటే రెవెన్యూ వ్యవస్థ అ %శీ%దుబాటులో ఉండాలి. విఆర్ఓల తొలగించిన తరువాత గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ అధ్వానంగా తయారైంది.ప్రభుత్వం నిర్ణయంతో తిరిగి గాడిలో పడనుంది.



# దేవుని ఆలయం పై రాజకీయం ఎందుకు...?

- నిర్మాణం పూర్తయ్యాక టీటీడీ లేదా ఎండోమెంట్ కి మేమే అప్పగిస్తాం
- ఇది ఒక్క వ్యక్తి యొక్క ఆస్తి కాదు,ప్రజల ఆస్తి
- మేము భక్తునిగా భగవంతుడి సేవకులం మాత్రమే.
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి




**భూపాలపల్లి,డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** మంజూరు నగర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సమీపంలో నిర్మాణ దశలో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం పై రాజకీయం ఎందుకు చేస్తున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ లీడర్ గండ్ర వెంకటరమణ రెడ్డి ప్రశ్నించారు. గురువారం దేవాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... మంజూరు నగర్ నందు లోక కళ్యాణం కొరకు, భక్తుల దర్శనార్థం సంవత్సర కాలంలోనే శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించి, మూల విరాట్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రతిష్టించుకున్నామని చెప్పారు.ఈ సంవత్సర కాలంలో తిరుమల తిరుపతి లో స్వామి వారికి జరుగుతున్న కైకార్యాలను ఏ లోటూ లేకుండా ప్రతి రోజూ ఇక్కడి దేవాలయంలో సైతం నిర్వహిస్తున్నా మన్నారు. ఈ ఆలయంలో రాజ గోపురం, ఉత్తర ద్వారం, యాగశాల,చుట్టూ ప్రహరీ గోడ, పాకశాల నిర్మాణం పనులు చేయాల్సి ఉందని,ఇప్పటికే కొంత మెటీరియల్ కూడా వచ్చిందని పేర్కొన్నారు. వేరే ఆలయం దగ్గర నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ఇక్కడి ఆలయ నిర్మాణ శిల్పులు అక్కడికి వెళ్ళడం జరిగిందని,మళ్ళీ సంక్రాంతి వరకు ఇక్కడ మిగిలిన నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు కొంచెం సమయం పడుతుందన్నారు.ఈ ఆలయాన్ని ఎండోమెంట్ కు అప్పగించాలని స్థానిక శాసనసభ్యులు సదరు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసిందని, అయితే ఆలయానికి సంబంధించి కొన్ని పనులు జరుగుతున్నటువంటి నేపథ్యంలో పనులు పూర్తయిన తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానం వారికి ఆలయ నిర్వహణ బాధ్యతలు అప్పగించే ఆలోచన ఉందని అన్నారు.ఒకవేల కుదరకపోతే ఎండోమెంట్ కే అప్పగిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా అధికారమనేది శాశ్వతం కాదని దేవుని ఆశీర్వాదం, ప్రజల నిర్ణయం మేరకు ఉంటుందన్నారు. ఆలయాన్ని తను కమిట్మెంట్తో కట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఆలయం పూర్తి అయ్యేంత వరకు కొంత సమయం ఇవ్వాలని గుడికి సంబంధించి తన వ్యవహార శైలి ఈ విధంగానే కొనసాగిస్తామని అనుకుంటే వారి విచక్షణకు వదిలేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
ములుగు జిల్లా కేంద్రంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి విశ్వబ్రాహ్మణులు భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిచారు. గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలక తుర్తి రాజన్న ఆధ్వర్యంలో కోత్త పోలీస్ స్టేషన్ సమీపంలో నూతన ఆలయ నిర్మాణ పనులకు అంకురార్పణ చేశారు. ఆధ్యాత్మిక యాత్రను ప్రారంభించి, కాలజ్ఞానిగా పేరుగాంచిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి జిల్లాలోని విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేద పండితుల చేతుల మీదుగా వేద మంత్రల నడమ ఆలయ ప్రథమ పూజ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణులు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. విశ్వబ్రాహ్మణుల జాతి ఐక్యతను చాటుకుని ఆలయ నిర్మాణంలో తమ వంతు పాత్రను పంచుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బస్వోజు మహేష్, కడివెండి వీరాచారి, కాగితపు శ్రీనివాస్, రేసోజు శ్రీదర్, రేసోజు జ్ఞానేశ్వర్, రాపాక రమేష్, శ్రీలమంతుల నర్సంహచారి, మొగులోజు రమేష్, కందోజు భవన్ నారయణ రుద్రోజు ఆనంద్, రుద్రోజు వంశీ, రమేష్ ఎలకతుర్తి శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ ప్రారంభం

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**



గోవిందరావుపేట మండల పసర గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ముకుంద ఇంధన్ గ్యాస్ ఏజెన్సీని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజలు ఇంధన్ గ్యాస్ ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని, ప్రతి ఇంటికి నూతన గ్యాస్ కనెక్షన్ 3500/-లకే సిలిండర్, రెగ్యులేటర్, సురక్ష పైపులు అందించనున్నారని, ప్రతి ఇంట ఇంధన్ గ్యాస్ ఏజెన్సీ కనెక్షన్ పెట్టించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జ వెంకన్న, సీనియర్ నాయకులు సూరపనేని సాయిబాబు, పెండెం శ్రీకాంత్, జంపాల చంద్రశేఖర్, చింత క్రాంతి, గౌంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, పంగ శ్రీను, పత్తిరి మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

## హేమాచలుని శాంతి కళ్యాణం

**మంగపేట, డిసెంబర్ 26 ( నినాదం న్యూస్ ) :**



రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానంలో గురువారం స్వామి వారి శాంతి కళ్యాణం (మాస కళ్యా ణం ) నిర్వహించారు . లక్ష్మీ నృసింహస్వామి తిరు నక్షత్రం ( జన్మ నక్షత్రం ) స్వాతి నక్షత్రం . దీంతో ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజు స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహిస్తారు . గురువారం ఉదయం ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, అర్చకులు కైంకర్యం రాఘవచార్యులు , ముక్కామల రాజశేఖరశర్మ , సహాయ అర్చకులు కారంపూడి పవనకుమారాచార్యులు , ఈశ్వర్ చందు శర్మ , ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే దొంతి కృషితో పాఖాలకు గోదావరి జలాలు విడుదల

**నర్సంపేట, నినాదం న్యూస్ :**



ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి కృషితో గోదావరి జలాలు విడుదల చేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు అన్నారు. గోదావరి జలాలు పాఖాలకు చేరిన సందర్బంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జగన్ మోహన్ రెడ్డి, హరిబాబు మాట్లాడు తూ వేసంగి పంటకుగాను పూర్తి ఆయకట్టుకు నీరందించాలనే కృతనిశ్చయంతో ఉన్న నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవ చూపి పాఖాల సరస్సు కు గోదావరి జలాలు విడుదల చేయించారన్నారు. ఈ కార్ర్యమంలో నీటి పారుదల శాఖ డీఈ రమేష్ బాబు, ఏఈ రమేష్, మండల నాయకుడు వీరమనేని సాగర్ రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, రంగాపురం గ్రామపార్టి అధ్యక్షుడు పిండి కుమార్, ఐబీ సిబ్బంది పాల్గొన్నారు

## సాగు చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలే

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**




రైతులు సాగు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం అబ్బాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా సాగు నీరు, విత్తనాల చట్టం, పురుగు మందుల చట్టం , రైతుల సాగు చట్టాలు ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు. చట్టాలపై అవగాహన పెంచుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, డిఎల్ ఎస్ ఏ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్ డిసెంబర్ 26(నినాదం న్యూస్):**



భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాల సందర్భంగా గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని సిపిఐ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తారీఖున ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై ప్రజా పోరాటాల నిర్వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమానికి సిద్ధం కావాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్**




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
ప్రజాస్వామ్య పరిరక్షణకు మత రాజకీయాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికి 100 సంవత్సరాలు అవుతున్న క్రమంలో శతజయంతి ఉత్సవాల్లో బాగంగా గురువారం ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ నుండి జిల్లా వైద్యశాల వరకు ర్యాలీ నిర్వహించి మజీద్ సెంటర్లో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ 100 సంవత్సరాల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలను సాధించిందన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (సిపిఐ) పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడిందని, నాటి స్వతంత్ర ఉద్యమం నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు బ్రిటిష్ వాడితో దేశానికి స్వతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ నాటి నైజాంలకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ విముక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు.ఎన్ని శిరస్సులు నేలరాలిన కమ్యూనిజం ఉదయించెనో కమ్యూనిస్టు పార్టీకి కార్యకర్తలే కంచుకోటలు నాయకులే ప్రజాదరణ అని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పదవులు ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కడుపేద వాడికి అండగా కార్మిక ,కర్షక ,విద్యార్థి ,యువజన ,మహిళా , ఉద్యోగ , ఉపాధ్యాయ, రచయితలు ,కళలు, కళారంగం, శాస్త్ర సాంకేతిక రంగాలు, పత్రికా మీడియా రంగాలు ఏర్పాటు చేసి దేశ అభివృద్ధిలో దేశ ప్రజల సంక్షేమంలో సిపిఐ పాత్ర మరువలేనిదన్నారు. పెట్టుబడి దారి సామ్రాజ్యంలో కమ్యూనిస్టులకు కొద్దిగా ఒడి దిడుకులు అవాంతరాలు కలిగినా అంతిమ ఫలితం సోషలిజమే ప్రజలకు ప్రత్యామ్నాయమన్నారు. 100 ఏళ్లుగా ఎర్ర జెండాను మోస్తున్న వీరులకు వారి కుటుంబాలకు, వీర మరణం పొందిన అమరులకు కష్టాలు కన్నీళ్లు ఎన్నో త్యాగాలుతో పార్టీని కాపాడుతున్న ప్రతి కమ్యూనిస్టు ముద్దు బిడ్డలకు ఈ సందర్బంగా జోహర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు యండి అంజద్ పాష,సిపిఐ ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి,వెంకటాపూర్ మండల కార్యదర్శులు ముత్యాల రాజు, బండి నర్సయ్య, వడి సారయ్య, బండారి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంజం కొమురయ్య, జక్కుల అయిలయ్య, ప్రజాసంఘాల నాయకులు, కొక్కుల రాజేందర్,తనుగుల రాజు, దాసరి సరోజన, జనగాం రజిత,లావుడ్య రామన్న,మ్రి స్వామి, రవి,తోట సంపత్,రొంటాల రమేష్, ఇనుముల భిక్షపతి, రఘు, పైడి, జక్కుల రాజు,దురిశెట్టి కిష్టయ్య,వడి సంపత్,నాగరాజు, మొగిలి శంకర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సామజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి



**చౌటుప్పల్ డిసెంబర్ 26 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో భాగంగా యాదవ సామజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని అఖిలభారత యాదవ మహాసభ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకటేష్ యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని యాదవ భవనంలో అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకటేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జనాభాలో 20 శాతం ఉన్న యాదవులకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం శూన్యం అని వాపోయారు. 0.5 శాతం 1శాతం ఉన్న సామాజిక వర్గాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వము మంత్రి పదవులు కట్టబెట్టిందని అన్నారు. 5నుంచి 6 మంత్రి పదవులు కట్టబెట్టడం ఇదెక్కడి సామాజిక న్యాయమని అన్నారు. ఎన్నికల ముందు అన్ని వర్గాలకు సమాన దృష్టితో చూస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పాడాలని అన్ని వర్గాలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని అధికారం వచ్చాక వాళ్ల సానుకూలుకే మంత్రి పదవులు ఇవ్వడం సామజిక న్యాయం కాదని తెలిపారు. ఇప్పటికైనా యాదవ సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇవ్వకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవ సామాజిక వర్గం తగిన గుణపాఠం చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, ఆవుల మల్లయ్య యాదవ్ మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రసాని సతీష్ యాదవ్, నల్ల గణేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేశ్ యాదవ్ నాయకులు గుండెబోయిన వేణు యాదవ్, సాయికిరణ్ యాదవ్, మహేష్ యాదవ్, దంటిక శంకర్ యాదవ్,నూనె రామచంద్రం యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ ఒకే మెనూ ఉండాలి



**చింతపల్లి ,డిసెంబరు 26 (నినాదం న్యూస్):** రెసిడెన్షియల్ గురుకులాల పాఠశాలలో మాదిరిగా అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఒకే రకమైన మెనూ ప్రకారం భోజనం అందించాలని నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏబీవీపీ 43వ తెలంగాణ రాష్ట్ర మహ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గురుకుల పాఠశాలల,హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల స్థితి గతులపై వివరించారు. రెసిడెన్షియల్ విద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా వారితో సమానంగా డైట్ చార్జీలు,కాస్మెటిక్ చార్జీలు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ సెమిరెసిడెన్సియల్ పాఠశాల లుగా మార్చాలని ఆయన సూచించారు.ఒకే తరహా భోజనం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అందించాలని కోరుతూ అన్ని పార్టీల ఎంఎల్ఏ లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చింతపల్లి, డిసెంబర్ 26(నినాదం న్యూస్):**
మండల కేంద్రంలోని జి.పి రెడ్డి పంక్షన్ హాల్ లో గురువారం జరిగిన వింజమూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరెకంటి పద్మ , జంగయ్య ల కుమార్తె సౌజన్య ,రవి కుమార్ల నిశ్చితార్థ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి లు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్,రమావత్ బిచ్య నాయక్,సిమర్ల శ్రీను కృష్ణ యాదవ్,నల్ల శంకర్,నాగిళ్ల బాలయ్య,మిడిదొడ్డి లక్ష్మయ్య,మిడిదొడ్డి యాదయ్య,నిమ్మ శంకరయ్య,ఆరెకంటి మురళి,ఆరెకంటి కుమార్,ఆరెకంటి భార్గవ్,ఆరెకంటి యాదయ్య,ఆరెకంటి కోటేష్,రవి,కర్నాటి లక్ష్మయ్య,కంబాలపల్లి రామకృష్ణ,పొలె చిన్నా,ఆరెకంటి పృథ్వి రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన శ్రీవిద్య ఎంటర్ ప్రైజెస్ను ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట అంగడి రోడ్డు నందు దెబ్బ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విద్యఎంటర్ ప్రైజెస్ దుఖానం ను గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్,నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం రామానంద్, ఓర్సు తిరుపతి, తోకల శ్రీనివాస్ రెడ్డి, పాలాయి రవి, రామగోని శ్రీనివాస్, కార్యకర్తలు, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, వేముల కట్టస్వామి గౌడ్, బైరి నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**హన్మకొండ , డిసెంబరు 26(నినాదం న్యూస్ ) :**
చుంచు అరవిండ్ - నాగలక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా యువ నేతాజీ పౌండేషన్ అద్వర్యంలో న్యూ శాయంపేట బస్తీ బడిలో అన్నదానం నిర్వంహించారు. హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామానికి చెందిన చుంచు భాగ్యలక్ష్మి - వెంకటయ్య దంపతుల కుమారుడు కోడలు చుంచు అరవిండ్ - నాగలక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా చుంచు అరవిండ్ - నాగలక్ష్మి దంపతుల సహకారంతో న్యూ శాయంపేట బస్తీబడి ఉన్న వారికి 368వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచు దేవరాజ్, సంధ్య, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు



**కడం డిసెంబరు 26 (నినాదం న్యూస్ ) :**
కడం మండలంలోని చిన్న క్యాంపు గ్రామానికి చెందిన బొంగోని చంద్రశేఖర్ గౌడ్ కొద్ది రోజుల క్రితం వృత్తిరీత్యా కల్లు తీస్తుండగా ఈత చెట్టు పైనుండి పడి కాలు విరిగి తీవ్రగాయాల పాలయ్యాడు.కాగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ పులువురు గాయాల పాలైన చంద్రశేఖర్ గౌడ్ ను పరామర్శించారు.ఈ సందర్భంగా అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుడు చంద్రశేఖర్ గౌడ్ ఈత చెట్టుమీద నుండి పడి కాలు విరిగి వృత్తిని చేసుకోకుండా తీవ్ర గాయాలు పాలైన చెంద్రశేఖర్ గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, మోకుదెబ్బ జిల్లా నాయకులు బొంగోని రాజేందర్ గౌడ్,పోడేటి మల్లేష్ గౌడ్ ప్రణయ్ గౌడ్ ఉన్నారు.

## యువత కలలు కనాలి.. సాకారం చేసుకోవాలి




**మహేశ్వరం, డిసెంబర్ 26 ( నినాదం న్యూస్) :** యువత కలలు కొనాలి సహకారం చేసుకోవాలి ఏ బీచ్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిని కొనసాగించాలని హుజూర్ నగర్ బి సి వెల్ఫేర్ క్యాంపస్ విద్యార్థులతో కె ఎల్ ఆర్ అన్నారు. గురువారం యువత ఏదైనా సాధించాలంటే కలలు కనాలి, వాటిని సాకారం చేసుకునే దిశగా కష్టపడుతూ అడుగులు వేయాలని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం అనంతగిరి మహాత్మా జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో జరిగిన లీడ్ ఇండియా ప్రోగ్రాంలో పాల్గొన్నారు. బట్టీ మెథడ్ లో కాకుండా అవగాహన, అధ్యాయనం చేస్తూ ఒత్తిడి లేని చదువులు కొనసాగించాలని కేఎల్ఆర్ సూచించారు. అధ్యాపక బృందం సైతం మార్కుల కోసం కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారి అభ్యున్నతికి పాటుపడాలని కిచ్చెన్నగారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కెఎల్ఆర్ ట్రస్టు ద్వారా ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా నైపుణ్య తరగతులను అందిస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 1.20 లక్షల మంది విద్యార్థి, విద్యార్థినులకు లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా నైపుణ్య తరగతులు నిర్వహించారు. నిర్వాహకులు రంజిత్ సహా బీసీ వెల్ఫేర్ హాస్టల్ అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు.

### మాజీ ఎంపీ మందా జగన్నాథంను పరామర్శించిన

## మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథంను మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మందా జగన్నాథంను పరామర్శించిన వారిలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

### వివాహ వేడుకల్లో హాజరైన భగవాన్

## ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ కు చెందిన సభవత్ భూరి శ్రీను కుమారుడు సింధు - కళ్యాణ్ గురువారం చందంపేట మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ మానావాత్ తండా కు చెందిన బుజ్జి, శారద ధర్మా నాయక్ కూతురు సింధు స్వగృహాలో వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, రంగారెడ్డి జిల్లా జనసేన అధ్యక్షులు రవి నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సోమ్లా నాయక్, రామావత్ దశరథ్ నాయక్, నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ఉషా ముల్లపూడి హాస్పిటల్ హెచ్ ఏ ఎల్ కాలనీ వంగవీటి మోహనరంగా విగ్రహానికి, హెచ్ఎంటి పోచమ్మ టెంపుల్ వద్ద, ఎల్లమ్మబండ, కూకట్పల్లి టెంపుల్ బస్ స్టాప్ దగ్గర ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా విగ్రహానికి బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వసు, కమలాకర్, ఆంజనేయులు, రవికాంత్, మూర్తి, రవి, భాస్కర్, సత్యనారాయణ, భరత్, శ్రీనివాస్, వీరబాబు, ప్రసాద్, కాపు సోదరులు పాల్గొన్నారు.

## చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేసిన కార్పొరేటర్




**అల్వాల్, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** క్రిస్మస్ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి క్రైస్తవ సోదరులు కలిసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారువెంకటాపురంలోని ప్రేయర్ పవర్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ రైతు సహకార సంఘం చైర్మన్ దేశమంతా రెడ్డి, పాల్గొన్నారు

### మహిళల రక్షణ కోసం చట్టాల్లో

## మంచి మార్పులు వచ్చాయి : సీఐ శ్రీనివాస్ గౌడ్



**చేవెళ్ల డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** ఆడపిల్లలపై చిన్నారులపై గౌరవం చూపుకున్న పరవాలేదు కానీ అగౌరవపరిచి హింసను కలిగిస్తే చట్ట ప్రకారం జైలుకెళ్లడం ఖాయమని శంకర్ పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణ పరిధిలో ని మోహన్ ఫంక్షన్ హాల్లో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల మానసిక మానసిక హింస అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తసంబంధికులని మన ఇంటి వారే అని ఆడపిల్లలను పట్టుకొని తిట్టి కొడితే బాధితులు స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేస్తే పోక్సో చట్టం కింద జైలుకు వెళ్లే చట్టాలు కొత్తగా వచ్చాయన్నారు. కాబట్టి ఆడపిల్లల జోలికి వెళ్ళొద్దని కూడా వారికి సహాయం చేసే విధంగా సహాయం చేసే విధంగా ధైర్యం ఇచ్చే విధంగా చూపాలని ఆయన పిలుపునిచ్చారు. ఆడపిల్లలు నేటి సమాజంలో ధైర్యంగా ఉండాలంటే చదువుకోవాలని తద్వారా చట్టాల గురించి తెలుస్తాయన్నారు. ఎంవి ఫౌండేషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ బాలికల సంఘాల ఏర్పాటు అదేవిధంగా మండల జిల్లా స్థాయి ఆడపిల్లల సమానత్వ కమిటీ టి ఎ స్ స్ ఏర్పడి చాలా సమస్యలు పరిష్కరించామని అన్నారు . ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐసిడిఎస్ సుప్రవేజర్ రేవతి , చేవెళ్ల టీం ప్రతినిధి, ప్రమీల, మధర్స్ కమిటీ అధ్యక్షులు జిల్లా కమిటీ, సభ్యులు, మానస, భవ్య, పద్మ, మరియు ఏం వి ఫౌండేషన్ ప్రతినిధులు, నాగమణి ,మంగమ్మ ఆశీర్వాదములు పాల్గొన్నారు.

## డీసీఎం డ్రైవర్ల పార్కింగ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా

- **ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బి.ఎం.ఎస్ గాంధీనగర్, కొంపల్లి డీసీఎం పార్కింగ్ స్టాండ్స్ అసోసియేషన్ సభ్యులు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి గాంధీ నగర్ లో డీసీఎంల పార్కింగ్ కోసం స్థలం కేటాయింపుతో పాటు కొంపల్లి పార్కింగ్ చేసి ఉన్న డీసీఎం లకు ట్రాఫిక్ పోలీసులు ఫోటోలు తీసి చలాన్ లు పంపిస్తున్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డీసీఎం డ్రైవర్ల, సమస్యలు తనకు తెలుసని జీడిమెట్ల లోని ట్రాక్ పార్కింగ్ సమస్య పరిష్కారంలో భాగంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయింపచేసి శాశ్వత పరిష్కారం చూపామని భరోసా ఇచ్చారు. త్వరలోనే గాంధీనగర్, కొంపల్లి డీసీఎం పార్కింగ్ సమస్యలను కూడా పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కొంపల్లిలో డీసీఎం పార్కింగ్ సమస్యకు శాశ్వతంగా పరిష్కరించడంలో భాగంగా కొంపల్లి ఫ్లైఓవర్ వద్ద వాహనదారులకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ కోసం అనువైన స్థలాన్ని పరిశీలించాలని ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వారాల సమ్మయ్య యాదవ్, కొంపల్లి అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్, పలువురు డీసీఎం ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

- **ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి రాజీవ్ గృహకల్ప లోని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రాజీవ్ గృహకల్ప సముదాయాలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ఇందులో భాగంగానే గత మూడు రోజుల క్రితం డి.పోచంపల్లి రాజీవ్ గృహకల్పకు బస్సు సౌకర్యం ఏర్పాటుతోపాటు మౌలిక వసతులను పూర్తి చేస్తామని తెలియజేశారు. త్వరలోనే బాచుపల్లి రాజీవ్ గృహకల్ప లో మౌలిక వసతుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వాసులు తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ సంఘాలు కాలనీ

## అభివృద్ధికై పనిచేయాలి

**- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ జై శ్రీరామ్ నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా నూతన కార్యవర్గ సభ్యులందరికీ ట శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి బాధ్యత అటు అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు ఇటు సంక్షేమ సంఘాలకు ఉంటే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వేణు ముదిరాజ్, కోశాధికారి ఏ.రాము ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యు .సాయి, వేణు గోపాల్, లోకేష్ రెడ్డి, గడ్డం రాంబాబు, బిక్షపతి చారి, బ్రహ్మయ్య, కోటేశ్వర్ రావు, రమేష్, గంగారాం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్వర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- **అన్వర్ మృతి తీరని లోటు ఎల్ హెచ్‌పీఎస్ ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్**



**మహేశ్వరం, డిసెంబర్26 (నినాదం న్యూస్) :** కడ్తాల్ మండల కేంద్రంలో ఎండి అన్వర్ మృతి చెందడం జరిగింది. అన్వర్ మృతి పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సంతాపం ప్రకటించారు. ఆయన మృతి కడ్తాల్ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. అన్వర్ తో తనకున్న స్నేహ సంబంధాన్ని గుర్తు చేశారు. చిన్ననాటి నుండి తనతో రేషన్ డీలర్ నడిపేటప్పుడు తన సలహాలు సూచనలు తీసుకొని నడిపించే వాడినని ఆయన గుర్తు చేశారు. అన్వర్ లాంటి మిత్రుడి మృతినిజీర్ణించుకోలేకపోతున్నానని తెలిపారు. అన్వర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. అనంతరం అన్వర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ పాండు మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు మంగళపల్లి నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వంగవీటి మోహనరంగా చిరస్మరణీయుడు

- **మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి**



**కూకట్ పల్లి, డిసెంబర్26 (నినాదం న్యూస్) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా చిరస్మరణీయుడు అని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మోహనరంగా 36వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కెపిహెచ్బి కాలనీలో జరిగిన కార్యక్రమానికి ఆయిన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వంగవీటి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మైనంపల్లి మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా విజయవాడ కనకదుర్గ బిడ్డగా, బడుగు బలహీన వర్గాల ప్రజల్లో చెదిరిపోని గూడు కట్టుకున్నారని కొనియాడారు. ఇలాంటి నాయకులను సూర్యచంద్రులు ఉన్నంతవరకు ప్రజలు మర్చిపోరని అన్నారు. ఆయన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లడం ద్వారా బడుగు బలహీన వర్గాలకు సేవ చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాకు అధ్యక్షులు తూము వేణు, కమిటీ సభ్యులు భరత్, ఎల్ రాజా,డి రంగారావు, గంధం రాజు, ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, రేష్మ, నితీష్ గౌడ్, గిరి నాయుడు, శ్రీధర్ చారి, పాల్గొన్నారు.

## మద్దిమడుగు వంతెనను ప్రారంభించాలి: ఎమ్మెల్యే



**మహేశ్వరం, డిసెంబర్ 26 ( నినాదం న్యూస్) :** శ్రీశైల దర్శనానికి వెళుతున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మన్ననూర్ గ్రామంలోనీ ఫారెస్ట్ గెస్ట్ హౌస్ వద్ద ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లమల అటవీ మీదుగా నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయాలని, దేవాలయాలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోరారు. మద్దిమడుగు వద్ద వంతెన పనులను ప్రారంభించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు అభిమానులు పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఆర్ చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే




**అల్వాల్, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్లో ఎస్సార్ ఫ్రెష్ చికెన్ మార్ట్ ను నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన మాజీ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. శుభ్రత నాణ్యతగలచికెన్ వినియోదారులకు అందించి మనలను పొందాలని అన్నారు. ఏమాత్రం అజాగ్రత్త వహించకూడదని వినియోగదారుల మనలను పొందినప్పుడే వ్యాపారం సజావుగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, సంతోష్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, నల్ల బలవంత్ రెడ్డి నాగేశ్వరరావు, శ్రీనివాస్ గౌడ్ సిఎల్ యాదగిరి, చికెన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**అల్వాల్, డిసెంబర్26 (నినాదం న్యూస్) :** మేరు కుట్టు పారిశ్రామిక సంఘం సెకండ్ బజార్ స సికింద్రాబాద్ నందు అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్మించారు. మేరు సంఘం కార్యాలయం నందు సంఘ సభ్యులు కులస్తులు బంధుమిత్రులు కార్యవర్గ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది స్వామియే శరణమయ్యప్ప స్వామియే అనే నినాదాలతో మారుమోగాయి కార్యక్రమంలో స్వామి తదితరులు పాల్గొన్నారు

### అనుమతులు లేకుండా..

## మద్యం పార్టీలు జరిపితే కఠిన చర్యలు

- **ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్**
- **నూతన సంవత్సర వేడుకలకు అనుమతులు తప్పనిసరి**



**మహేశ్వరం, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** అనుమ తులు లేకుండా మద్యం పార్టీలు జరిపితే కఠిన చర్యలు తీసు కుంటామని ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్ అన్నారు. 2025 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బుధ వారం అమనగల్ ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆమనగల్ ఎక్సైజ్ పరిధిలోని ఆమనగల్, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లో నూతన సంవత్సర వేడుకలు (ఈవెంట్స్) జరుపుకునే వారు ముందుగానే ఎక్సైజ్ అధికారుల నుంచి అనుమతులు పొందాలని సూచించారు. అనుమతులు లేకుండా జరుపు కునే వేడుకలలో మద్యం వాడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకుంటా మని చెప్పారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు ఉంటాయని వివరించారు. దాబాలలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మద్యం సిట్టింగ్ లకు అనుమతులు లేవని ఆయన స్పష్టం చేశారు. ఎక్సైజ్ పరిధి లోని ప్రాంతాల్లో ఉన్న ఫంక్షన్ హాల్స్, ఫామ్ హౌస్, రిసార్ట్స్ లలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు పర్మిషన్లను తప్పక తీసుకోవాలని సూచించారు. అందుకోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా అనుమతులు లేకుండా మద్యం పార్టీలు జరిపినా, గుడుంబా, నాటు సారా, బెల్లం, పట్టిక లాంటివి విక్ర యాలు జరిపిన, నిల్వ ఉంచిన సమాచారాన్ని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం దృష్టికి తేవాలని ఆయన చెప్పుకొచ్చారు. అందుకోసం 8712658742, 9000571671 నెంబర్లకు ఫోన్ చేయాలని ఎక్సైజ్ సీఐ వివరించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

### లబ్ధిదారులకు ఎల్‌వోసి

## అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**అల్వాల్, డిసెంబర్26 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వినాయక నగర్ చెందిన మల్లయ్యకు 60000 ఎల్ వో సి ఎల్లమ్మకు 48,000 ఎల్ ఓ సి పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్,బీకే శ్రీనివాస్,లక్ష్మి కాంత్ రెడ్డి,రాందాస్ సంతోష్ ముదిరాజ్,సంపత్ గౌడ్,సనాది శంకర్,బాల రాజ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

## దుద్యాల ఎస్సైగా సీహెచ్ భరత్ రెడ్డి



**కొడంగల్ నినాదం :** కొడంగల్ నియోజ కవర్గ పరిధిలోని దుద్యాల మండల ఎస్సై గా సిహెచ్ భరత్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. తాండూరు టౌన్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న భరత్ రెడ్డిని అధికారులు దుద్యాల మండల ఎస్సై గా బాధ్యతలు అప్పగించారు. నూతనంగా ఏర్పడిన దుద్యాల మండలం లో తాత్కాలిక భవనంను పోలీసు స్టేషన్ గా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్ గురునాథ్ రెడ్డి లు ప్రారంభించారు. నూతనంగా పోలీసు స్టేషన్ ను ప్రారంభించగా దుద్యాల మండల తొలి ఎస్సై గా సిహెచ్ భరత్ రెడ్డి పేరు రికార్డు లో నమోదు కానుంది. ఈసందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, గురునాథ్ రెడ్డి, కలెక్టర్, తిరుపతి రెడ్డి లు ఘనంగా సన్మానించారు.

# వేంకటేశ్వర స్వామి ఆలయంలో సుడా చైర్మన్ పూజలు

- ప్రభుత్వంలో వేం నరేందర్ రెడ్డి కీలక పాత్ర
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 26(నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సిఎం ప్రజా వ్యవహారాలు చూసే వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలోని మార్కెట్ రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కోసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు చేస్తూ ప్రభుత్వాన్ని మరింత ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వేం నరేందర్ రెడ్డికి భగవంతుడు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి నిండు నూరేళ్ళు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు దన్న సింగ్,ఎండి తాజ్,ఎండి చాంద్,జీడి రమేష్,పెద్దిగారి తిరుపతి,మూల జైపాల్,మీరాజ్, శేహెన్షా,జుబానా మహమ్మద్,మాసుం ఖాన్,ఈరది లత, ముల్లు కవిత,జ్యోతి రెడ్డి, అశ్రఫ్, జబీర్, ఎల్లారెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నాన్న యాదిలో.. ఉమ్మడి మండలంలో 4 షెల్టర్స్ నిర్మించిన భామండ్లపల్లి శివన్న

- ప్రారంభించిన ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



**జమ్మికుంట, డిసెంబర్ 26(నినాదం న్యూస్) :** ఇల్లందకుంట మండల కేంద్రంలో తాత్కాలిక బస్సు షెల్టర్ ను ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ ప్రారంభించారు. ఇల్లందకుంట మండలం ఏర్పడి 8 ఏళ్ళు కావస్తున్న ప్రయాణికులకు బస్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతుంటే జమ్మికుంట మండలంలోని అంకుశాపూర్ గ్రామానికి చెందిన భామండ్లపల్లి శివన్న తన తండ్రి జ్ఞాపకార్థం స్వచ్ఛందంగా బస్సు షెల్టర్ నిర్మాణం చేశారు. దీనితో పాటు జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి, మడిపల్లి గ్రామాలలో రెండు బస్ షెల్టర్లు, ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ఒకటి మొత్తం నాలుగు నిర్మాణం చేశారు..ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు, రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్, ఆరే సంక్షేమ సంఘం నాయకులు వీరన్న, లక్ష్మయ్య, రాజు, వెంకటేశ్వర్లు, రాజు, ప్రభాకర్, సంతాజీ, సుధాకర్, రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గొస్కుల అజయ్



**జమ్మికుంట, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43 వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23,24,25 తేదీలలో సిద్దిపేట లో నిర్వహించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గొస్కుల అజయ్ ని ఎన్నుకున్నట్లు ఆయన ఒక ప్రకటన లో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ రాష్ట్ర మహాసభలలో అనేక రకాల విద్యారంగ సామాజిక సమస్యల పైన అనేక తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. 2024-25 కి సంబంధించిన ఏబీవీపీ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ నూతన కార్యవర్గం లో హుజురా బాద్ కు చెందిన గొస్కుల అజయ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి గా ఎన్నికోవడం జరిగిందనీ తెలిపారు. గతంలో కళాశాల అధ్యక్షునిగా , కళాశాల కార్యదర్శిగా, నగర సంయుక్త కార్య దర్శిగా, నగర ఉపాధ్యక్షుడిగా, కార్యవర్గ సభ్యుడు గా, బాధ్య తలు స్వీకరించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ అవకాశం కల్పించి నన్ను రాష్ట్ర శాఖలో స్థానం కల్పించి రెండవ సారి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్న రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలియజేసారు.అలాగే అనునిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అని అన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ముగిసిన మండల పూజ వేడుకలు

- వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు, ప్రజలు





**జమ్మికుంట, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాల యంలో మండల పూజ ముగింపు ఉత్సవాలను అంగ రంగ వైభవంగా నిర్వహించా రు. అపర శబరిమలగా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో మండల పూజా ముగింపు ఉత్సవాలను ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. 108 కలశాలను అయ్యప్ప మాలదారులు భక్తిశ్రద్ధలతో తలపై పెట్టుకుని అయ్యప్ప స్వామికి అభిషేకం చేశారు. అనంతరం వేద పండితుల వేదమంత్రోత్సనుల మధ్య అయ్యప్ప స్వామిని నవవిధ అభిషేకములతో అభిషేకించి ప్రత్యేక హోమం లను నిర్వహించి పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మండల పూజా ముగింపు ఉత్సవాల సందర్భంగా వందలాది మంది భక్తులు భారీగా అయ్యప్ప స్వామి దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకోవడంతోపాటు బిక్షను చేశారు. సాయంత్రం అయ్యప్ప దేవాలయంలో మండల పూజ ముగింపు సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో 40 రోజులపాటు అంగరంగ వైభవంగా మండల పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా అయ్యప్ప స్వాములు స్వామివారి దర్శనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సిరిమల్లె జయేందర్ అలిమెల్ల రాజేంద్రప్రసాద్ అనుమాస రాజేందర్ ప్రతాప్ రెడ్డి తోపాటు పలువురు అయ్యప్ప స్వామి భక్తులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 26(నినాదం న్యూస్) :** జన్నారంలో గుండి అనిత సత్యనారాయణ శర్మ కూతురు వివాహమునకు హాజరై, గొర్రెల లక్ష్మి నాగన్న కుమారుని వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ట్రస్మా అధ్యక్షులు రంగినేని పవన్ రావు, అనంతుల శ్రీనివాస్, పండుగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రింకర్ సాయి సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 26(నినాదం న్యూస్) :** డ్రింకర్ సాయి చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఇది ఒక సందేశాత్మక చిత్రం అని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో డ్రింకర్ సాయి చిత్రం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంచి సందేశాత్మక కథాశంతో కూడిన చిత్రాన్ని నిర్మించిన బసవరాజు శ్రీనివాస్ ,లహరిధర్, చిత్ర బృందానికి అభినందనలు తెలియ జేశారు .ఈ కార్యక్రమంలో శివాని కాలేజ్ సతీష్ ,న్యాయవాది సాయిరాం ,చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ,బ్రాహ్మణ సేవ సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు పామరాజు విజయ్ కుమార్ ,ఎర్రం శెట్టి మునిందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత, కృతనిశ్చయంతో ప్రజలకు సేవ చేస్తా..

- కరీంనగర్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా..
- తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీఒక్కరికి ఎరుపేరునా కృతజ్ఞతలు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 26(నినాదం న్యూస్) :** మరింత నిబద్ధత కృత నిశ్చయంతో ప్రజలకు నిరంతరం సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తన నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తానని, తన జన్మదినం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నానని తెలిపారు. గురువారం వెలిచాల రాజేందర్రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి కోసం శాయశక్తుల పాటుపడతానని, ఇదే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు. ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు సన్నిహితులు జర్నలిస్టు మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ యొక్క శుభాకాంక్షలు, ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రజలు చూపిస్తున్న అభిమానము అండదండలతో మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవకు పునరాంకితమవు తానని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్ప శక్తిని మరింత రెట్టింపుగా ఇవ్వాలని, ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని తెలిపారు. నిరంతరం ప్రజల సేవలను తరిస్తానని, తన తండ్రి జగపతిరావు లక్ష్యసాధనకు అహర్నిశలు పాటుపడతానని రాజేందర్రావు పేర్కొన్నారు. తన తండ్రి అడుగుజాడల్లో నిరంతరం ముందుకు సాగుతున్నానని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా వేడుకలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు అభిమానులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కరీంనగర్ ను ముందు పెన్నడలేని విధంగా అభివృద్ధి చేయడంలో తాను ప్రత్యేక దృష్టిసారిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్షలో పాల్గొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



**కరీంనగర్ , డిసెంబర్26 (నినాదం న్యూస్) :** సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని వారి డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే చట్టబద్దత కల్పించాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవదిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. వారికి సంఘీబావం తెలిపారు. అనంతరం మాట్లాడారు. విద్యాశాఖ లో భాగంగా పని చేస్తూ, గత 17 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చట్టబద్ధంగా నియమించ బడ్డారని వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వం పే స్కేల్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నటువంటి అన్ని వసతులు కల్పించాలని వీరి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. 2023 లో ఇదే సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు వీరి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష బాధ్యులు మరియు ఉద్యోగులు, ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ప్లేట్స్ వద్దు.. స్టీల్ ప్లేట్స్ ముద్దు..



**కరీంనగర్, డిసెంబర్ 26(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రతిరోజు ఉదయము అల్పా హారము, మధ్యాహ్నము అన్న ప్రసాదము వితరణ జరుగుతున్నది, అల్పారము అన్నప్రసాద వితరణ చూసిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ఆర్ఎం కోరిక మేరకు బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో వెంగల్ దాస్ అర్చన, -శ్రీనివాస్, పెళ్లి రోజు సందర్భంగా 5000 రూపాయల విలువ గల 100 స్టీల్ ప్లేట్స్ మీల్స్ ఆన్ వీల్స్ నిర్వాహకులకు అందజే యడం జరిగినది. ఈ కార్యక్ర మంలో జోన్ చైర్ పర్సన్ చింతల కిషన్ పటేల్, క్లబ్ అధ్యక్షుడు కాంరెడ్డి నరసింహారెడ్డి, సెక్రెటరీ బట్టు రాజేందర్, మాసినేని చక్రధర్, రవి కంటి కృష్ణ కిషోర్, అరి కొంతం రవీందర్ రెడ్డి, జీవీ లక్ష్మీనా రాయణ, మల్లికార్జున రాజేందర్, బూర్ల విద్యాసాగర్, అంబాటి రవీందర్ రాజు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం బీసీఏవైఎఫ్ శ్రమిస్తోంది

- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్
- సంస్థ ఆధ్వర్యంలో పూలే జ్ఞాన కేంద్రం పేరిట రాష్ట్ర స్థాయి కోచింగ్ సెంటర్ ఏర్పాటు
- ఫ్రీ కోచింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న బీసీ విద్యార్థులకు బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మెగా ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు, గురువారం హుజరాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో "పూలే జ్ఞాన కేంద్రం" పేరిట ఏర్పాటు చేస్తున్న కోచింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరించారు, బీసీ విద్యార్థుల అభివృద్ధి కోసం మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తిగా ఈ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జనవరి 20 తారీకు నుంచి ఈ కోచింగ్ సెంటర్ ప్రారంభమవుతుందని దరఖాస్తుల కోసం బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, కన్వీనర్లు కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారని ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న పేద బీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఈ సెంటర్ ను ఏర్పాటు చేయనట్లు తెలిపారు. వివరాల కోసం 9701460698, 9852374374 లను సంప్రదించాలని కోరారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు కరీం రాజు మాట్లాడుతూ ఒక ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఇంత పెద్ద కోచింగ్ సెంటర్ ఉచితంగా ఏర్పాటు చేయడం రాష్ట్రంలో ఇదే మొదటిదని దానికోసం కృషి చేస్తున్న ఉద్యమ నాయకుడు జక్కని సంజయ్ కుమార్ కు అభినందనలు తెలిపారు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పోలీస్ కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ఇతర ఉద్యోగాలకు సన్నద్ధం అయ్యే ఉద్యోగార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని 500 మంది యువతి యువకులకు మొదటి విడుతగా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా కుడికల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమరి శ్రీనివాస్, నాయకులు సంపత్ ముదిరాజు, బీసీ రాజ్యాధికార సమితి ఉత్తర ఫ్రీతెలంగాణ కో ఆర్డినేటర్ బుర్ర కుమార్ గౌడ్, వేముల రమేష్, చిర్ర సంపత్ కుమార్, పేరుమండ్ల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనా పారమిత విద్యార్థులు



**కరీంనగర్, డిసెంబర్ 26(నినాదం న్యూస్) :** ఈ నెల 22 వ తేదీన అకాడమిక్ హైట్స్ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సి.ఎం కప్ హ్యాండ్బాల్ పోటీలను నిర్వహించారు. ఇందులో బాగంగా, నగరంలోని పారమిత పాఠశాల విద్యార్థులు సీహెచ్.భువన, జే.సమిత్ నందన్ లు పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి 27,28,29,డిసెంబరు తేదీల్లో వరంగల్లోని జరిగే సిఎం కప్ జూనియర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.దీనికి గాను పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదా రావు, డైరెక్టర్లు ప్రసూన,అనుకర్ రావు, రష్మిత , వి.యు.మ్.ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ టి ఎస్ వి రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, భవాని, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, మహేష్, అమరేందర్ లు పాల్గొన్నారు.

## ప్రజలపక్షాన నిలబడి పోరాడేది ఎర్రజెండా నే

- ఇందనూరు బషీర్
- కొడంగల్ లో సీపీఐ శతజయంతి ఉత్సవాలు



**కొడంగల్ నినాదం :** సిపిఐ శతజయంతి వేడుకల్లో భాగంగా కొడంగల్ పట్టణ కేంద్రంలో ఆపార్టీ సీనియర్ నాయకుడు ఇందనూరు బషీర్ పార్టీ జండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీడిత , బాధిత అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కార్మికుడి, కర్షకుడి, పేద ప్రజల హక్కుల కోసం పురుడుపోసుకున్న సిపిఐ రాజకీయ పార్టీ నేటితో నూరేళ్లు పూర్తి చేసుకుందని ఆయన అన్నారు.100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయని ,ఈ శత జయంతి ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ప్రజల కోసం పోరాడేది ఒక్క ఎర్ర జెండా మాత్రమే అన్నారు.చరిత్రలో అనేక రాజకీయ పార్టీలు పుట్టుకొచ్చి కాలగర్భంలో కలిసిపోయాయని,ఎర్రజెండా మాత్రం అలాగే రెపరెపలాడుతుందనీ, ఇకముందు కూడా ఇలాగే నిలబడి ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందన్నారు. 1925లో కాన్పూర్లో పుట్టిన భారత కమ్యూనిస్టు పార్టీ నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందనన్నారు. ఒక్క కమ్యూనిస్టు పార్టీ మాత్రమే సూర్య ,చంద్రాదులు ఉన్నంతవరకు ప్రజల కోసం జీవిస్తూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అహ్మద్, కొడంగల్ నియోజకవర్గం ఇన్చార్జ్ మహమూద్ కొడంగల్ మండల కార్యదర్శి శ్యామ్ సుందర్ దౌల్తాబాద్ మండల కార్యదర్శి మూతుల రాజు ఎఐవైఎఫ్ ముస్తఫా వికారాబాద్ జిల్లా బికెఎంయు ఉపాధ్యక్షులు రహీం లక్ష్మణ్ పాల్గొన్నారు

## ఎల్ఎండీ ద్వారా సాగునీరు విడుదల చేయాలి

- రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం చొరవ చూపాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** రబీ సీజన్ కు గాను ఎల్ఎండి ద్వారా సాగునీరు వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రోజున జమ్మికుంట పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ యాసంగి సీజన్ కు గాను వరి రైతులు నాట్ల కోసం ఆత్రుతగా లోయర్ మానేరు డ్యాం ద్వారా నీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.. నారుమల్లు ముదిరిపోతున్నాయని తద్వారా దిగుబడి తగ్గే అవకాశాలు కూడా ఉంటాయన్నారు. ఎల్ఎండిలో 23 టీఎంసీలకు పైగా నిల్వ నీరు ఉన్నప్పటికీ సాగునీటికి విడుదల చేయకపోవడం ఎస్సారెస్పీ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం గా కనిపిస్తుందన్నారు. రెండు రోజుల్లో నీరు విడుదల చేయకుంటే కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎగువ ఆయకట్టుకు ఎస్సారెస్పీ ద్వారా నీరు విడుదల చేస్తున్నప్పటికీ దిగువ మానేరు రైతాంగానికి తీవ్ర నిరాశ ఎదురయింది అన్నారు. ఎగువ ప్రాంత రైతులకు నీరు విడుదల చేసి దిగువ ఆయకట్టుకు నీరు విడుదల చేయకపోవడం కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమేనన్నారు. వెంటనే సాగునీరు విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా వివరిస్తున్న ఎస్సారెస్పీ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన పేరుతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తప్పుల తడకగా తయారైందని, అర్హులైన లబ్ధిదారులను గుర్తించకుండా ప్రజా ప్రతినిధుల జోక్యంతో లబ్ధిదారులను గుర్తించారన్నారు. సాంకేతికత లోపంతో ఒక మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారు పేరు మరో మున్సిపాలిటీ పరిధిలో రావడం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించి అర్హులైన పేదలను గుర్తించి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జెమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించి వేస్తుందని, రాజ్యాంగ స్ఫూర్తికి, లౌకిక విలువలకు ఇది పూర్తిగా వ్యతిరేకమన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రతిపాదించిన సవరణ లను వెంటనే తిరస్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్రీ బస్సుతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని అదనపు బస్సులు నడపాలన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు 2500 రూపాయలు, రైతు రుణమాఫీ వంటి హామీలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే పార్టీ రాష్ట్ర నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకుంటామన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, ఇల్లందకుంట మండల కార్యదర్శి చెలుపూరి రాములు, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!



బీట్‌రూట్ ప్రకృతి సహజంగా పోషకాలతో నిండిన కూరగాయ. దీనిని జ్యూస్ రూపంలో తీసుకోవడం ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. బీట్‌రూట్‌లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా మహిళలు రోజూ ఒక కప్పు బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా అనేక ప్రత్యేక సమస్యలకు కూడా పరిష్కారం దొరుకుతుంది.

1. హీమోగ్లోబిన్ పెంపు
బీట్‌రూట్‌లో ఇనుము ఎక్కువగా ఉంటుంది. ఇది రక్త హీమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. గర్భిణీ మహిళలలో, రుతుస్రావం సమయంలో రక్త నష్టాన్ని భర్తీ చేయడంలో ఇది చాలా ఉపయుక్తంగా ఉంటుంది.

2. రక్తప్రసరణ మెరుగుదల
బీట్‌రూట్‌లో నైట్రేట్లు అధికంగా ఉండడం వల్ల రక్తనాళాలు విస్తరించి, రక్తప్రసరణ మెరుగవుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో , రక్తపోటు నియంత్రణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

3. చర్మం మెరుగు
బీట్‌రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి, ఇవి శరీరాన్ని టాక్సిన్స్ నుంచి శుభ్రం చేస్తాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ముడతలు, చర్మంపై ఉన్న చీకటి మచ్చలు తగ్గుతాయి.

4. జుట్టు ఆరోగ్యం
బీట్‌రూట్‌లోని ఐరన్, ఫోలేట్ జుట్టు వృద్ధికి సహాయపడతాయి. ఇది తల చర్మానికి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, తద్వారా జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.

5. ఆంతరంగిక ఆరోగ్యం
బీట్‌రూట్ జ్యూస్‌లో సహజంగా ఉండే ఫోలేట్ ఇతర పౌష్టికాలు గర్భిణీ మహిళల శిశువుల అభివృద్ధికి ఉపయోగపడతాయి. ఇది రక్త హీనతను నివారించడం ద్వారా గర్భిణీ సమయంలో ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది.

6. శక్తి పెరుగుదల
బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్‌లు శరీరంలో ఆక్సిజన్ వినియోగాన్ని మెరుగుపరుస్తాయి. ఇది శక్తిని పెంచి, వ్యాయామ సమయంలో లేదా నిత్య జీవితంలో దృఢంగా ఉండటానికి సహాయపడుతుంది. మహిళలు ఇది తాగడం ద్వారా శ్రమతో కూడిన పనులను సులభంగా నిర్వహించగలరు.

7. పాచిక సమస్యలకు పరిష్కారం
బీట్‌రూట్ పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

## బరువు తగ్గి స్లిమ్‌గా కనిపించాలా..?






ఊబకాయం ఇప్పుడు ప్రతి ఒక్కరిని పీడిస్తున్న సమస్య. ఊబకాయం ఒకటి చాలు మనకు గంపగుత్తగా అనారోగ్య సమస్యలను తీసుకురావడానికి.. ఊబకాయంతో ఎవరైతే బాధపడతారో వారికి మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. బరువు తగ్గాలంటే ఈ ద్రావణం తీసుకోండి అయితే బరువు తగ్గడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గని వారు ప్రతి రోజు ఉదయం వేడి నీళ్లలో ఒక పదార్థాన్ని కలుపుకొని తాగితే ఈజీగా బరువు తగ్గుతారు. మన బరువును తగ్గించి మనల్ని స్లిమ్ చేసే ఆ అద్భుతమైన ద్రావణం ఏమిటి? దానిని ఏ విధంగా తీసుకుంటే మనం బరువు తగ్గుతాము? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. %ూశ్రీంశీ =ఝు% "మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!" బరువు తగ్గటానికి సహజ మార్గాలే బెస్ట్ బరువు తగ్గడానికి ప్రయత్నం చేసే సమయంలో సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. సహజ మార్గాల ద్వారా బరువు తగ్గడం, కొద్ది కొద్దిగా బరువు తగ్గడమే మంచిది అని చాలామంది నిపుణులు చెబుతారు. బరువు తగ్గడానికి మొదట తక్కువ క్యాలరీల ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తారు. అంతే కాదు కొన్ని శక్తివంతమైన పానీయాలు తాగడం వల్ల కూడా బరువు తగ్గవచ్చునని చెబుతున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ తో అధిక బరువుకు చెక్ ఇక అటువంటి పానీయాల విషయానికి వస్తే వాటిల్లో ముఖ్యంగా చెప్పదగింది యాపిల్ సైడర్ వెనిగర్. ఈ ఆపిల్ సైడర్ వెనిగర్ ను ప్రతిరోజు మనం ఉదయం గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం వల్ల వేగంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. మనం త్వరగా బరువు తగ్గాలంటే ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని సుమారు 20 మిల్లీలీటర్ల యాపిల్ సైడర్ వెనిగర్ తో కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా చేస్తే డేంజర్ … జాగ్రత్త ఇది మాత్రమే కాకుండా భోజనానికి 15 నిమిషాలు ముందు కూడా ఆపిల్ సైడర్ వెనిగర్ ను తీసుకుంటే ఇది మన ఆహారం జీర్ణం కావడానికి దోహదం చేస్తుంది. అయితే బరువు తగ్గుతామని ఆపిల్ సైడర్ వెనిగర్ ను తరచూ తీసుకుంటే మాత్రం అనవసరమైన అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. పరిమిత మోతాదులో ఆపిల్ సైడర్ వెనిగర్ ను తీసుకోవడం వల్ల ఇది మన ఆకలిని తగ్గిస్తుంది. %=వషీఎఎవఅఎవఎ ఖీశీతీ్‌శీబ% "రెడ్ వైన్ తాగటం మంచిదా.. కాదా? తప్పక తెలుసుకోవాల్సిందే!" యాపిల్ సైడర్ వెనిగర్ తో ప్రయోజనాలు ఇలా అనవసరమైన అనారోగ్యకరమైన ఆహారాన్ని నిరోధిస్తుంది. ఇది మన శరీరంలో అదనపు కేలరీలు తీసుకోకుండా కాపాడుతుంది. మన కొవ్వును కరిగిస్తుంది. వేగంగా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ మన శరీరంలో జీవక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ క్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఆహారం నుండి పోషకాలను గ్రహించడంలోనూ సహాయం చేస్తుంది. కనుక ప్రతిరోజు క్రమం తప్పకుండా పరిమిత మోతాదులో యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుంటే బరువు తగ్గి స్లిమ్ గా కనిపిస్తారు.

## చలికాలంలో గీజర్ వాటర్ తో స్నానం చేసే వారికి అలెర్ట్!

చలికాలం.. వణికే చలిలో మనం వేడినీళ్ళ స్నానం చెయ్యాలని అందరం భావిస్తాం.. ఒకప్పుడు వేడి నీళ్లు కావాలంటే గ్యాస్ మీద, కట్టెల పొయ్యి మీద కాచుకొని ఆ నీళ్ళతో స్నానం చేసేవారు. కానీ ఈ రోజుల్లో ఎలక్ట్రిక్ హీటర్లు. గీజర్ల వాడకం విపరీతంగా పెరిగింది. అయితే ఈ సమయంలో గీజర్ లు వాడుతున్న వారు అనేక కీలక విషయాలను తెలుసుకోవాలి. గీజర్ వాడే సమయంలో జాగ్రత్త ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యం కోసమే కాదు రక్షణ కోసం కూడా గీజర్ వాడే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గీజర్లు వాడే క్రమంలో అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది, కనుక వేడినీళ్ళ స్నానం చెయ్యాలని భావించిన వారు గీజర్ వేసి నీళ్ళు వేడి అయిన తర్వాత గీజర్ ఆఫ్ చేసి అప్పుడే స్నానం చెయ్యాలి. ఎందుకంటే ఒక్కోసారి గీజర్ నీటి గుండా కరెంట్ వచ్చే అవకాశం ఉంటుంది. గీజర్ లు పేలిపోయే ప్రమాదం.. ఇవి గమనించండి అలాంటప్పుడు కరెంట్ షాక్ కు గురయ్యే అవకాశం ఉంటుంది. అంతేకాదు గీజర్ లు వినియోగించే వాళ్ళు ఎక్కడా లీకేజీలు లేకుండా చూసుకోవాలి, ఎక్కడైనా గీజర్ లు లీకేజ్ ఉంటే వాటిలోని బాయిలర్ మీద ఒత్తిడి పడి గీజర్ పేలిపోయే అవకాశం ఉంటుంది. కనుక జాగ్రత్తగా ఉండాలి. కనుక గీజర్ నీళ్ళతో స్నానం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. సలసలా కాగే గీజర్ నీళ్ళతో జుట్టు ఊడటం ఖాయం ఇక గీజర్ వాటర్ తో స్నానం



చేసే సమయంలో వాటర్ టెంపరేచర్ బాగా ఎక్కువ లేకుండా చూసుకోవాలి. బాగా కాలుతున్న నీళ్ళను పోసుకుంటే తప్పకుండా జుట్టు ఊడిపోతుంది. మన చర్మం కూడా పగిలినట్టు మారుతుంది.

## మానసిక ఒత్తిడి తట్టుకోలేకపోతున్నారా?

### -అయితే ఇలా చెయ్యండి!



సమాజంలో ఇప్పుడు ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఎదుర్కొంటున్న పెద్ద సమస్య మానసిక ఒత్తిడి. చిన్నారులలో చదువుల కారణంగా కలుగుతున్న మానసిక ఒత్తిడి, ఇక పెద్దలలో చేస్తున్న పని లేదా ఉద్యోగం కారణంగా వస్తున్న మానసిక ఒత్తిడి ఇప్పుడు ప్రతి ఒక్కరిని వేధిస్తున్నాయి. ఎంత డబ్బు సంపాదించినా మనశ్శాంతిగా నిద్రపోతున్న పరిస్థితులు లేవు. ఇలా మానసిక ఒత్తిడితో బాధపడేవారు మనసు ప్రశాంతంగా ఉండటం కోసం కొన్ని టిప్స్ ను పాటించాలి. మానసిక ఒత్తిడి తగ్గించుకోవటానికి ఇలా చెయ్యండి మానసిక ఆరోగ్యం కోసం ఒత్తిడిని తగ్గించే మందులు వేసుకోవడం కంటే ఒత్తిడిని నేచురల్ గా తగ్గించుకోవడమే మంచిది. అందులో మానసిక ఒత్తిడిని తగ్గించడానికి కొన్ని డైట్ లు బాగా పనికొస్తాయని నిపుణులు చెబుతున్నారు. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటే మనసుకి ఆరోగ్యతోపాటు ఒత్తిడి కూడా నియంత్రించుకోవచ్చునని అనేక పరిశోధనలు సైతం వెల్లడించాయని చెబుతున్నారు. %ూశ్రీంశీ =ఝు% "హెయిర్ కలర్ వేసుకుంటున్నారా? అయితే ఇవి అనుభవించాల్సిందే!" మానసిక ఒత్తిడి తగ్గాలంటే యోగా, ధ్యానం ఆరోగ్యకరమైన డైట్ మనుషుల మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని, ఇది వారి ఉత్సాహం పైన ఎటువంటి ప్రభావాన్ని చెడు చూపించదని నిర్దిష్టమైన డైట్ తీసుకునే వాళ్ళకి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఇక మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతి రోజు కనీసం ఒక అరగంట అయినా యోగా, ధ్యానం వంటివి చేస్తే మంచిదని సూచిస్తున్నారు. వ్యాయామంతోనూ మానసిక ఒత్తిడికి చెక్ యోగా, ధ్యానం చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని చెబుతున్నారు. అంతేకాదు ప్రతిరోజు వ్యాయామం చేయడం కూడా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని చెబుతున్నారు. ఇక మానసిక ఒత్తిడి తగ్గాలంటే అప్పుడప్పుడు పని నుండి బ్రేక్ తీసుకుని ఇష్టమైన పనులు చెయ్యాలని, మనసుకు నచ్చిన సంగీతం వినటం, స్నేహితులను కలవటం చెయ్యాలని అన్నారు. %ూశీఖవతీవ౧ దీఎ% క్రమబద్ధమైన జీవన శైలితో మానసిక ఒత్తిడికి పరిష్కారం ఒక క్రమబద్ధమైన జీవనశైలిని అలవర్చుకుంటే మానసిక ఒత్తిడి తగ్గుతుంది. అలాగే ప్రతిరోజు ఏడు నుంచి ఎనిమిది గంటల పాటు నిద్రపోతే కూడా మానసిక ఒత్తిడి తగ్గుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక మానసిక ఒత్తిడిని జయించటం కోసం వీటిలో ఏదో ఒకటి ప్రతీరోజూ అలవాటు చేసుకోండి. లేదంటే మానసిక ఒత్తిడి మనలను తీవ్రమైన డిప్రెషన్ లోకి నెట్టి మానసిక వ్యాధి గ్రస్తులుగా మారుస్తుంది.

## మార్కెట్

### లాభాలతో మొదలై.. ఫ్లాట్‌గా స్టాక్స్ ముగింపు..!



అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో గురువారం ఉదయం పుంజుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు మధ్యాహ్నం ట్రేడింగ్ ముగిసే సమయానికి ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో గురువారం ఉదయం పుంజుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు మధ్యాహ్నం ట్రేడింగ్ ముగిసే సమయానికి ఫ్లాట్‌గా ముగిశాయి. బీఎస్‌ఈ -30 ఇండెక్స్ సెన్సెక్స్ 0.39 పాయింట్ల నష్టంతో 78,472.48 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 78,898.37 పాయింట్ల గరిష్టానికి చేరుకుని 78,173.38 పాయింట్ల కనిష్టానికి పతనమైంది. మరోవైపు, ఎన్ఎస్ఈ -50 సూచీ నిఫ్టీ 22.55 పాయింట్ల పతనంతో 23,570.20 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 23,854.50 పాయింట్ల గరిష్ట స్థాయికి, తిరిగి 23,653.60 పాయింట్ల కనిష్టానికి పతనం అయ్యాయి. ఎన్ఎస్ఈ -50లో 31 స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి ఇండియా, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ తదితర స్టాక్స్ 5.23 శాతం వరకూ లాభ పడ్డాయి. మరోవైపు టైటాన్, ఏషియన్ పెయింట్స్, గ్రాసిం, జేఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా కన్జూమర్ ప్రోడక్ట్స్ సహా 18 మంది స్టాక్స్ నష్టపోయాయి. బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ స్మాల్ క్యాప్ 0.02, మిడ్ క్యాప్ 0.12 శాతం లాభాలు గడించాయి. సెన్సెక్స్ లో అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, సన్ ఫార్మా, భారతీ ఎయిర్ టెల్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్ లాభ పడితే, టైటాన్, ఏషియన్ పెయింట్స్, జొమాటో, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, రిలయన్స్ స్టాక్స్ పతనం అయ్యాయి.

## మీ మెయిల్‌కే కొత్త 'పాన్ కార్డ్'.. డౌన్‌లోడ్ చేసుకుంటున్నారా?

### ఒక్క క్షణం ఇది చదవండి!



కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పాన్ 2.0 ప్రాజెక్ట్ ప్రకటించింది. ఇందులో భాగంగా క్యూఆర్ కోడ్ పాన్ కార్డులు జారీ చేస్తోంది. ఈ క్రమంలో మెయిల్‌కో ఇ-పాన్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోండి అంటూ లింకులు వస్తున్నాయి. మరి మీకూ వచ్చిందా? ఆ లింకుల ద్వారా పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారా? అయితే, ఈ కథనం చదివి ఆ తర్వాత నిర్ణయం తీసుకోండి. కేంద్ర ప్రభుత్వం ట్యాక్స్ పేయర్లకు సేవలను మరింత సులక్షతరం చేసేందుకు పాన్ 2.0 ప్రాజెక్ట్ ప్రకటించింది. క్యూఆర్ కోడ్ ఉండే పాన్ కార్డులను జారీ చేస్తోంది. భౌతిక కార్డులతో పాటు డిజిటల్ రూపంలోనూ పాన్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే పాత పాన్ కార్డులు రద్దు అవుతాయా? కొత్త వాటి కోసం దరఖాస్తు చేసుకోవాలా? లేదా? పాత కార్డులు ఉన్న వారికి కొత్త కార్డులు నేరుగా ఇస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అయోమయ పరిస్థితులను అదునుగా తీసుకుంటున్న సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. తాజాగా ఇ- పాన్ కార్డు డౌన్‌లోడ్ పేరిత కొత్త తరహా మోసానికి తెరలేపారు.మీ కొత్త పాన్ కార్డును సులభంగా డౌన్‌లోడ్ చేసుకోండంటూ ఇ-మెయిల్స్ పంపిస్తున్నారు. అందులో ఉన్న లింక్ క్లిక్ చేస్తే నేరుగా డౌన్‌లోడ్ అయిపోతుందని సూచిస్తున్నారు. ఎలాగు కేంద్రం క్యూఆర్ కోడ్ పాన్ కార్డులు అంటుంది కాబట్టి మనకు సైతం ప్రభుత్వమే పంపి ఉంటుందని భావించే అవకాశం ఉంది. దీంతో ఏం ఆలోచించకుండా లింకులు క్లిక్ చేస్తున్నారు. అయితే, ఆ లింకులు క్లిక్ చేస్తే మీ ఖాతా ఖాళీ కావడం ఖాయం. అలాంటి లింకులను క్లిక్ చేయొద్దని, అవన్నీ మోసపూరిత లింకులుగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది.ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం పేరుతో ఈ ఇ-మెయిల్స్ వస్తుండడం, అందులో డౌన్‌లోడ్ ప్రాసెస్ స్టెప్ బై స్టెప్ చెప్తామని పేర్కొనడంతో చాలా మంది నమ్మి మోసపోతున్నారు. అలాంటి ఇ-మెయిల్స్ మీకూ వస్తే లింక్స్ క్లిక్ చేయొద్దు. ఆదాయపు పన్ను విభాగం పేరుతో మీ దగ్గరి నుంచి యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్స్ దొంగలించి ఖాతా ఖాళీ చేసే అవకాశం ఉంటుంది. పిన్, పాస్వర్డ్స్ వంటివి వ్యక్తిగత ఇ-మెయిల్స్ ద్వారా ఇవ్వాలని ఆదాయపు పన్ను విభాగం ఎప్పుడూ కోరదు.ఇలాంటి ఇ-మెయిల్స్ వచ్చినప్పుడు ఎలా జాగ్రత్తపడాలే ఐటీ శాఖ సైతం పలు సూచనలు చేసింది. ఫిషింగ్ ఇ-మెయిల్స్ వస్తే వాటికి స్పందించవద్దని సూచించింది. అందులోని ఉండే లింకులను ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని కోరింది. పొరపాటున చేసినా మీ వ్యక్తిగత సమాచారం ఎంటర్ చేయొద్దని సూచించింది. ఇ-మెలియ్స్, కాల్స్, ఎస్ఎంఎస్ ఇలా ఏ విషయానికి స్పందించవద్దని, ఆర్థిక, వ్యక్తిగత విషయాల వంటి సమాచారం పంచుకోవద్దని హెచ్చరించంది.

## రూ.1199కే

## విమాన ప్రయాణం.. ఇండిగో క్రిస్మస్ సేల్

### -ఏప్రిల్ 30 వరకు ఎప్పుడైనా ప్రయాణించొచ్చు!



ప్రముఖ ఎయిర్‌లైన్స్ క్రిస్మస్ సందర్భంగా గెట్ అవే సేల్ తీసుకొచ్చింది. కేవలం రూ.1199కే దేశీయ మార్గాల్లో విమాన ప్రయాణం కల్పిస్తోంది. అంతర్జాతీయ రూట్లలోనే తక్కువ ధరకే టికెట్లు ఇస్తోంది. ఈ స్పెషల్ సేల్ బుకింగ్ డిసెంబర్ 25 వరకే అందుబాటులో ఉంటుంది. మరి ఈ సేల్ గురించి ఇప్పుడే తెలుసుకుని టికెట్లు బుక్ చేసుకోండి. ప్రముఖ భారత విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. ఈ క్రిస్మస్ పండగను పురస్కరించుకుని సోమవారం ఓ ప్రత్యేక మైన గెట్ అవే సేల్ ప్రారంభించినట్లు ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ రూట్లలో విమాన టికెట్లపై రాయితీ ధరలను అందిస్తున్నట్లు తెలిపింది. ఈ స్పెషల్ సేల్‌లో భాగంగా టికెట్లు బుక్ చేసుకున్న వారికి దేశీయ రూట్లలో కనిష్ఠంగా రూ.1199 కే విమాన ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపింది. అలాగే అంతర్జాతీయ రూట్లలో అయితే కనిష్ఠంగా రూ.4,499 కే విమాన టికెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపింది.టికెట్ల బుకింగి డిసెంబర్ 23వ తేదీనే ప్రారంభమైంది. డిసెంబర్ 25వ తేదీ అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటుంది. ఈ స్పెషల్ సేల్ సందర్భంగా టికెట్లు బుక్ చేసుకుని 2025, జనవరి 23 నుంచి ఏప్రిల్ 30, 2025 వరకు ఎప్పుడైనా ప్రయాణం చేయవచ్చు. శీతాకాలంతో పాటు వేసవి కాల ప్రత్యేక టూర్ వెళ్లాలని భావించే వారికి ఇది ఒక మంచి అవకాశంగా చెప్పవచ్చు. తగ్గింపు ధరలతో పాటుగా ఎంపిక చేసిన 6 యాడ్ ఆన్‌లపై ఇండిగో గరిష్ఠంగా 15 శాతం డిస్కౌంట్ కల్పిస్తోంది. ఇందులో ప్రీపెయిడ్ అదనపు బ్యాగేజీ (15 కిలోలు, 20 కిలోలు, 30 కిలోలు), ప్రామాణిక సీటు ఎంపిక, ఎమర్జెన్సీ ఎక్స్‌ఎల్ సీట్ల వంటివాటిపై డిస్కౌంట్ పొందవచ్చు. ఈ యాడ్ ఆన్ల ధరలు దేశీయంగా రూ.599, అంతర్జాతీయ వీమానాలకు రూ.699 నుంచి ప్రారంభమవుతున్నాయి.

**రూ.5000 వరకు రాయితీ..**

ఇక ఈ స్పెషల్ గెట్ అవే సేల్ సందర్భంగా టికెట్లు బుక్ చేసుకునే వారితో పాటు ఇతర ప్రయాణికులకు సైతం బంపర్ ఆఫర్ ఉంది. ఫెడరల్ బ్యాంకు క్రెడిట్ లేదా డెబిట్ కార్డులు వినియోగించి టికెట్లు బుక్ చేసినట్లయితే అదనపు డిస్కౌంట్లు పొందవచ్చని ఇండిగో తెలిపింది. ఈ డిసెంబర్ 31లోపు బుకింగ్ చేసే దేశీయ ప్రయాణ టికెట్లపై 15 శాతం, అంతర్జాతీయ ప్రయాణ టికెట్లపై 10 శాతం ఫ్లాట్ డిస్కౌంట్ అందిస్తామని తెలిపింది. ఫెడరల్ బ్యాంక్ కార్డుల ద్వారా గరిష్ఠంగా రూ.5 వేల వరకు ఆదా చేసుకోవచ్చని పేర్కొంది.

## ఐఫోన్‌తో క్యాబ్ బుక్ చేస్తే ఎక్కువ ఛార్జీ పడుతుందా?



పెద్ద పెద్ద నగరాలతో పాటు ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ క్యాబ్ సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. యాప్ ద్వారా బుక్ చేయగానే నిమిషాల వ్యవధిలో ఉన్న చోటికి వచ్చి పికప్ చేసుకుంటాయి. అయితే, ఇటీవల సోషల్ మీడియా వేదికగా యాప్స్ ఛార్జీలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఆండ్రాయిడ్ డివైజ్‌ల కంటే ఐఫోన్‌లోని యాప్స్ ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నాయని ఫోటోలతో సహా కొందరు పోస్టులు పెడుతున్నారు. సిటీల్లో ఉండే వారికి క్యాబ్ సర్వీసుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చాలా కంపెనీలు క్యాబ్ సేవలు అందిస్తున్నాయి. యాప్ ద్వారా బుక్ చేసుకున్న నిమిషాల వ్యవధిలో ఉన్న చోటుకే వచ్చి పికప్ చేసుకుంటాయి. తాము ఎంచుకున్న గమ్య స్థానాలకు చేరుస్తాయి. బుక్ చేసుకునే సమయంలోనే ఎంత ఛార్జీ అవుతుందని చెబుతాయి. బైక్, ఆటో, కార్, మినీ బస్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. దేని ఛార్జీలు దానికే ఉంటాయి. అయితే, కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ఈ క్యాబ్ ఛార్జీల విషయంపై వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఒక రైడ్ కోసం ఒకేసారి ఆడ్రాయిడ్ ఫోన్, ఐఫోన్‌లో బుక్ చేస్తే వేరు వేరుగా ఛార్జీలు చూపిస్తున్నట్లు ప్రూఫ్స్‌తో సహా పోస్టులు పెడుతున్నారు. యాపిల్ డివైజ్ యూజర్లకు ఎక్కువ ఛార్జీలు వసూలు చేసేలా తమ ప్రైసింగ్ అల్గారిథమ్ తయారు చేశారంటూ ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై టైమ్స్ ఆఫ్ ఇండియా సైతం ఓసారి ప్రయత్నించి చూసింది. చెన్నైలోని మూడు లొకేషన్ల నుంచి ఒకే దూరంలోని గమ్య స్థానాలకు ఐఫోన్, ఆండ్రాయిడ్ డివైజ్‌ల ద్వారా రైడ్స్ కోసం సర్చ్ చేసింది. ప్రతి కేసులో ఆండ్రాయిడ్ కంటే ఐఓఎస్ డివైజుల్లోనే ఎక్కువ ఛార్జీలు చూపించినట్లు తేలిందని టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ కథనం ప్రచురించింది. టీఓఐ ప్రకారం.. చెన్నైలోని మడిపక్కమ్ నుంచి ఫోనిక్స్ మాల్ వెలాచరికి ఆండ్రాయిడ్‌లో రూ.195 చూపించగా ఐఫోన్‌లో రూ.260 చూపించినట్లు తెలిపింది. ఇక అవాడీ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కి ఆండ్రాయిడ్‌లో రూ.961, ఐఫోన్‌లో రూ.1010 చూపించినట్లు పేర్కొంది. ఇక టీ నగర్ నుంచి ఎగ్మోర్ వరకు ఆండ్రాయిడ్‌లో రూ.180, ఐఫోన్‌లో రూ.344 చూపించిందని తెలిపింది.అయితే, ఇలా కావాలని ఎక్కువ ఛార్జీలు చూపిస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు. మరో రోజున అవే గమ్య స్థానాలకు రైడ్స్ సర్చ్ చేస్తే వేరు వేరు ఛార్జీలు చూపించింది. పైన చెప్పినట్లు సింగిల్ రైడ్స్, తక్కువ దూరం ఉన్న రైడ్స్‌కి అలా జరుగుతున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయంపై స్పందించిన ఉబర్ రైడర్ల ఫోన్ల ఆధారంగా ఛార్జీలు వసూలు చేయాలనే పాలసీ ఏమీ లేదని స్పష్టం చేసింది. అయితే ఛార్జీలు అనేవి రైడ్ బుక్ చేసే సమయం, దూరం, రియల్ టైమ్ డిమాండ్ వంటి అంశాలపై ఆధాపడి ఉంటాయని పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఓలా నుంచి ఎలాంటి స్పందన రాలేదని టైమ్స్ ఆఫ్ ఇండియా తెలిపింది.

# మారనున్న రిజర్వేషన్లు...?

- ప్రభుత్వ ప్రకటనతో డైలమాలో ఆశావాహులు
- రిజర్వేషన్ల మార్పుతో ఆశావాహుల ఆశలు అడియాశలు
- పదేళ్లు కొనసాగుతాయని పనుల్లో నిమగ్నం




**కోదాడ, డిసెంబర్ 26(నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు మారనున్నాయి. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆశావాహులు డైలమాలో పడిపోయారు.పదేళ్లపాటు రిజర్వేషన్లు అమలులో ఉండేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఆ రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకారం ఒక దఫా రిజర్వేషన్లు అమలైన నేపథ్యంలో మరో మారు అవే రిజర్వేషన్లు ఉండవచ్చని ఆశావాహులు ఆశించారు. ఈ మేరకు ఆశవాహులు వారు పోటీ చేయదలుచుకుంటున్న స్థానాలపై దృష్టి పెట్టి పనులు చేస్తున్నారు.వచ్చే స్థానిక సంస్థలు అన్నింటిలోనూ రిజర్వేషన్లు మారుస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, జెడ్పీ చైర్మన్ తో పాటు, మున్సిపాలిటీల వార్డులు, మున్సిపల్ చైర్మన్ పదవుల్లో సైతం రిజర్వేషన్లు మారనున్నాయి.దీంతో తాము పోటీ చేయదలచుకున్న స్థానం ఎక్కడ రిజర్వేషన్ అవుతుందో.. అన్న భయంతో ఆశావహులు ప్రస్తుతం స్తబ్దుగా ఉన్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకటించిన అనంతరం తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్న ఆలోచనలతో అడుగులు ముందుకు వేస్తున్నారు.

పెరగనున్న గ్రామపంచాయతీల సంఖ్య...

ఇదిలా ఉండగా ఉమ్మడి జిల్లాల్లో 1540 గ్రామపంచాయతీలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 1770కు చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉండగా ఇటీవల ప్రభుత్వం మరో 27 గ్రామపంచాయతీల పెంపుకు జీవో విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే నల్గొండ జిల్లాలో ప్రస్తుతం 844 గ్రామపంచాయతీలు ఉండగా మరో 12 సర్పంచ్ స్థానాలు పెంచడంతో .. 856కు చేరింది. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉండగా మరో 11 సర్పంచ్ స్థానాలను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటూ అందుకు సంబంధించిన గెజిట్ను విడుదల చేయడంతో ఆ జిల్లాలో గ్రామపంచాయతీల సంఖ్య 486కు చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు మండలంలో గ్రామపంచాయతీ వాటి పరిధిలోని 3698 వార్డుల్లో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తులు ముమ్మరం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 2020లో నూతనంగా పచ్చజెండా ఊపిన పంచాయతీరాజ్ చట్టాలను అనుసరించి ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఎస్సీ జనాభా కలిగి ఉన్నారో సదరు గ్రామాలను ఎస్సీలకు రిజర్వ్ చేశారు. ప్రస్తుతం రొటేషన్ పద్ధతిలో ప్రభుత్వం ఎన్నికలకు పోయేందుకు కసరత్తు చేస్తున్న సందర్భంలో 2020లో నిర్వహించిన ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వ్ గ్రామాలను వదిలి పెట్టి 2011 జనాభా లెక్కల ప్రకారం మిగిలిన గ్రామాల్లో ఎక్కడైతే ఎస్సీజనాభా ఎక్కువ ఉంటే సదరు గ్రామాల్లో ఎస్సీలకు దక్కాల్సిన గ్రామాలు రిజర్వ్ కానున్నాయి. ఉదాహరణకు గుండాల మండలంలో 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 2011 జనాభా లెక్కల ప్రకారం మండలంలోని వంగాల, పాచిళ్ళ, బండకొత్తపల్లి, గరుడాపురం గ్రామాలు ఎస్సీ జనాభా అధికంగా ఉన్నందున సదరు గ్రామపంచాయతీలు ఎస్సీ కేటగిరికే రిజర్వ్ అయ్యాయి. ప్రస్తుతం ప్రభుత్వం రొటేషన్ పద్ధతిల్లో ఎన్నికలకు వెళితే ఇదే మండలంలోని అనంతారం, కొమ్మాయిపల్లి, తుర్కలాషాపురం,మరిపడగ గ్రామపంచాయతీలకు ఎస్సీలకు రిజర్వ్ అయ్యే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. రిజర్వేషన్లపై మరో రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది.

## ఆర్జీ 2 ఏరియాలో విస్తృతంగా పర్యటించిన డైరెక్టర్ ఇఎం, ఆపరేషన్స్ డి. సత్యనారాయణ రావు

**8 ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 26,నినాదం న్యూస్ :**



ఆర్జీ 2 ఏరియాలో విస్తృతంగా పర్యటించిన డైరెక్టర్ ఇఎం మరియు ఆపరేషన్స్ డి. సత్య నారాయణ రావు ముం దుగా ఓసిపి 3 స్టోర్స్ లో అధికారులతో సమావేశమై స్టోర్స్ మెటీరియల్ భద్రపరచు షెడ్ల ను పరిశీలించారు. మెటీరియల్ కు భద్రపరచుటకు సరిపడా షెడ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు, అనంతరం ఓసిపి 3 సి హెచ్ పి లో నిర్మాణంలో ఉన్న బంకర్ పనులను పరిశీలించి బొగ్గు రవాణాకు అనుగుణంగా నూతన బంకర్ నిర్మాణం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఓసిపి 3 వ్యూ పాయింట్ లో సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించి బొగ్గు ఉత్పత్తి, యంత్రాల వినియోగంపై అధికారులతో అధికారులతో మాట్లాడి డిమాండ్ కు బొగ్గు ఉత్పత్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు.వారి వెంట జిఎం ఎక్స్ క్లోజివ్స్ బైద్య , ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఓసిపి త్రీ ప్రాజెక్టు అధికారి మధుసూదన్, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, డీజీఎం సివిల్ ధనుంజయ, ఎస్ఇ పవర్ సిస్టం నర్సింహులు మరియు ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు ఉన్నారు.

## అటవీ సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 26(నినాదం న్యూస్):**



అటవీ సంరక్షణ అభివృద్ధిలో ఉద్యోగులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని కంపా పిసిసిఎఫ్ సువర్ణ అన్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) రేంజ్ పరిధిలోని ఇటుకల పహాడ్ గ్రామాన్ని సిఎఫ్ శాంతారాం, డిఎఫ్ఓ నీరజ్ కుమార్ తో కలిసి గురువారం సందర్శిం చారు. కంపా నిధులతో చేసిన ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అడవులను సంరక్షిస్తే భావితరాలకు ఎంతో గొప్ప సంపద అందించిన వారమవుతామని అన్నారు. ప్రజలు అటవీ అధికారులకి సహకరించాలని సూచించారు. అటవీ అభివృద్ధి కోసం చేసే ప్రతి పనిలో ప్రజలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ రేంజ్ అధికారి ఇక్బాల్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాం రెడ్డి దామోదర్ రెడ్డిని కలిసిన కౌన్సిలర్ల బృందం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26( నినాదం న్యూస్):**



మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్ల బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి పై సుమారు గంటసేపు చర్చించారు. త్వరలో జరిగే సర్పంచ్ ఎన్నికలకు, నాయకులు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని సూచించారు

## పేద ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఐ

- 100 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సిపిఐ పార్టీ
- శాంతినగర్ లో ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ, వేడుకలు



**కోదాడ/అనంతగిరి,డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** (సీపీఐ) ఆవిర్భవించి 99 ఏళ్లు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలోకి అడుగిడు తున్న సందర్భంగా అనంతగిరి మండలం శాంతినగర్ గ్రా మంలో ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వ హించారు. అనంతగిరి మం డల కేంద్రంలో మండల యువజన సంఘం అధ్యక్షులు దేగ వీరన్న, శాంతినగర్ గ్రామంలో మండల కార్యవర్గ సభ్యులు నాగభద్రం పార్టీ జెండాలను ఎగరవేసారు.ఈ సందర్భంగా అనంతగిరి మండల యువజన సంఘం అధ్యక్షులు దేగ వీరన్న మాట్లాడుతూ... బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకై క పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మాత్రమేనన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు యోధులు అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారని చెప్పారు. భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. నేటికీ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. మండల వ్యాప్తంగా సైతం పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు యర్రసాని రవి నాయకులు బత్తిని వీరబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధమవుతున్న నూతన గ్రామపంచాయతీలు



**భీమదేవరపల్లి డిసెంబర్ 26 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రెండు నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయగా, ఈమధ్య జరిగిన ఓటర్ లిస్ట్ ఏర్పాటు లో నూతనంగా ఏర్పడుతున్న వీరభద్ర నగర్ సాయి నగర్ గ్రామపంచాయతీలో రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు అధికార యంతరంగం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ముస్తఫాపూర్ గ్రామపంచాయతీ నుండి వీరభద్ర నగర్, కొత్తపెల్లి గ్రామపంచాయతీ నుండి సాయి నగర్ నూతన గ్రామ పంచాయతీలు ఏర్పడుతుండగా ఎన్నికల అనంతరం రాబోయే నూతన సర్పంచి కార్యవర్గాల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయాలను సిద్ధం చేసుకున్నారు. ఇంతకుముందు భీమదేవరపల్లి మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా వీరభద్ర నగర్, సాయి నగర్ గ్రామపంచాయతీలతో 24 కాగా, వేలేరు మండలంలో నుండి ఎర్రబెల్లి గ్రామాన్ని తిరిగి భీమదేవరపల్లి మండలంలో విలీనం చేయడంతో ప్రస్తుతం మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉన్నాయి .

## వాకర్ అసోసియేషన్ ఆర్థిక సేవాభావం అభినందనీయం

- 303 జిల్లా అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్



**సుల్తానాబాద్ డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** ప్రమాద బాధితులు కొయ్యడ భాను కు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ సభ్యుల ఆర్థిక సేవాభావం అభినందనీయమని303 జిల్లా అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ వాకర్ అసో సియేషన్ సభ్యులను కొనియాడారు.కొయ్యడ భా ను కరీంనగర్ జిల్లా కేంద్రంలో డిగ్రీ పరీక్షలు రాసేం దుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో జరిగి న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని యశోద ఆసుపత్రి లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.సమాచారం తెలి సిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెంటనే స్పం దించి అప్పటి కప్పుడు 30,వేలరూపాయలు జ మ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఐల రమేష్ మా ట్లాడుతూ కొయ్యడ భాను కు అండగా నిలిచి ఆర్థి క సాయం చేయడం అభినందనీయం అన్నారు. అలాగే జిల్లా 33 వాకర్స్ అసోసియేషన్ డిప్యూ టీ గవర్నర్లు బుర్ర జగదీశ్వర్ గౌడ్,రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలు ప్రత్యేకంగా వాకర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బైరగొని రవీందర్ గౌడ్, ప్రధాన కార్య దర్శి మంద శ్రీనివాస్ గౌడ్ తోపాటు సభ్యులు కం దుకూరి ప్రకాష్ రావు,చొప్పరి సుమన్,కొమురవె ల్లి భాస్కర్,దూడంలింగమూర్తి,నిట్టూరి శ్రీనివాస్, సిద్ధ తిరుపతి, కొలిపాక రవీందర్,మల్లేశం, పెగడ పరశురాం,పల్ల సురేష్,పల్ల శ్రీనివాస్,ఓల్లాల రాజు, ఉల్లంగుల శ్రీనివాస్,జాన్వి,రామకృష్ణ,రామచంద ర్,ప్రశాంత్,వేణు,శ్రీనివాస్,కుమార్,యూసుఫ్,ప్ర భాకర్,కాసిం,స్వామివాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**8 ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 26,నినాదం న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ నూరవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 8వ కాలనీ ఏఐటియుసి యూనియన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించడం జరిగినది . 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించడం జరిగినది. నూరవ వసంతంలో అడుగిడుచున్న సందర్భంగా ఒక పండుగ వాతావరణం లాగా 100వ వసంతాలు ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మంథని నియోజకవర్గ బాధ్యులు కామ్రేడ్ గౌతమ్ గోవర్ధన్ హాజరై ప్రసంగించారు .100 సంవత్సరాల కంటే ముందు ఏ ఒక్క పార్టీ గాని ఏది లేని సందర్భంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిన నుండి పేదలకు బడుగు బలహీన వర్గాలకు కూడు గూడు నీడ ఉండాలని వేల ఎకరాలు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీలో షాకోప శాఖలుగా ట్రేడ్ యూనియన్, మహిళా సంఘం, విద్యార్థి సంఘం,యువజన సంఘం,ఎన్నో కార్మిక సంఘాలు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పని చేయుచున్నాయి పేదల కోసమే పనిచేసే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు .ఈ నూరువ వసంతాలు సందర్భంగా సీనియర్ కమ్యూనిస్టు నాయకులు పెద్దపెల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్షెట్టి ప్రకాష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కమాన్పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం అధ్యక్షత వహించారు. ఈ యొక్క సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీలో బుర్ర తిరుపతి సభ్యత్వం తీసుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరడం జరిగినది.వారికి మండల కార్యదర్శి రాజరత్నం కండువా కప్పి పార్టీ సభ్యత్వం ఇచ్చి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, కుక్కల శ్రీనివాస్, జాడి అంజనేయులు, నల్లూరి రామ్మూర్తి, ఆవుల రవికుమార్, వంజరి గట్టయ్య, గోపురాజు రెడ్డి ,పోలిశెట్టి శంకర్, ఇమ్మడి పోచన్న, తదితరులు పాల్గొన్నారు. మరియు ప్రజానాట్యమండలి కళాకారులు జూల మోహన్,రాజు విప్లవ గీతాలు ఆలపించారు.

## సంతకాల సేకరణ ఉద్యమంలో కలిసి వస్తున్న సింగరేణి కార్మికులు



**8 ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 26, నినాదం న్యూస్ :** ఆర్జి–టు ఏరియా వర్క్ షాప్ నందు సొంతింటి అమలు, పెరెక్స్ మీద ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ మరియు మారుపేర్ల సమస్య కొరకు వాల్ పోస్టర్ విడుదల చేసి సంతకాల సేకరణ చేయడం జరిగింది, ఈ ఉద్యమంలో కలిసి వస్తున్న కార్మికులకు అభినందన తెలియజేస్తూ, కార్మికులందరికీ ఉపయోగపడే అంశాలను రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు కార్మికులకు హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత రాజకీయ నాయకులు మర్చిపోయారని, సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికలలో ప్రతి సంఘం ప్రధాన ఎజెండాగా చెప్పి హామీ ఇచ్చిన సొంత ఇంటి పథకము ఇప్పుడు గెలిచిన గుర్తింపు సంఘం ఇట్టి విషయాన్ని స్ట్రక్చర్ సమావేశాల్లో చేర్చకపోవడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇప్పటికైనా కార్మికులందరికీ సొంత ఇంటి పథకం వర్తించేలా గుర్తింపు సంఘము మరియు ప్రాతినిధ్య సంఘము రాష్ట్ర ప్రభుత్వాన్ని, యజమాన్యాన్నికి ఒత్తిడి తీసుకోవచ్చి అమలు చేయించాలని కార్మికులందరికి అవసరమైన సొంతిల్లు అమలు కొరకై ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కరించబడతాయని అటువంటప్పుడే ప్రతి కార్మికునికి కార్మిక సంఘల మీద నమ్మకం కుదురుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆర్జి–టు ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్ కార్మికుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకన్న, వినేష్, రాజేష్, తిరుపతి, శ్రావణ్, సంతోష్, ఆర్జి–టు ఏరియా వర్క్ షాప్ కార్మికులు పాల్గొన్నారు.

## పెట్టుబడి దారి వ్యవస్థకు ప్రత్యామ్నయం కమ్యూనిజం



**భీమదేవరపల్లి డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐరాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు సీపీఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ. పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నయం కన్నీరు నిజమే అని సమసమాజ నిర్మాణం కోసం సిపిఐ అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిందని అన్నారు. దున్నేవాడికి భూమి కావాలని పరిశ్రమలు బ్యాంకులో ప్రభుత్వ రంగంలో ఉంటేనే పేద మధ్యతరగతికి కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు పరిశ్రమలు ప్రైవేటు చేతుల్లో ఉంటే కార్పొరేట్లకు ఊడిగం, రిజర్వేషన్లు అమలు కావన్నారు పేదవానికి నాణ్యమైన విద్య అందడం లేదని డబ్బుంటేనే నాణ్యమైన విద్య అనే పరిస్థితి ఉందన్నారు కమ్యూనిస్టులు ఐక్యం కావాలని మావోయిస్టు పార్టీతో సహా అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు అప్పుడే పేద మధ్యతరగతి వారికి మంచి రోజులు వస్తాయన్నారు ప్రపంచం కమ్యూనిజం వైపు చూస్తుందని దేశంలో కమ్యూనిస్టులు ఏకమై కష్టజీవుల మంచి కోసం పేదవాడి రాజ్యం కోసం కలిసి పోరాడాలని అన్నారు పెట్టుబడిదారీ పార్టీలు బిజెపి కాంగ్రెస్ పేదల బాగు పట్టించుకోని కమ్యూనిస్టులు మాత్రమే పేదల పక్షాన పోరాటం చేస్తారని అన్నారు. యువతకు ఉద్యోగాలు 8 గంటల పని దినాలు కనీస వేతనాలు ప్రజల హక్కుల కోసం పోరాటాలు ఉద్యమాలు బలిదానాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి నాయకులు జుర్రు సంపత్ ఆదరి రమేష్ కొంగల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా బాక్సింగ్ దినోత్సవ వేడుకలు



**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** కాగజ్నగర్ పట్టణంలోని సర్ సిల్క్ ఎఫ్ కాలనీలో ముత్తు మెమోరియల్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బాక్సింగ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాగజ్ నగర్ టౌన్ సిఐ పీ. రాజేంద్రప్రసాద్ పాల్గొని ఇటీవల జరిగిన బాక్సింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన బాక్సర్ లకు సీఐ అవార్డులు, బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బాక్సింగ్ నేర్చుకోవడం వలన శరీర దారుఢ్యంతో పాటు ఆత్మస్థైర్యం పెరిగి మనోనిబ్బరం, మానసికంగా ఉత్సాహంగా ఉంటారని అన్నారు. అనంతరం ముత్తు బాక్సింగ్ క్లబ్ అధ్యక్షులు వేముర్ల మధు, సభ్యులు సీఐ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ శివకుమార్ నాయర్, ప్రధాన కార్యదర్శి మధురై శేఖర్ మాస్టర్, కోశాధికారి రమాకాంత్ యాదవ్, ఉపాధ్యక్షుడు జయేందర్, ప్రొఫెసర్ మిస్ వాలెంటెనా, జాకీర్, కౌన్సిలర్ లలిత్, క్రీడాకారుడు జిబ్బిబాయి, చెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.

## అటకెక్కిన ఆరు గ్యారంటీలు : కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** ఆరు గ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను కూడా అటకెక్కించారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి పాలన

### -రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి భంగం : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 26 (నినాదం న్యూస్):** సీఎంగా రేవంత్‌రెడ్డి అయిన తరువాత నుంచి అక్రమ అరెస్టులు పెరిగాయని, అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండిరచారు. ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా? అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు అంటూ విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు.

# ఆనందోత్సాహం...

పిల్లలపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చుకున్నప్పుడు తల్లిదండ్రుల్లో కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది. తమను మించిన స్థాయిలో ఉన్నతంగా ప్రయోజకులై అడుగులు వేయబోతున్నారని తెలిస్తే, ఇక ఆ పేరెంట్స్ ఆనందోత్సాహానికి అంతే ఉండదు. అవధులు దాటి గర్వంగా మురిసిపోయే ఆ సందర్భం అరుదైనదే కాదు ప్రత్యేకమైనదని కూడా చెప్పొచ్చు. ప్రస్తుతం అదే తరహా ఆనంద డోలికల్లో తేలియాడుతున్నారు కేడీసీసీబీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ రమాదేవి దంపతులు.

జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం న్యూస్)



**• ప్రజాసేవలో తమదైన మార్గంలో...**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన పింగిలి రమేష్ రమాదేవి దంపతులు రాజకీయాల్లో తమకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకొని ముందుకు కొనసాగుతున్నారు. ఈ దంపతుల ఇద్దరు కవల పిల్లలు పింగిలి అలేఖ్య, అవినాష్ సైతం తల్లిదండ్రుల మాదిరిగానే ప్రజాసేవలో భాగంగా వైద్య రంగంలో అడుగులు వేసేందుకు సమాయత్తమవుతుండడం విశేషం.


**• చిన్ననాటి నుంచి చదువులో రాణిస్తూ...**

కవల పిల్లలు ఇరువురు అలేఖ్య, అవినాష్.. నర్సరీ నుండి పదో తరగతి వరకు జమ్మికుంట పట్టణంలోని కేరళ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో విద్యాభ్యాసం చేశారు. ఇంటర్మీడియట్ 2015 – 17లో శ్రీ చైతన్య కాలేజ్ బాచుపల్లి హైదరాబాద్‌లో బైపీసీ చదివారు. 95 శాతం మార్కు లతో ఉత్తీర్ణత సాధించారు. అనంతరం నీట్ పరీక్ష రాసి కాళోజీ నారాయణ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హంస హోమి యోపతి మెడికల్ కాలేజీలో బిహెచ్ఎంఎస్ సీటు సాధించారు. నాలుగు సంవత్సరాలు కష్టపడి చదివి బిహెచ్ఎంఎస్ పట్టాపుచ్చుకు న్నారు. ఈ సందర్భంగా హంస హోమియోపతి కళాశాల డైరెక్టర్, డాక్టర్ అక్కలదేవి ఉమేష్, పద్మజ చేతుల మీదుగా డాక్టర్ పట్టాను అందుకున్నారు.



**• పేరెంట్స్ కలలను సాకారం చేస్తూ...**

అవినాష్, అలేఖ్యల తల్లిదండ్రులు పింగళి రమేష్ రమాదేవి రైతు కుటుంబం నుంచి వచ్చి.. విలాసాగర్ గ్రామ సర్పంచ్‌గా రెండు పర్యాయాలు పనిచేశారు. అనంతరం కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ గా రమేష్.. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. కాగా, చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల సేవా దృక్పథాన్ని, రాజకీయ పరిణతిని చూసిన కవల పిల్లలు అవినాష్, అలేఖ్య.. చదువుపై పూర్తిస్థాయిలో శ్రద్ధ వహిస్తూ.. తాజాగా హోమియోపతిలో బిఎంహెచ్ఎస్ పట్టా పొందారు. తాము ఉన్నత స్థానానికి రావాలని తల్లిదండ్రులు రమేష్ రమాదేవిలు ఆకాంక్షించా రని, వారు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబట్టుకొని, కలలను సాకారం చేయడంలో తాము ముందుం టామని అవి నాష్, అలేఖ్య పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలను గౌరవిస్తూ.. వైద్య రంగంలో సేవా దృక్పథంతో ముందుకెళ్లి.. భవిష్య త్తులో తమదైన మార్కును చూపిస్తూ.. పేదల, ప్రజా వైద్యులుగా పిల్లలు ఇరువురు రాణించాలని విలాసాగర్ గ్రామస్తులతో పాటు పలువురు ఆకాంక్షించారు.





## పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తాం : అవినాష్, అలేఖ్య

రాబోయే రోజుల్లో హోమియోపతి వైద్యానికి మంచి డిమాండ్ ఉంటుందని బిహెచ్ఎంఎస్ పట్టా అందుకున్న సందర్భంగా డాక్టర్ అలేఖ్య, డాక్టర్ అవినాష్ వెల్లడించారు. దీర్ఘకాలిక రోగాలకు హోమియోపతిలో మెరుగైన వైద్యం ఉందని, దీనిపై ప్రజల్లో పూర్తి అవగాహన పెంపొందించి.. వారికి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని వారు తెలిపారు. ఒక సంవత్సరం పాటు పీజీ పూర్తి చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఆయుష్ హాస్పిటల్ నందు హోమియోపతి డాక్టర్లుగా చేరే విధంగా ప్రయత్నం చేస్తున్నామని, అందులో అవకాశం వస్తే పేద ప్రజలకు మరింత నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని వారు స్పష్టం చేశారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



- విద్యావైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- పాల్గొన్న పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కడ అధికారి వెంకట్ రెడ్డి

**కొడంగల్, నినాదం:** కొడంగల్ నియోజక వర్గంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కొడంగల్ పట్టణంలో 23 కోట్ల 45 లక్షల వ్యయంతో నిర్మించే మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల అదనపు భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. 8 కోట్ల 80 లక్షల వ్యయంతో దుద్యాల మండల సమీకృత భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. హకీం పేటలో 78 లక్షల వ్యయంతో సమీకృత పాఠశాల, జూనియర్ కాలేజ్, ఐటీఐ కు సంబంధించిన భూమికి ప్రహరీ గోడ నిర్మాణానికి,7 కోట్ల సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న ఉన్నత పాఠశాల, కళాశాల భవనానికి శంకుస్థాపనతో పాటు హస్నాబాద్ జిల్లా పరిషత్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. తాత్కాలిక భవనంలో దుద్యాల పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంతో పాటు హకీంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక నిధులను కేటా యించడం జరుగుతుంద న్నారు. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య, వైద్యాన్ని అందిం చేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో నూతనంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్య, మౌలిక సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆర్ గురునాథ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ తిరుపతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఎస్.రాజేష్ రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఉషారాణి, దుద్యాల, కొడంగల్ మండలాల తహసీల్దార్‌లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# కమ్యూనిస్టుల పోరాటం చారిత్రాత్మకం

## పైలాన్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వాడ





**ఖమ్మం, డిసెంబర్26(నినాదం న్యూస్):** కమ్యూనిస్టుల పోరాటం చారిత్రాత్మకమని, సర్వం త్యాగాల మయని సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. 99 ఏళ్ళ సుదీర్ఘ ప్రస్థానంలో కమ్యూనిస్టుపార్టీ అనేక ఆటు పోట్లను నిర్బంధాలను ఎదుర్కొన్నదని ఆయన అన్నారు. 100 సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ సి.పి.ఐ పైలాన్ వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా పువ్వాడ భారీ కేక్ను కట్ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ 1926 డిసెంబర్ 26న కాన్పూర్ సి.పి.ఐ ఆవిర్భవించిందని బ్రిటీష్ ప్రభుత్వం సి.పి.ఐ నాయకులపై అనేక నిర్బంధాలను ప్రయోగించదని అనేక కుట్రకేసులు పెట్టిందని ఆయన తెలిపారు. మీరట్ ఫెషావర్, విశాదా కుట్రకేసులు ఇందులో భాగమేనని పువ్వాడ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజల కోసం పోరాడుతున్నకమ్యూనిస్టులపై అనేక కేసులు పెట్టిందని వేలాది మంది కమ్యూనిస్టు నాయకులు జైల్ జీవితం గడిపారని పువ్వాడ తెలిపారు. ఖమ్మం జిల్లా ఉద్యామ దిక్సుచిగా పనిచేసిందని వేల ఎకరాలభూములను పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భూపోరాటం సందర్భంగా అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో జైళ్లు మొత్తం సి.పి.ఐ కార్యకర్తలతో నిండిపోయాయని కార్యకర్తలను జైళ్ళలో పెట్టేందుకు స్థలం లేక భూ పోరాట విషయంలో అప్పటి ప్రభుత్వం కమ్యూనిస్టులతో రాజీపడిందని పువ్వాడ పేర్కొన్నారు. సానునీటి ప్రాజెక్టుల కోసం సి.పి.ఐ పోరాడిందని ప్రజాసమస్యల పరిష్కారంలో సి.పి.ఐ ముందు వరుసలో నిలిచిందని వందో సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, ఖానాపురం హవేలి కార్యదర్శి ఏనుగు గాంధీ, ఎ.ఐ.వై.ఎఫ్. జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఉపేందర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దోషిగా బయటకు వస్తా : జానిమాస్టర్



లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై జానీ మాస్టర్ క్లారిటీ ఇచ్చాడు. మీడియాలో వస్తున్న వార్తలు అబద్ధం. న్యాయస్థానంపై నాకు నమ్మకం ఉంది. న్యాయస్థానంలో న్యాయం ఉంది కాబట్టే ఈరోజు ఇలా నేను బయటకు వచ్చి నా పని నేను చేసుకుంటున్నాను అని పేర్కొన్నారు. నా మనసుకు తెలుసు ఏం జరిగిందని.. ఆ దేవుడికి తెలుసు. నా విషయంలో తీర్పును న్యాయం స్థానం నిర్ణయిస్తుంది. న్యాయస్థానం నుంచి నేను నిర్దోషిగా బయటికి వస్తాను. ఆరోజు అందరి ముందుకు వచ్చి మాట్లాడుతాను. నేను ఇప్పుడు నిందితుడిని మాత్రమే. మీ అందరి దీవెనల వల్లనే నేను ఇప్పుడు ఈ స్థానంలో ఉన్నాను.. మీ అందరిని అలరించడానికి కష్టపడతాను.. మీ ప్రేమ ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు.



## క్రైమ్ థ్రిల్లర్‌గా వస్తున్న నాని

నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. సక్సెస్‌ఫుల్ 'హిట్' సినిమా ఫ్రాంఛైజీలో వస్తున్న మూడో చిత్రమిది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. శ్రీనిధి శెట్టి కథానాయిక. ప్రస్తుతం కశ్మీర్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నాని.. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని స్టైలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. కశ్మీర్ షెడ్యూల్‌లో యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నామని, ఇవి సినిమాలో హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. వచ్చే ఏడాది మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జే మేయర్, రచన–దర్శకత్వం: శైలేష్ కొలను.

నినాదం సినిమా


ప్రేక్షకుల ముందుకు వస్తున్న

# అనగనగా ఒక రాజు

## నవీన్ పొలిశెట్టి ప్రీవెడ్డింగ్ వీడియో రిలీజ్



జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు. చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.



నాకు సీఎం అయ్యే అవకాశం వచ్చింది...

# కానీ తిరస్కరించా: సోనుసూద్


బాలీవుడ్ స్టార్ నటుడు, రియల్ హీరో సోను సూద్. కరోనా కష్టకాలంలో తన పెద్ద మనసు చాటుకున్న విషయం తెలిసిందే. ఎంతో మందికి తనవంతు సాయం చేసి రియల్ హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఆ సమయంలో నెటిజన్లు సైతం సోనూని దేవుడిలా ట్రీట్ చేశారు. ఈ క్రమంలో సోను సూద్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం కూడా జరిగింది. ఆ ప్రచారంపై సోను సూద్ తాజా గా స్పందించారు. మూవీ ప్రొమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోను సూద్ మాట్లా డుతూ.. కొవిడ్ సమయంలో ప్రజలకు సాయం చేసినందుకు గానూ తనకు సీఎం, డిప్యూటీ సీఎం, రాజ్యసభ సభ్యుడు అయ్యే అవకాశాలు వచ్చాయని తెలిపారు. అయితే, ఆ అభ్యర్థనలను తాను సున్ని తంగా తిరస్కరించినట్లు చెప్పుకొచ్చారు. 'నాకు సీఎం ఆఫర్ వచ్చింది. నేను నిరాకరించడంతో డిప్యూటీ సీఎంని చేస్తానని చెప్పారు. జాతీయ నాయకులు నాకు రాజ్యసభ సీటు కూడా ఆఫర్ చేశారు. అయితే, ఆ ఆఫర్లను నేను తిరస్కరించాను. స్వేచ్ఛను కోల్పోవడం నాకు ఇష్టం లేదు. అందుకే రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నా' అని ఈ రియల్ హీరో తెలిపారు. ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారని సోను సూద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారు. ఒకటి డబ్బు సంపాదించడం కోసం లేదా అధికారం కోసం. వాటిలో దేనిపైనా నాకు ఆసక్తి లేదు. ప్రజలకు సాయం చేయడం కోసం రాజకీయాల్లోకి రావాలనుకుంటే.. అది నేను ఇప్పటికే చేస్తున్నాను' అని పేర్కొన్నారు.



## సీఎంను సత్కరించిన అక్కినేని నాగార్జున

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖుల భేటీకి సంబంధించి ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చడంతో పాటు తన ఫ్యామిలీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై కొన్నిరోజులుగా కోపంగా ఉన్న అగ్ర నటుడు నాగార్జున నేడు రేవంత్ రెడ్డితో భేటీ అయ్యాడు. మెగాస్టార్ చిరంజీవి ఈ సమావేశానికి దూరంగా ఉంటే.. నాగార్జున హాజరవడం ఆసక్తి రేపుతోంది. అయితే నాగార్జున రావాడమే కాకుండా రేవంత్ రెడ్డిన శాలువతో సత్కరించాడు. దీంతో ఎన్ కన్వెన్షన్ వివాదంకు సంబంధించి నాగార్జున సైలెంట్ అయ్యాడా అని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అక్కినేని ఫ్యామిలీని కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగార్జున వెళ్లి కలవడం ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఈ భేటీలో ఇండస్ట్రీకి సంబంధించి నాగార్జున పలు సూచనలు ఇచ్చినట్లు తెలుస్తుంది. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్ ఉండాలని.. ప్రభుత్వం కేపిటల్ ఇన్సెంటీవ్స్ ఇస్తేనే పరిశ్రమ ఎదుగుతుందని.. హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావలన్నది మా కోరిక అని నాగార్జున తెలిపినట్లు సమాచారం. అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల్చివేసిన విషయం తెలిసిందే. హైడ్రా కూల్చివేతలో భాగంగా.. చెరువును కబ్జా చేశారంటూ నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చారు. అయితే దీనిపై నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎల్లమ్మలో నాయికగా సాయిపల్లవి



సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది. కథలో కొత్తదనంతో పాటు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటేనే అంగీకరిస్తుంది. అందుకే ఆమె ఒప్పుకునే సినిమాల గురించి ప్రేక్షకులు ఆసక్తిని కనబరుస్తారు. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారు. దర్శకుడు వేణు యెల్దండి. ఆయన తన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్‌రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్య కథాంశమిది. ఇందులో కథానాయిక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఈ కథ సాయిపల్లవికి బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించిందట. అయితే ఈ వార్తలో వాస్తవమేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదలకానుంది. అనంతరం 'ఎల్లమ్మ' సినిమా పట్టాలెక్కుతుందని సమాచారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741